ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, జులై 19, 2026 | సంపుటి - 22 | సంచిక 292 | వెల - 7 | పేజీలు - 12 - 8

Circulated from TS and AP.: Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## పర్యావరణవేత్త వాంగ్‌చుక్ ఆస్పత్రికి తరలింపు



- హైకోర్టు ఆదేశాలతో పోలీసుల నిర్ణయం
- సఫ్దర్ జంగ్ ఆస్పత్రికి తరలించి చికిత్స

▸▸వివరాలు 2లో..



## దీక్షకు దిగిన దీప్కే

ఈ ఉద్యమం ఎట్టి పరిస్థితుల్లో ఆగిపోదని వెల్లడి

20న సంసద్ మార్చ్ కొనసాగుతుందని స్పష్టీకరణ

---

## అంతర్మథనం

వార్త వెనుక వాస్తవం... (కొనసాగింపు)



✍ బిజిగిరి శ్రీనివాస్
సంపాదకులు – నినాదం

ఎడిటోరియల్‌లో పూర్తి కథనం.. 6

ఒక వ్యక్తి నిరాహార దీక్ష చేస్తున్నాడంటే అది కేవలం అతని వ్యక్తిగత నిర్ణయం కాదు. ప్రజాస్వామ్యంలో అందుబాటులో ఉన్న అన్ని మార్గాలు విఫలమైనప్పుడు, తన శరీరాన్నే నిరసన వేదికగా మార్చుకునే అత్యంత కఠినమైన పోరాట రూపం. నేడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సోనం వాంగ్‌చుక్ నిరాహార దీక్ష కూడా అలాంటి పోరాటమే. ఈ ఉద్యమాన్ని కేవలం ఒక వ్యక్తి ఆరోగ్య సమస్యగా చూడడం పొరపాటు. ఆయన లేవనెత్తుతున్న ప్రశ్నలు దేశ విద్యా వ్యవస్థకు సంబంధించినవి.

## పరీక్షలే కాదు.. ప్రజాస్వామ్యమే పరీక్షలో పడింది!

• వాంగ్‌చుక్‌ను వినని ప్రభుత్వం.. • విద్యార్థుల భవిష్యత్తును • ఎలా కాపాడుతుంది?

సీబీఎస్ఈ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న లోపాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు, పరీక్షల విశ్వసనీయతపై ఏర్పడిన సందేహాలు, విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే నిర్లక్ష్యం.. ఇవన్నీ ఆయన ఉద్యమానికి కేంద్రబిందువయ్యాయి. ఈ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని కూడా ఆయన డిమాండ్ చేస్తున్నారు.

ప్రస్తుతం దేశంలో విద్య క్రమంగా కార్పొరేట్ వ్యాపార ప్రభావంలోకి వెళ్లిందనే విమర్శలు చాలా కాలంగా ఉన్నాయి. కోచింగ్ పరిశ్రమ, భారీ ఫీజులు, ర్యాంకుల పోటీ, పరీక్షల చుట్టూ తిరిగే ఆర్థిక ప్రయోజనాలు.. ఇవి విద్యను హక్కు నుంచి మార్కెట్ వస్తువుగా మార్చేస్తున్నాయని అనేక విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు.

---

## ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా కమిటీ కుర్రోళ్లు

- జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన
- విజువల్ వండర్ కల్కి 2898 ఏడీకి రెండు కేటగిరీల్లో అవార్డులు

2

**న్యూఢిల్లీ,జూలై18(నినాదం):**

72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో తెలుగు చిత్రాలు అదరగొట్టాయి. 2024 సంవత్సరానికి గానూ వివిధ కేటగిరీల్లో పలు తెలుగు చిత్రాలకు అవార్డులు దక్కాయి. ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'కమిటీ కుర్రోళ్ళు' ఎంపికైంది. అంతేకాదు, ఉత్తమ మేకప్ విభాగంలోనూ అవార్డు వరించింది. కొత్త నటులతో దర్శకుడు యదువంశీ రూపొందించి ఈ చిత్రానికి మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించడం విశేషం.




---

## దొరల గడీల ముందు మోకరిల్లని కవి అందెశ్రీ

- అందెశ్రీని, గద్దర్‌ను అవమానించిన కెసిఆర్
- వేల ఎకరాల్లో ఫామ్‌హౌజ్‌లతో కులుకుతున్న నేతలు
- నేనున్నంత వరకు బిఆర్ఎస్ అధికారంలోకి రావడం కల్ల
- నిరుద్యోగులను మోసం చేసిన ఘనులు బిఆర్ఎస్ నేతలు
- అందెశ్రీ స్మృతివనం శంకుస్థాపనలో సిఎం రేవంత్ విమర్శలు



2

**హైదరాబాద్,జూలై18(నినాదం):**

దొరల గడీల ముందు మోకరిల్లనని ధైర్యంగా చెప్పిన కవి అందెశ్రీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రముఖ కవిగా, గాయకుడిగా తెలంగాణ సమాజానికి సుపరిచితులైన ఆయన.. తనకు ఆత్మబంధువని చెప్పారు. ఆయన జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఘట్‌కేసర్‌లో 'అందెశ్రీ స్మృతివనం' నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి భూమి పూజ చేశారు.

---

## కూటమి దోపిడీకి అడ్డూ అదుపులేదు

అనకాపల్లి జిల్లాలో పంచభూతాల దోపిడీ

మాజీమంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆరోపణలు

▸▸వివరాలు 5లో..



---



ఆహార, ఔషధాల కల్తీని నిరోధించేందుకు కఠిన చట్టం రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, పాలు, ఆహార పదార్థాల కల్తీ వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు.కల్తీల నిరోధానికి సమగ్ర చట్టాలు ఉన్న దేశాలకు వెళ్లి అక్కడి విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఆహార కల్తీపై ఉక్కుపాదం

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే కఠిన చర్యలు

- ఆహార కల్తీ నిరోధానికి పటిష్టమైన చట్టం
- ప్రపంచ దేశాల్లో అమలవుతున్న విధానాలపై అధ్యయనం
- సేంద్రియ ఉత్పత్తుల పేరుతో విచ్చలవిడిగా అమ్మకాలు
- వాటి స్వచ్ఛతపైనా ఇకనుంచి పరిశీలన
- అసెంబ్లీలో చర్చించి సమగ్ర చట్టం రూపకల్పన
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

ఆహార, ఔషధ కల్తీ నియంత్రణపై మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు.. పండ్లు త్వరగా మగ్గేందుకు విచ్చలవిడిగా రసాయనాలు వాడుతుండటంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువులు, పురుగు మందులు ఎక్కువగా వాడటంతో పంట ఉత్పత్తుల్లోనూ రసాయన అవశేషాలు బయటపడి దిగుమతి చేసుకోవడానికి విదేశాలు నిరాకరిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు.

**హైదరాబాద్,జూలై18(నినానదం):**

మార్కెట్‌లో సేంద్రియ ఉత్పత్తుల పేరుతో భారీ ధరలకు అమ్ముతున్నారని, అవి సేంద్రియ ఉత్పత్తులేనని నిర్ధరించేందుకు సరైన వ్యవస్థలు లేవన్నారు. కల్తీల నిరోధానికి సమగ్ర చట్టాలు ఉన్న దేశాలకు వెళ్లి అక్కడి విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బిల్లు రూపొందించి శాసనసభలో సమగ్రంగా చర్చించడంతో పాటు.. ప్రజల అభిప్రాయాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. కల్తీలకు సంబంధించి సమాచార సేకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. కల్తీల నిరోధానికి సంబంధించి ముందుగా క్యూర్ ప్రాంతాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని సూచించారు.

▸▸తరువాయి 2లో..

---

## బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు

### 8మంది దుర్మరణం.. 15మందికి తీవ్ర గాయాలు

**అహ్మదాబాద్,జూలై18(నినాదం):**

అహ్మదాబాద్‌లోని ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. రామోల్`గత్రాడ్ రోడ్డులోని కర్మాగారంలో ప్రమాదం జరిగి 8 మంది మృతిచెందగా.. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. బాధితుల్లో నలుగురిని ఎల్జీ ఆస్పత్రికి తరలించిన సహాయక సిబ్బంది.. మరో ముగ్గురిని అసర్వా సివిల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

▸▸తరువాయి 2లో..

---



2

## తుంగభద్ర పరివాహక రాష్ట్రాలతో భేటీ

- 27 హైదవర్ కమిటీ తొలి సమావేశం
- నీటి సమస్యలపై చర్చించనున్న కమిటీ

---

## పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఏపీ అత్యంత సురక్షితం

- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- "ఆల్ ఇండియా చాప్టర్ ఛైర్మన్ల సమావేశం 2026"కు ముఖ్య అతిథిగా మంత్రి
- సింగిల్ విండో విధానం ద్వారా శరవేగంగా పర్యాటక అనుమతులు

▸▸వివరాలు 5లో..

---

# లక్షల ఉద్యోగాలేవీ..?

**జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏవీ
కొలువుల కుంభమేళా కాదు.. కుంభకోణాల కుంభమేళా**



- ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయి
- నిరుద్యోగులను వంచించిన దగాకోరు.. కాంగ్రెస్
- తెలంగాణలో లూటీ జరుగుతోంది
- మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోంది
- చాయ్ పే చర్చాను మరచిన రాహుల్
- బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్,జూలై18(నినాదం):**

తెలంగాణలో మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోందని కేటీఆర్ ఆరోపించారు. కొలువుల కుంభమేళా అని చెప్పి.. కుంభకోణాల కుంభమేళా చేస్తున్నారని మండిడ్డారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో బీఆరఎస్ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉద్యోగాలు అడిగితే ఉరికించి కొడుతున్నారని కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ మండిపడ్డారు. డిసెంబర్ 9 నుంచి ఉద్యోగ పర్వం కాదు.. ఉన్మాదపర్వం చూపిస్తున్నారని అన్నారు. నిరుద్యోగుల పట్ల దౌర్జన్య కాండ కొనసాగుతోందని తెలిపారు. రాహుల్ గాంధీకి నిరుద్యోగుల ఆక్రోశం కనబడటం లేదా అని నిలదీశారు. నిరుద్యోగ అభ్యర్థుల శోకాలు వినిపించడం లేదా అని ప్రశ్నించారు. సిటీ సెంట్రల్ లైబ్రరీలో దాడులు, ఓయూలో నిర్బంధాలు కనిపించడం లేదా అని అడిగారు. ఢిల్లీలో రాజ్యాంగం చేత పట్టుకుని రాహుల్ గాంధీ సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.

▸▸తరువాయి 2లో..

ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తానని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీకి తెలుగు రాదు.. మన బాధ తెల్వదు అని అన్నారు. అశోక్‌నగర్‌లో చాయ్‌పే చర్చా పెట్టింది అసలు రాహుల్‌గాంధీకి గుర్తుందా అని ప్రశ్నించారు. యువత తలరాత మారుస్తానని అబద్ధపు హామీలు ఇచ్చారని.. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీశారు. డిగ్రీ విద్యార్థినులకు స్కూటీలు ఏమయ్యాయి? విద్యా భరోసా ఏమైందని అడిగారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయని.. తెలంగాణలో లూటీ జరుగుతోందని కేటీఆర్ విమర్శించారు.

---

## స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' విజయవంతం

**భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం**

- తొలుత ఇంధన ప్రక్రియలో సాంకేతిక లోపం
- అరగంటలోపే సరిదిద్ది ప్రయోగాన్ని పూర్తి చేసిన షార్
- ప్రైవేట్ రంగంలో తొలి రాకెట్ కావడంతో సర్వత్రా హర్షం
- ప్రయోగాన్ని వీక్షించిన లోకేశ్, ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట,జులై18(నినాదం):**

భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. శ్రీహరికోట షార్ అంతరిక్ష కేంద్రం నుంచి చేపట్టిన ప్రయోగం విజయవంతం అయ్యింది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ప్రైవేట్ స్పేస్‌టెక్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పే 'విక్రమ్`1' రాకెట్ రూపొందించింది. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం(షార్) నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు చేపట్టిన ఈ ప్రయోగం విజయవంతమైంది.

▸▸తరువాయి 2లో..




---



▸▸వివరాలు 2లో..

## గుంటూరులో అమానవీయ ఘటన

- మహిళను వివస్త్రను చేసి కొట్టిన టిడిపి నేత
- నీళ్ల పంచాయితీతో దాడికి తెగించిన దుర్మార్గులు
- టిడిపి నేతను సస్పెండ్ చేసినట్లు ప్రకటించిన ఎమ్మెల్యే
- 9మందిపై కేసు న మోదు చేసిన స్థానిక పోలీసులు

---

## గాజువాకలో దారుణం

### కూతరుపై తండ్రి అత్యాచారయత్నం

మానసిక సమస్యలతో బాధపడుతున్న యువతిపై దుశ్చర్య

▸▸వివరాలు 5లో..

## ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా
# కమిటీ కుర్రోళ్లు ఎంపిక

బాక్సాఫీస్‌తో పాటు ఓటీటీలోనూ అదరగొట్టిన ఈ మూవీ ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతికి ఉద్దేశించిన చిత్రంగా వివిధ విభాగాల్లో మెరిసింది. ఇక నాగ్ అశ్విన్ విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ'కి రెండు కేటగిరీల్లో అవార్డులను దక్కించుకుంది. అద్భుతమైన సెట్స్, విజువల్స్‌తో అలరించినందుకు ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ అవార్డుతో పాటు, ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా జాతీయ అవార్డును సొంతం చేసుకుంది. 'ఎంత గొప్పగా ఆడావు అన్నది ముఖ్యం కాదు.. ఎప్పుడు ఆపావన్నదే ముఖ్యం, 'ఒక్క రోజులో ఒక అరగంట నాకు నచ్చినట్టు గడవలేదు. దానికి జీవితాంతం ఏడుస్తూ కూర్చోలేను కదా' వంటి సంభాషణలతో అలరించిన చిత్రం 'లక్కీ భాస్కర వెంకీ అట్లూరి ఉత్తమ రచయితగా జాతీయ అవార్డు దక్కింది. మాస్‌నే కాదు, బాక్సాఫీస్‌ను ఓ ఊపు ఊపేసిన చిత్రం 'పుష్ప2'. ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఈ మూవీని ఆద్యంతం అలరించేలా తీర్చిదిద్దిన దర్శకుడు సుకుమార్ ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయిత కేటగిరిలో అవార్డుకు ఎంపిక కాగా, ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా దీపాలి నూర్, సీతల్ శర్మలకు అవార్డు దక్కింది. చిన్న చిత్రం కాదు.. ప్రతి ఒక్కరి మనసుల్ని హత్తుకునేంత పెద్ద చిత్రమనించింది '35 చిన్న కథ కాదు'. ఇప్పుడు జాతీయ అవార్డుల్లో ఉత్తమ బాలల చిత్రంతో పాటు, ఉత్తమ బాల నటుడిగా అరుణ్‌దేవ్ పోతుల అవార్డుకు ఎంపికయ్యారు.

# పర్యావరణవేత్త వాంగ్‌చుక్ ఆస్పత్రికి తరలింపు

**న్యూఢిల్లీ,జూలై18(నినాదం):**

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 21 రోజులుగా నిరాహారదీక్ష చేస్తోన్న పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను శపోలీసులు బలవంతంగా శనివారం ఆసుపత్రికి తరలించారు. ఆయనకు తగిన వైద్యసహాయం అందించాలంటూ ఢిల్లీ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో నిరసన ప్రాంతం నుంచి పోలీసులు బలవంతంగా తీసుకెళ్లారు. ప్రవేశ పరీక్షల నిర్వహణలో లోపాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో గత నెలాఖరులో దీక్ష ప్రారంభించగా.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్షీణించింది. ఆయన్ను సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని సమాచారం. కోర్టు ఆదేశాల ప్రకారం వాంగ్‌చుక్‌ను తరలిస్తోన్న సమయంలో నిరసనకారులు అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉంది. జంతర్‌మంతర్ వద్ద నిరసనకారులు శాంతియుతంగా వ్యవహరించాలని, వీలైనంత త్వరగా ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని కోరుతున్నామని ఢిల్లీ పోలీసులు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తన అనుమతి లేకుండా తన భర్తకు ఎలాంటి చికిత్సా అందించొద్దని వాంగ్‌చుక్ భార్య గీతాంజలి జె ఆంగ్మో డిమాండ్ చేశారు. ఆయన సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో ఉన్నారు. నా అనుమతిలేకుండా చికిత్స ప్రారంభించవద్దు. ఆయనకు ఏదైనా జరిగితే ప్రతిఒక్కరిని బాధ్యుల్ని చేస్తాను. ఆయన నిన్న బాగానే కనిపించారు. ఆసుపత్రికి తీసుకురావాల్సిన అవసరం లేదు. మా వైద్యుడి అనుమతి లేకుండా ఏ చికిత్సా అందించడానికి వీలు లేదు. అది మా హక్కు అని మీడియాతో మాట్లాడారు.

**వాంగ్‌చుక్ తరలింపుతో దీక్షకు దిగిన దీప్కే**

పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆసుపత్రికి తరలించడంతో ఈ ఉద్యమం ఆగిపోదని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడించారు. ఇక నుంచి తాను నిరవధిక నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించారు. ఈ రోజు నుంచి దీక్ష ప్రారంభిస్తున్నాను. వెనకడుగు వేయొద్దని మద్దతుదారులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి ఒక్కరు జంతర్‌మంతర్‌కు రావాలని కోరుతున్నాను. జులై 20న జరగాల్సిన పాదయాత్రను కొనసాగిస్తాం అని వెల్లడించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కొన్ని వారాల క్రితం కాక్రోచ్ పార్టీ తొలుత ఢిల్లీలో నిరసనలు ప్రారంభించింది. ఈ క్రమంలోనే వాంగ్‌చుక్ నిరాహార దీక్ష ప్రారంభించారు. జులై 20న పార్లమెంట్‌కు శాంతియుత మార్చ్ 'చలో సంసద'ను నిర్వహించనున్నట్లు కాక్రోచ్ పార్టీ ఇప్పటికే ప్రకటించింది. ఆ రోజునే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం వాంగ్‌చుక్‌ను ఉంచిన సఫ్దర్‌జంగ్ ఆసుపత్రి వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు ప్రకటన విడుదల చేశారు. నిరాహార దీక్ష కారణంగా ఆయన బలహీనపడ్డారు. డీహైడ్రేషన్‌కు గురయ్యారు. నిరంతర వైద్యపర్యవేక్షణ, చికిత్స అందిచాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. మరోవైపు ఆసుపత్రిలోకి ఫోన్ తీసుకెళ్లేందుకు అనుమతించకపోవడంతో అక్కడి సిబ్బందిపై వాంగ్‌చుక్ భార్య



ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే వాంగ్‌చుక్ వైద్య పరీక్షల వివరాల కాపీ ఇవ్వకపోవడానికి కారణం ఏంటని ప్రశ్నించారు.

## స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్1' విజయవంతం

దీంతో ప్రభుత్వ ఆధ్వర్యంలోని అంతరిక్ష కార్యక్రమాలు సహా భారత ప్రైవేటు రంగం కూడా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపగల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటినట్లు అయ్యింది. వాస్తవానికి ఉదయం 11.30 గంటలకు ప్రయోగం జరగాల్సి ఉండగా సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగానికి స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు పరిశీలనలు చేపట్టి ఇంధన పక్రియలో తలెత్తిన సమస్యను గుర్తించి సరిచేశారు. 35 నిమిషాల తర్వాత తిరిగి రాకెట్‌ను ప్రయోగించారు. ఈ రాకెట్.. సాంకేతిక పేలోడ్‌లు సహా ప్రధాని నరేంద్ర మోదీ స్వహస్తాలతో 'వందేమాతరం' అని రాసి పంపిన ప్రత్యేక పోస్ట్‌కార్డును అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. వీటితో పాటు కాస్మోస్ డైమండ్స్ సంస్థ రూపొందించిన 'కాస్మిక్ బ్లూమ' ఆర్ట్‌వర్క్, విక్రమ్`1 రాకెట్ సూక్ష్మ ప్రతిరూపాన్నీ నింగిలోకి పంపారు. దీనిపై సర్ సీవీ రామన్, విక్రమ్ సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి ప్రముఖుల సూక్ష్మరూపాలను చెక్కారు. అంతేకాకుండా.. ఈ ప్రయోగం విజయవంతం కావాలని కాంక్షిస్తూ స్కైరూట్ టీమ్ సహా ఇస్రో మాజీ ఛైర్మన్లు, శాస్త్రవేత్తలు, భారతీయ వ్యోమగాములు, ఇతరులు పంపిన డజన్ల కొద్దీ చేతిరాత పోస్ట్‌కార్డులనూ ప్రత్యేక పేలోడ్ బాక్స్‌లో భద్రపరిచారు. స్కైరూట్ సంస్థ 'మిషన్ ఆగమన' పేరిట ఈ ప్రయోగం చేపట్టింది. భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం ఆర్బిటాల్ ప్రయోగాల యుగంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ మిషన్‌కు ఆ పేరు పెట్టింది. విక్రమ్`1 ద్వారా గ్రహాస్పేస్, కాస్మోసెర్వ్, డీక్యూబ్‌డ్ సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ పేలోడ్‌లు సహా స్కైరూట్‌కు చెందిన 'స్కోప'ను కూడా అంతరిక్షంలోకి పంపారు. ఈ ప్రయోగం ద్వారా రాకెట్‌లోని ప్రొపల్షన్, స్టేజ్ సెపరేషన్, గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ వ్యవస్థల పనితీరును అంతరిక్ష ప్రయాణంలో పరీక్షించి తద్వారా కీలక సమాచారం రాబట్టనున్నారు. దీంతో రానున్న కాలంలో వాణిజ్య ప్రయోగాల అవసరాలకు సాంకేతిక సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడమే లక్ష్యంగా స్కైరూట్ ముందడుగేస్తోంది.ఇక.. సుమారు ఏడంతస్తుల భవనం ఎత్తులో రూపొందిన విక్రమ్`1 పూర్తిగా కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో తయారైంది. దేశీయంగా అభివృద్ధి చేసిన 3డీ ప్రింటెడ్ ఇంజిన్లు, ఘన ఇంధన బూస్టర్లతో పనిచేసే ఈ రాకెట్ 350 కిలోల వరకు చిన్న ఉపగ్రహాలను 450 కిలోమీటర్ల ఎత్తులోని లోఎర్త్ ఆర్బిట్ లో ప్రవేశపెట్టే సామర్థ్యాన్ని కలిగి ఉంది. 2022లో విక్రమ్`ఎస్ ద్వారా తొలి ప్రైవేట్ రాకెట్‌ను విజయవంతంగా కక్ష్యలోకి పంపిన స్కైరూట్.. ఇప్పుడు విక్రమ్`1తో తొలి దేశీయ ప్రైవేట్ ఆర్బిటాల్ ప్రయోగం చేపట్టింది. ఈ ప్రయోగాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రత్యక్షంగా వీక్షించారు. కుమారుడు దేవాన్ష్‌తో కలిసి శ్రీహరికోటకు వెళ్లిన లోకేశ్.. ఇస్రో గ్యాలరీ నుంచి 'విక్రమ్`1' ప్రయోగాన్ని వీక్షించారు. ఇస్రో మాజీ ఛైర్మన్లు, సీనియర్ శాస్త్రవేత్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుంటూరులో అమానవీయ ఘటన

**గుంటూరు,జూలై18(నినాదం):**

గుంటూరు నగరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బరితెగించారు. సభ్య సమాజం సిగ్గుపడేలా ఓ మహిళను వివస్త్రను చేసి చితక బాదారు. ఏకంగా 10 నిమిషాల పాటు అలానే నడిరోడ్డుపై ఉంచి మూత్రం పోసేలా దాడి చేశారు. ఈ అనాగరిక ఘటన గుంటూరు నగరంలోని కృష్ణబాబు కాలనీలో బుధవారం చోటు చేసుకోగా, శుక్రవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. నడిరోడ్డుపై ఓ మహిళను వివస్త్ర చేసిన అమానవీయ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహిళను వివస్త్రను చేసి విపరీతంగా కొట్టడం కలకలం రేపింది. ఈ క్రమంలో ఆమె ఇంటి పైప్‌లైన్‌కు ఉన్న మోటారును తొలగించాలని ఆ ప్రాంత టీడీపీ నేత మ్లలెల వెంకట రమణ మూర్తి ఇటీవల నగర పాలక సంస్థలో ఫిర్యాదు చేశాడు. దీంతో ఆమె.. మ్లలెల మూర్తిని కలిసి.. సీసీ రోడ్డు నిర్మించినప్పటికీ పైప్‌లైన్‌కు మోటారు వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పింది. ఈ సందర్భంగా దానిని తొలగించాల్సిందేనని మూర్తి హుకుం జారీ చేశాడు. దీంతో బుధవారం సాయంత్రం వారిద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మూర్తి బెదిరించడంతో బుధవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి ఆమె.. నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లింది. అయితే పోలీసులు బందోబస్తుకు వెళ్తున్నామని చెప్పడంతో తిరిగి ఇంటికి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న మూర్తి, ఆయనకు చెల్లి వరుస అయ్యే ట్రాన్స్ జెండర్ మాధవితో పాటు కుటుంబ సభ్యులు మూకుమ్మడిగా ఆమెపై దాడికి దిగారు. ఆమెను కింద పడేసి కాళ్లతో కొట్టుకుంటూ అడ్డు వచ్చిన ఆమె కుటుంబ సభ్యులపై దాడికి దిగారు. అక్కడితో వదలవికుండా నడి రోడ్డుపై ఆమెను వివస్త్రను చేసి మరి తీవ్రంగా దాడి చేశారు. నోటివికొచ్చినట్లు బూతులు తిడుతూ నడిరోడ్డుపై 10 నిమిషాల పాటు కూర్చోబెట్టి.. మూత్రం పోసుకువినేలా దాడి చేశారు. ఆమె వెంటపడి దుస్తులు చించేసి పూర్తిగా వివస్త్రను చేశారు. వదిలిపెట్టాలని బాధితురాలు ఎంతగా వేడుకున్నా కనికరించలేదు. నడిరోడ్డుపై మళ్లీ దౌర్జన్యానికి దిగగా.. స్థానిక మహిళలు అడ్డుకుని బాధితురాలికి దుస్తులు అందించారు. స్థానికులు గుమికూవిడడంతో వారు వెళ్లిపోయారు. అనంతరం స్థానికుల సహాయంతో బాధితురాలు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేసింది. పోలీసులు మూర్తితో పాటు మరో ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. బాధితురాలు ఈ నెల 16న ఫిర్యాదు చేయడంతో మూర్తి, అతని సోదరితో కలిపి 9 మందిపై కేసు నమోదు చేశామని నగరంపాలెం సీఐ సత్యనారాయణ తెలిపారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మహిళల గౌరవం, భద్రతకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా సహించబోమని పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి శుక్రవారం రాత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 21వ డివిజన్ కార్యదర్శి వెంకటరమణమూర్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేశామన్నారు. బాధితురాలితో రాజీ చేసేందుకు టీడీపీ పెద్దలు రంగంలోకి దిగినట్లు తెలిసింది. ఈ వ్యవహారం వైఎస్సార్‌సీపీ నేతల దృష్టికి వెళ్లకముందే సద్దుమణిగేలా చూడాలని పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే గళ్లా మాధవి కొందరు నేతలను పురవిమావియించినట్లు సమాచారం. బాధితువిలకు నచ్చవిజెప్పి.. లేదా బెదిరించి రాజీ కుదిర్చేలా చూడటానికి కొందరు నేతలు మధ్యవర్తిత్వం నెరపవిడం నగరంలో చర్చనీవియాంవిశమైంది.

## ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ కొరత రావద్దు

హైదరాబాద్ :ఎల్‌నినో సవాళ్లను ముందుగానే అంచనా వేసి రాష్ట్రంలో విద్యుత్ సరఫరాపై ఎలాంటి ప్రభావం పడకుండా ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ అందించడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగాన్ని విస్తరించడం, రాష్ట్రవ్యాప్తంగా 'పవర్ అంబులెన్స' సేవలను బలోపేతం చేయడం, అంగన్‌వాడీ కేంద్రాలకు దశలవారీగా సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించడం, ఐటీ కారిడార్‌లో అవసరమైన చోట సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అదే విధంగా, తెలంగాణ భవిష్యత్ ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని సింగరేణి కొత్త బొగ్గు బ్లాక్‌ల సాధన, తాడిచర్ల`2 బ్లాక్‌లో నిర్ణీత గడువులో ఉత్పత్తి ప్రారంభం, కోయగూడెం3, సత్తుపల్లి3 బ్లాక్‌లను సింగరేణికి దక్కేలా కార్యాచరణ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఆహార కల్తీపై ఇక ఉక్కుపాదం

పైలట్ ప్రాజెక్టులో వచ్చే లోటుపాట్ల ఆధారంగా ముందుకు సాగాలని సీఎం దిశానిర్దేశర చేశారు.ఈ క్రమంలో తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలను పూర్తిగా అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో కల్తీల నియంత్రణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కల్తీ ఆహారం, నకిలీ ఔషధాల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కల్తీకి సంబంధించిన సమాచారాన్ని ప్రజలు నేరుగా ప్రభుత్వానికి చేరవేసేలా ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే విజిల్ బ్లోయర్ల వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అథారిటీ చట్టంపై అసెంబ్లీలో సమగ్ర చర్చ నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరించిన అనంతరం బిల్లుకు తుది రూపం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. కల్తీల నియంత్రణలో ప్రపంచంలోని వివిధ దేశాల్లో అమలవుతున్న చట్టాలు, విధానాలను అధ్యయనం చేసి వాటిలో ఉత్తమ పద్ధతులను తెలంగాణలో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తొలి దశలో 'క్యూర' ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ వ్యవస్థను అమలు చేసి, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపింది. సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించడంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. రసాయన అవశేషాలు, కల్తీ కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతోందని సీఎం పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, కల్తీలకు పాల్పడే వారిపై ఇకపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సమీక్షలో డిజిపి ఆనంద్, సిఎస్ సంజయ్ జాజు తదితరులు పాల్గొన్నారు.



## దొరల గడీల ముందు మోకరిల్లని కవి అందెశ్రీ

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందెశ్రీని ఆనాటి ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రజాగాయకుడు గద్దర్‌ను కూడా ప్రగతిభవన్ గేటు ఎదుట ఎర్రటి ఎండలో నిలబెట్టారని విమర్శించారు. వారిద్దరన్నీ అవమానించినప్పుడే దొరలను సాగనంపాలని జనం నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం, ఆయన తనకు ఆత్మబంధువని, కుటుంబ సభ్యుడిగా, పెద్దన్నగా భావించానని అన్నారు. అందెశ్రీ పాటలు లక్షలాది మందిలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపాయని, తనలోనూ ఉద్యమ చైతన్యాన్ని రగిలించాయని పేర్కొన్నారు. గడీల ముందు మోకరిల్లనని చెప్పిన కవి అందెశ్రీ ఎప్పుడూ దొరల గడప తొక్కలేదని, ఆయన గానంలో గొప్పతనం, సమాజానికి మార్గనిర్దేశం చేసే శక్తి ఉందన్నారు. ఒకప్పుడు నిర్బంధానికి గురైన అందెశ్రీ పాటే నేడు తెలంగాణ రాష్ట్ర గీతంగా మారడం చారిత్రక విషయమని చెప్పారు. ఆనాటి ప్రభుత్వం అందెశ్రీని అవమానించిందని, అలాగే ప్రజాకవి గద్దర్‌ను ప్రగతిభవన్ ఎదుట ఎండలో నిలబెట్టిన ఘటనను కూడా సీఎం గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, బీఆరఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గ్రూప్ పరీక్షలు నిర్వహించి నిజంగా ఉద్యోగాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. కేవలం నోటిఫికేషన్లు ఇచ్చి పేపర్లు లీక్ చేయడం ద్వారా కోట్లు సంపాదించారని ఆరోపించారు. తమ కుటుంబ సభ్యులు, బంధువులకే ఉద్యోగాలు, పదవులు కట్టబెట్టారని, కష్టపడి చదివిన నిరుద్యోగులను నిరాశపరిచారని విమర్శించారు. గతంలో ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలను ప్రస్తావించిన సీఎం, తెలంగాణను శవాలమయంగా మార్చింది ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 70 వేల ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్న ఆయన, గత ప్రభుత్వం రాష్ట్రానికి రూ.8 లక్షల కోట్ల అప్పులు మిగిల్చి ఫామ్‌హౌస్ రాజకీయాలు చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ నోటిఫికేషన్లు ఇస్తే ఈ ప్రభుత్వం ఉద్యోగాలిచ్చిందని ప్రతిపక్ష నేతలు నిస్సిగ్గుగా చెబుతున్నారని సీఎం మండిపడ్డారు. నిరుద్యోగులు, ఉద్యోగ నియామకాల గురించి ఒక్క రోజైనా బీఆరఎస్ పాలకులు ఆలోచించారా? 16 ఏళ్ల తర్వాత.. మేం అధికారంలోకి వచ్చాక గ్రూప్`1 నిర్వహించాం. బీఆరఎస్ పాలనలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలిచ్చాం. తల్లిదండ్రుల సాక్షిగా వారందరికీ ఉద్యోగ నియామక పత్రాలిచ్చాం. కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ సమాజం శ్రీమంతుల్ని చేసింది. అలాంటి రాష్ట్రానికి వాళ్లు తిరిగి ఏమిచ్చారు? ఉన్నదంతా దోచుకున్నారు. కేసీఆర్ 1000 ఎకరాల్లో, కేటీఆర్ 100 ఎకరాల్లో, హరీశ్‌రావు 50 ఎకరాల్లో, కవిత 25 ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు. విరు నిజాం రాజును మించిన ధనవంతులుగా ఎలా మారారు? కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు అప్పుడే క్షమించారని అనుకుంటున్నారా? నేను ఉన్నంతవరకు మరోసారి వి సర్కారును రానివ్వను. తెలంగాణను దోచుకోవాలని చూస్తే.. అందెశ్రీ మళ్లీ పాటై పుడతాడని రేవంత్‌రెడ్డి అన్నారు.

## బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు

వస్తాల్‌లోని రాపిడ్ యాక్షన్ ఫోర్స్ శిబిరం వెనుకే ఆ ఫ్యాక్టరీ ఉంది. పేలుడు శబ్దం విన్న వెంటనే శిబిరంలోని సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక బృందాలు రాకముందే సహాయక చర్యలు ప్రారంభించారు. బాధితులను ఆస్పత్రులకు తరలించడంతో పాటు శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించారు. అనంతరం ఘటనాస్థలికి ఐదు అగ్నిమాపక వాహనాలతో ర్ సిబ్బంది చేరుకున్నారు. తీవ్రంగా శ్రమించి ఎట్టకేలకు మంటలను అదుపు చేశారు. ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన అధికారులు బాణసంచా కర్మాగారానికి ఎలాంటి అనుమతులు లేవని నిర్ధారించారు. ఈ పేలుడుతో భారీ ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లిందని వారు వెల్లడించారు. కాగా, పేలుడు ఘటనతో తీవ్ర దిగ్భ్రాం `రతికి గురైనట్లు స్థానికులు తెలిపారు. ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించడంతో స్థానికంగా భయాందోళనలు రేకెత్తినట్లు పేర్కొన్నారు. పేలుడు ధాటికి శబ్దం దాదాపు ఐదు కిలోమీటర్ల దూరం వరకు వినిపించిందని వారు వెల్లడించారు. బాణసంచా కర్మాగారంలో పేలుడు ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాం `రతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ప్రమాదంలో మృతిచెందిన వారికి రూ.2లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

# తుంగభద్ర పరివాహక రాష్ట్రాలతో భేటీ



అమరావతి : తుంగభద్ర పరివాహక ప్రాంతంలోని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర అధ్యయనం కోసం కేంద్రం ప్రభుత్వం నియమించిన హైపవర్ కమిటీ తొలిసారిగా ఈనెల 27న ఢిల్లీలో కేంద్ర జలసంఘం కార్యాలయంలో సమావేశం కానుంది. సీడబ్ల్యూసీ సభ్యుడుయోగేష్ పైథంకర్ అధ్యక్షతన ఏపీ ఈఎన్‌సీ కె.నరసింహమ ర్తి, కర్ణాటక జలవనరుల శాఖ కార్యదర్శి బీఎస్ శివశంకర్, తెలంగాణ ఈఎన్‌సీ ఓవీ రమేష్ బాబు, సీడబ్ల్యూసీ సీఈలు అభిషేక్ బెనర్జీ, సంజయ్ గంగ్వార్, శరబ్‌జీత్‌సింగ్ భక్షీ, ఓంప్రకాష్ గుప్తా సభ్యులుగా ఉన్న ఈ కమిటీకి తుంగభద్ర బోర్డు కార్యదర్శి ఆస్మా ఖాతూన్ సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు. గత నెల 25న తుంగభద్ర డ్యామ్ కొత్త గేట్లు ప్రారంభ కార్యక్రమానికి కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తోపాటు ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, డీకే శివకుమార్ హాజరై ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుంగభద్ర జలాల వినియోగంలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. వాటిపై సమగ్రంగా అధ్యయనం చేసి బచావత్ ట్రిబ్యునల్ అవార్డుకు లోబడి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇచ్చేందుకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేస్తామని కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ప్రకటించారు. ఆ మేరకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఈనెల 11న కేంద్ర జల్ శక్తి శాఖ జాయింట్ కమిషనర్ సంజయ్‌కుమార్‌సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏడు అంశాలపై అధ్యయనం చేసి ఆర్నెల్లలోగా నివేదిక ఇవ్వాలని ఆ కమిటీని నిర్దేశిరచారు. తుంగభద్ర హైపవర్ కమిటీ అధ్యయనం చేసే అంశాలివీ.. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) కింద చారిత్రక వినివియోగం, నీటి అవసరాలు, నిర్వహణలో ఇబ్బందులు, ప్రస్తుత పరిస్థితిపై అధ్యయనం చేస్తారు. తుంగభద్ర డ్యాంలో ఏ మేరకు పూడిక చేరింది..? దాని వల్ల నీటి నిల్వ సామర్థ్యం ఎంత తవిగ్గింది..? సాగు, తాగునీటి అవసరాలు, జలవిద్యుదుత్పత్తిపై ఏ మేరకు ప్రభావం పడుతోంది..? డ్యామ్ భద్రత, వరద నియంత్రణ చర్యలపై సూచనలు చేస్తారు. తుంగభద్ర డ్యామ్‌లో పూడిక తీతకు సంబంధించి సాంకేతిక, ఆర్థిక అంశాలను పరిశీలించి లాభదాయక మార్గాలను సూచించడం. ఇకపై రిజర్వాయర్‌లో పూడిక చేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు. ?ఆర్డీఎస్‌కు నీటి లభ్యవిత భరోసా కల్పింవిచేందుకు తుంగభద్ర డ్యావిమ్ దిగువన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించాల్సిన అవసరంతోపాటు ట్రిబ్యునల్ అవార్డులు, ఒప్పందవిదాలు, న్యాయపరమైన ఆమోదంపై అధ్యయనం వంటివి పరిశీలిస్తారు. తుంగభద్ర డ్యామ్‌లో పూడికతీత వల్ల ప్రయోజనం ఉంటుందా? సమాంతరంగా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించడం వల్ల మేలు జరుగుతుందా? లాంటి అంశాలపై సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల పరిశీలన. అంతర్రాష్ట్ర అంశాలు, సామాజిక, పర్యావరణ, న్యాయపరమైన చిక్కులపై అధ్యయనం. కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ తీర్పులకు లోబడి రాష్ట్రాలకు వాటా మేరకు నీరు అందే అవకాశంపై పరిశీలన. అవసరమైతే సబ్ కమిటీలు ఏర్పాటు చేసి ప్రత్యేక ఆహ్వానితులను నియమించుకునేందుకు హైపర్ కమిటీకి అధికారాలు అప్పగించారు.

# లక్షల ఉద్యోగాలేవీ..?

హైదరాబాద్ నడిబొడ్డున ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే పట్టించుకునే వారే లేరని కేటీఆర్ మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే వరకు వదిలిపెట్టనని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. నవంబర్ 22న అవినీతి సొమ్ముతో జాబ్ క్యాలెండర్‌పై యాడ్‌లు వేశారని గుర్తుచేశారు. కానీ ఇవాళ జాబులు లేవు.. జవాబులు లేవని విమర్శించారు. ఉద్యోగాలు లేవు.. క్యాలెండర్ మారినా.. జాబ్ క్యాలెండర్‌కు దిక్కు లేదని అన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ చిత్తు కాగితాలుగా మారిందని విమర్శించారు. చరిత్రను మరిచిపోతే భవిష్యత్ తరాలు క్షమించవని హెచ్చరించారు. చరిత్రలు, ఇతిహాసాలు, పురాణాలు చదవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. తెలంగాణ ఉద్యమాల్లో చావగొట్టిన వాళ్లే మళ్లీ అధికారంలోకి వస్తారని తెలిపారు. కాంగ్రెస్ అలవిగాని హామీలు నమ్మి తెలంగాణ యువత మోసపోయింద్రు అని తెలిపారు. 1952, 1969లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ యువత గుండెల్లో గుణపాలు నింపిందని గుర్తుచేశారు. వేలమంది యువత ప్రాణాలు తీసుకున్నా కాంగ్రెస్‌కు రక్తదాహం తీరడం లేదని అన్నారు. మన రక్తం పొలాల మీద చల్లాలని చిల్లరమాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రైతు, యూత్, మహిళ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. ఓటు కోసం కోటి మోసాలు చేస్తున్న కాంగ్రెస్ తీరు దేశానికి తెలియాలన్నారు. రేపటి తెలంగాణ నిర్మాతలు మీరు.. భవిష్యత్ నిర్ణేతలు మీరే అని యువతను ఉద్దేశించి బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అలాంటి యువతను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తున్నదని మండిపడ్డారు.మీకు జరిగిన మోసం, వంచనను గుర్తుచేసుకుని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సరిగ్గా 38 నెలల కింద ఇదే సరూర్ నగర్ స్టేడియం సాక్షిగా తెలంగాణ యువత దగా పడిందని తెలిపారు. నిరుద్యోగులను వంచించిన దగాకోరులు కాంగ్రెస్ నాయకులు అని పేర్కొన్నారు. హైకమాండ్ తరలివచ్చి మాయామశ్చీంద్ర కార్యక్రమం ఇక్కడ చేశారని ఎద్దేవా చేశారు. యూత్ డిక్లరేషన్ పేరిట దుర్మార్గమైన వాగ్దానాల వరద పారించారని మండిపడ్డారు. పాత కేటుగాళ్లు.. కొత్త డూప్లికేట్లు వచ్చి యువతపై లేని ప్రేమను కనబరిచారని తెలిపారు. యూత్‌కు ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు హామి ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చారా అని నిలదీశారు. ప్రైవేటు కంపెనీల్లో 75 శాతం రిజర్వేషన్ వచ్చిందా అని అడిగారు. కాలేజీ విద్యార్థినులకు స్కూటీలు వచ్చాయా? యువతకు రూ.10లక్షల రుణాలు వచ్చాయా? ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వచ్చాయా? అని ప్రశ్నించారు. నాలుగు ట్రిపులఐటీలు, మూడు యనివర్సిటీలు వచ్చాయా? నెలకు రూ.4వేల భృతి వచ్చిందా? పదో తరగతిలో రూ.10వేలు, ఇంటర్ పాసైతే రూ.15వేలు వచ్చాయా? డిగ్రీ ఉత్తీర్ణులతై లక్ష వచ్చాయా? పీహెచ్‌డీ పాసైతే రూ.5లక్షలు వచ్చాయా? అని ప్రశ్నించారు. ఇంత మోసానికి పాల్పడిన వారిని ఏమనాలో ఆలోచించాలని సూచించారు. దగుల్బాజీలా.. దోకేబాజ్‌లు అనాలో విరే ఆలోచించాలన్నారు. జిత్తుల మారి ముసలి నక్క కాంగ్రెస్ యువజనాన్ని తెలివిగా చిత్తు చేసిందని కేటీఆర్ విమర్శించారు. 60 ఏళ్లు నెత్తురు మరిగిన కాంగ్రెస్ యువతను ఎలా మోసం చేసిందో గుర్తించాలన్నారు. కాంగ్రెస్ మోసపు వలలో పడిపోయి గోసపడుతున్నారని తెలిపారు. 31 నెలలు గడిచాయి.. నిరుద్యోగులకు కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. మాటతప్పి వంచించి, నమ్మించి నట్టేట ముంచి అధికా



రంలోకి వచ్చిందని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. యువత రంతో పెట్టుకుంటే కొన్ని తరాలు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
O.S. NO. 394 OF 2026

**Between:**
RUPA SANDEEP & another ....**Plaintiffs**
AND
The Tahsildar, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District & all concerned ....**Defendants**

To
**All concerned**

Please take notice that the plaintiffs namely **Rupa Sandeep** and another have filed the above suit seeking the relief to declare the plaintiff as legal heirs of G.Ramesh **(died on 14.12.2010)** and G. Minothi **(died on 04.04.2024)** against The Tahsildar, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District and all concerned. The matter is posted on **29.07.2026.** Therefore, you are hereby summoned to appear in person or through an advocate duly @ **10:30 A.M. on 29.07.2026** before this Hon'ble Court, failing which the matter will be heard and same be determined ex-parte.

Sd/-
(BY ORDER OF THE HON'BLE COURT)
**T. Veerendera Kumar**
-Advocate
201, Aditya Towers,
Vinayak Nagar,
Neredmet,
Sec'bad-56.
Ph No. 9989044802
email:
totkar.veerendera@gmail.com

# COSYN LIMITED

CIN:L72200TG1994PLC017415
ప్లాట్ నం. 15, టిపి హౌస్, 3వ అంతస్తు, జైహింద్ ఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500081, ఇండియా
ఫోన్ నం. +91 7330666517-20, ఫ్యాక్స్: +91 (40) 40009888,
ఇ-మెయిల్ ఐడి : comsec@cosyn.in. వెబ్‌సైట్: www.cosyn.in

**30 జూన్, 2026 నాటి త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల (స్వతంత్ర మరియు ఏకీకృత) సారాంశం**

(రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | స్వతంత్ర | | | | ఏకీకృత | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | త్రైమాసికపు ముగింపు | | | వార్షిక ముగింపు | త్రైమాసికపు ముగింపు | | | వార్షిక ముగింపు |
| | | 30.06.2026 | 31.03.2026 | 30.06.2025 | 31.03.2026 | 30.06.2026 | 31.03.2026 | 30.06.2025 | 31.03.2026 |
| | | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి |
| 1. | ఆపరేషన్ నుండి మొత్తం ఆదాయం (నికరం) | 106.13 | 168.98 | 71.30 | 1,087.86 | 106.13 | 168.98 | 71.30 | 1,087.86 |
| 2. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) (పన్ను మరియు మినహాయించిన ఐటములకు ముందు) | 3.20 | 6.80 | 4.45 | 17.89 | 3.20 | 6.73 | 4.45 | 17.82 |
| 3. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) పన్నుకు పూర్వము, (మినహాయించిన ఐటములకు తరువాత) | 3.20 | 6.80 | 4.45 | 17.89 | 3.20 | 6.73 | 4.45 | 17.82 |
| 4. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) పన్ను తరువాత, (మినహాయించిన ఐటములకు తరువాత) | 3.53 | 2.63 | 3.73 | 11.25 | 3.53 | 2.56 | 3.73 | 11.18 |
| 5. | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (లాభము/(నష్టం) కలిగియున్నది ప్రస్తుత కాలమునకు (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తరువాత)) | 3.53 | 2.63 | 3.73 | 11.25 | 3.53 | 2.56 | 3.73 | 11.18 |
| 6. | ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ఒక్కొక్కటి రూ.10/- ముఖ విలువ) | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 |
| 7. | ఒక వాటాకు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/-) (కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన ఆపరేషన్స్ కొరకు) బేసిక్ & డైల్యూటెడ్: | 0.05 | 0.04 | 0.05 | 0.15 | 0.05 | 0.03 | 0.05 | 0.15 |

**గమనిక:**
సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద పైన తెలిపిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా సారాంశం స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వద్ద దాఖలు చేయడమైనది. ఈ ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్, **www.bseindia.com**లో మరియు కంపెనీ వెబ్‌సైట్ **www.cosyn.in**లో లభించును.

ఫలితాలు చూడదానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

డైరెక్టర్ల బోర్డు తరపున మరియు కొరకు
సం/-
రవి విష్ణు,
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01144902

తేది: 17.07.2026
ప్రదేశం: హైదరాబాద్

## హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్ - 09. బ్రాంచ్ : # శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం.1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ - 500016.

(అనుబంధం-IV) రూల్ 8(1) చూడండి
**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9తో చదువబడు సెక్షన్ 13(12)(3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **రుణ ఖాతా నెం.: 7502362, 12862528** కి సంబంధించి దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారు: 1) **జయలక్ష్మీ ఐస్‌క్రీమ్ తయారీదారులు** ఇం.నెం. 2-270/87/2/1/సి, హైమానగర్ హై- టెక్లా బస్ స్టాండ్ ఎదురుగా, బాలాజీ గార్డెన్ వెనుక వైపు, సూర్యాపేట - 508213 తెలంగాణ **మరియు** : ఇం.నెం 1-2-270/87/2/1/ఎస్/3/1, హైమానగర్, సూర్యాపేట - 508213 తెలంగాణ. 2) **యలగందుల చంద్రకళ**, ఇం.నెం. 2-270/87/2/1/సి, హైమానగర్ హై- టెక్లా బస్ స్టాండ్ ఎదురుగా, బాలాజీ గార్డెన్ వెనుక వైపు, సూర్యాపేట - 508213 తెలంగాణ **మరియు** : ఇం.నెం. 1-2-270/87/2/1/ఎస్/3/1, హైమానగర్, సూర్యాపేట 508213, తెలంగాణ. 3) **యలగందుల శ్రవణ్ కుమార్**, ఇం.నెం. 2-270/87/2/1/సి, హైమానగర్ హై- టెక్లా బస్ స్టాండ్ ఎదురుగా, బాలాజీ గార్డెన్ వెనుక వైపు, సూర్యాపేట - 508213 తెలంగాణ **మరియు** : ఇం.నెం.1-2-270/87/2/1/ఎస్/3/1 హైమా నగర్ సూర్యాపేట - 508213 తెలంగాణ. వారిని నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి **తేది.23.04.2026** నాటికి **రూ.24,00,728.32 (రూపాయలు ఇరవై నాలుగు లక్షల ఏడు వందల ఇరవై ఎనిమిది మరియు పైసలు ముప్పై రెండు మాత్రమే)** సదరు నోటీసు అందిన తేదీ నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని కోరడమైనది.

దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రూల్ 8 మరియు 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలియజేయబడిన ఆస్తిని దిగువ సంతకందారు **16 జూలై, 2026వ తేదీన స్వాధీనము** చేసుకోవడమైనదని దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఒకవేళ జరిపినట్లయితే **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ.24,00,728.32 (రూపాయలు ఇరవై నాలుగు లక్షల ఏడు వందల ఇరవై ఎనిమిది మరియు పైసలు ముప్పై రెండు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ & ఛార్జీల క్రింద వర్తించును.


సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 8 నిబంధనలను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతను పొందగలరని దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారుల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

**సెక్యూరిటీల షెడ్యూల్ - 1** : సూర్యాపేట జిల్లా మరియు సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో కృష్ణా నగర్ కాలనీలో గల బి.మాధారం రెవెన్యూ సర్వే నెం.257 లో ప్లాట్ నెం.41లో 225.55 చ.గ.ల విస్తీర్ణం, ఇం.నెం.1-2-270/87/2/ఎం/1 (భాగం) గల నివాస గృహము యావత్తు. **సరిహద్దులు** : **ఉత్తరం**: హైమా రెసి అపార్ట్‌మెంట్ (ఇం.నెం.1-2-270/87/2/1/ఎం/2), **దక్షిణం**: గుండు పాపయ్య భూమి, **తూర్పు**: శ్రవణ్ కుమార్ స్థలం, **పడమర**: 30' వెడల్పు రోడ్డు.

**సెక్యూరిటీల షెడ్యూల్ - 2** సూర్యాపేట జిల్లా మరియు సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో కృష్ణా నగర్ కాలనీలో గల బి.మాధారం రెవెన్యూ సర్వే నెం.257 లో వార్డు నెం.1లో, బ్లాక్ నెం.2లో 155.55 చ.గ.ల విస్తీర్ణం, ఇం.నెం.1-2-270/87/2/ఎం/3/1 (భాగం) గల నివాస గృహము యావత్తు. **సరిహద్దులు**: **ఉత్తరం**: వి.జ్యోతి స్థలం, **దక్షిణం**: గుండ సుధ స్థలం, **తూర్పు**: 18' రోడ్డు, **పడమర**: ఎం.కృష్ణా రెడ్డి స్థలం.

తేది : 16.07.2026
ప్రదేశము : హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

## 'నినాదం' కథనంతో కదిలిన యంత్రాంగం



**మోతే,జూలై 18(నినాదం):** నినాదం దినపత్రికలో ప్రచురితమైన 'పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న బొగ్గు బట్టీలు' కథనానికి అధికారులు స్పందించారు. మోతే మండలంలోని నామవరం, బూరకచర్ల గ్రామాల్లో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న అక్రమ బొగ్గు బట్టీలపై గ్రామపంచాయతీలు నోటీసులు జారీ చేశాయి. పర్యావరణ కాలుష్యం, ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలుగుతున్న నేపథ్యంలో మూడు రోజుల్లోగా బొగ్గు బట్టీలను తొలగించి నిర్వహణ నిలిపివేయాలని ఆదేశించారు గడువులోగా చర్యలు తీసుకోని పక్షంలో చట్టపరమైన చర్యలతో పాటు తొలగింపు ఖర్చును కూడా సంబంధిత వ్యక్తుల నుంచే వసూలు చేస్తామని అధికారులు హెచ్చరించారు.

## మరమ్మతుల్లో జాప్యం.. ఎండిపోతున్న పంటలు!



**కోదాడ,జూలై 18(నినాదం):** విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో అన్నదాత ఆందోళన చెందుతున్నాడు. కోదాడ, చింతలపాలెం మండలాల్లో కాలిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను రెండు, మూడు రోజులైనా మరమ్మతు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు బండ లక్ష్మీనారాయణ, కందుల వెంకట్‌రెడ్డి, రావూరి సైదాతో పాటు పలువురు రైతులు ట్రాన్స్‌ఫార్మర్లను కార్యాలయాలకు తరలించినప్పటికీ మరమ్మతుల్లో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. ఇటీవల నాట్లు వేసిన వరి పొలాలకు సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంటోందని వాపోయారు. వర్షాలు సరిగా కురవక విద్యుత్ మోటార్లపైనే ఆధారపడాల్సి వస్తోందని, ట్రాన్స్‌ఫార్మర్లు పనిచేయక సాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మతు చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-09
బ్రాంచ్ : శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616, 1, ప్రకాష్‌నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

(అనుబంధం-IV) **స్వాధీనతా ప్రకటన**
**రూల్ 8(1) చూడుము (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9 తో చదువబడుతూ సెక్షన్ 13(12) (3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు జారీచేసిన నోటీసు ప్రకారం దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారుల **రుణ ఖాతా నెం. 44462951** ప్రకారం **1.) బిస్మిల్లా ట్రేడర్స్** ఇంటి నం. 20-4-530, ఖిల్వత్, చార్మినార్, హైదరాబాద్-500002, తెలంగాణ **మరియు** ఇంటి నం. 9-4-29/74, 100 చదరపు గజాల విస్తీర్ణం, హకీమ్‌పేట్, హైదరాబాద్-500002), **2.) సబా ఫాతిమా** ఇంటి నం. 20-4-503, ఖిల్వత్, ఆనంద్ మహల్, చార్మినార్, హైదరాబాద్-500002, తెలంగాణ, **3.) అహ్మద్ నవాజ్** ఇంటి నం. 20-4-503, ఖిల్వత్, ఆనంద్ మహల్, చార్మినార్, హైదరాబాద్-500002, తెలంగాణ. వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **తేది: 15.04.2026 నాటికి రూ.47,00,355/- (రూపాయలు నలభై ఏడు లక్షల మూడు వందల యాభై ఐదు మాత్రమే)** లను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

కానీ దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రూల్ 8 మరియు 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలియజేయబడిన ఆస్తిని దిగువ సంతకందారు **16 జూలై, 2026 తేదీన స్వాధీనము** చేసుకోవడమైనదని దరఖాస్తుదారుకు/సహ-దరఖాస్తుదారులకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి దరఖాస్తుదారును/ సహ-దరఖాస్తుదారులను/ హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఒకవేళ జరిపినట్లయితే **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ.47,00,355, (రూపాయలు నలభై ఏడు లక్షల మూడు వందల యాభై ఐదు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ & ఛార్జీల క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 8 నిబంధనలను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతను పొందగలరని దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారులను కోరడమైనది.

**సెక్యూరిటీల షెడ్యూల్** : తెలంగాణ, హైదరాబాద్, టోలిచౌకీ హకీంపేట్ లోగల 100 చ.గ.లు లేదా 83.61 చ.మీ.ల. విస్తీర్ణం ఇంటి నం. 9-4-29/74 గల ఆస్తి యావత్తు. (పిటిఐఎన్ నం.1070913924) **సరిహద్దులు**: **ఉత్తరం**: పొరుగు వారి ఇల్లు, **దక్షిణం**: రోడ్డు. **తూర్పు**: పొరుగు వారి ఇల్లు, **పడమర**: పొరుగు వారి ఇల్లు.

తేది: 16.07.2026
ప్రదేశము: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

## హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్ - 09. బ్రాంచ్ : # శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం.1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ - 500016.

(అనుబంధం-IV) రూల్ 8(1) చూడండి
**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9తో చదువబడు సెక్షన్ 13(12)(3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **రుణ ఖాతా నెం.: 43951879** కి సంబంధించి దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారు: **1) తవక్కల్ చికెన్ సెంటర్,** ఇంటి నెం 2-3-699/సి/29/ఎ, లాల్ బాగ్ మెయిన్ రోడ్, అంబర్‌పేట్ సర్కిల్ 23, హైదరాబాద్-500013, తెలంగాణ **మరియు** : ఫ్లాట్ నెం.207 మరియు 2వ అంతస్తు, ప్రజయ్ అవెన్యూ ఫేజ్ 1, ఇంటి నెం 2-5-70, హైదరాబాద్-50013 **మరియు** : ఫ్లాట్ నెం. 205 మరియు 2వ అంతస్తు, ప్రజయ్ అవెన్యూ ఫేజ్ 1, ఇంటి నెం 2-5-70, హైదరాబాద్-50013. **2) మొహమ్మద్ సల్మాన్,** ఇంటి నెం 2-2-70/ఎఫ్205, తురబ్ నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్-500013, తెలంగాణ. **3) మొహమ్మద్ సలీం,** ఇంటి నెం.2-2-70/ఎఫ్205, తురబ్ నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్-500013, తెలంగాణ. **4) అస్మత్ ఎం,** ఇంటి నెం. 2-2-70/ఎఫ్205, తురబ్ నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్-500013, తెలంగాణ వారిని నోటీసులో తెలిపిన మొత్తం **15.04.2026** నాటికి **రూ.50,98,586.5 (రూపాయలు యాభై లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు వందల ఎనభై ఆరు మరియు పైసలు ఐదు మాత్రమే)** సదరు నోటీసు అందిన తేదీ నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని కోరడమైనది.

దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రూల్ 8 మరియు 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలియజేయబడిన ఆస్తిని దిగువ సంతకందారు **16 జూలై, 2026వ తేదీన స్వాధీనము** చేసుకోవడమైనదని దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఒకవేళ జరిపినట్లయితే **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ: 50,98,586.5 (రూపాయలు యాభై లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు వందల ఎనభై ఆరు మరియు పైసలు ఐదు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ & ఛార్జీల క్రింద వర్తించును.

సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 8 సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారుల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

**సెక్యూరిటీల షెడ్యూల్ - 1** : హైదరాబాద్, అంబర్‌పేట వద్ద గల ఆవరణ నెం.2-2-70 లో నిర్మించబడిన "ప్రజయ్ అవెన్యూ అపార్ట్‌మెంట్"గా పిలువబడే కాంప్లెక్స్‌లో 2198.06 చ.మీ.లలో 20.75 చ.గ.లు లేదా 17.34 చ.మీ.ల యుడిఎస్‌తో పాటు 142.5 చ.అ.ల విస్తీర్ణం గల స్టిల్ట్ ఫ్లోర్‌లో కారు పార్కింగ్ స్లాట్ నెం.8, 710.00 చ.అ.ల బిల్టప్ ఏరియా కలిగి ఉండి 2వ అంతస్తులో సపరేట్ మున్సిపల్ నెం.2-2-70/205 (పిటిఐఎన్ నెం.1090209512) గల ఫ్లాట్ నెం.205 యావత్తు. **ఫ్లాట్ సరిహద్దులు** : **ఉత్తరం**: ఫ్లాట్ నెం.207 మరియు ఖాళీ ప్రదేశం, **దక్షిణం**: ఖాళీ ప్రదేశం, **తూర్పు**: కారిడార్ మరియు ఖాళీ ప్రదేశం, **పడమర**: ఖాళీ ప్రదేశం. **కారు పార్కింగ్ స్లాట్ నెం.8 సరిహద్దులు** : **ఉత్తరం**: కారు పార్కింగ్ స్లాట్ నెం.9, **దక్షిణం**: కారు పార్కింగ్ స్లాట్ నెం.7, **తూర్పు**: స్కూటర్ పార్కింగ్, **పడమర**: డ్రైవ్ వే.

**సెక్యూరిటీల షెడ్యూల్ - 2** : హైదరాబాద్, అంబర్‌పేట వద్ద గల ఆవరణ నెం.2-2-70 లో నిర్మించబడిన "ప్రజయ్ అవెన్యూ అపార్ట్‌మెంట్"గా పిలువబడే కాంప్లెక్స్‌లో 2198.06 చ.మీ.లలో 15.50 చ.గ.లు లేదా 12.95 చ.మీ.ల యుడిఎస్‌తో పాటు 180 చ.అ.ల విస్తీర్ణం గల స్టిల్ట్ ఫ్లోర్‌లో కారు పార్కింగ్ స్లాట్ నెం.10, 520.00 చ.అ.ల బిల్టప్ ఏరియా కలిగి ఉండి 2వ అంతస్తులో సపరేట్ మున్సిపల్ నెం.2-2-70/207 (పిటిఐఎన్ నెం.1090209517) గల ఫ్లాట్ నెం.207 యావత్తు. **ఫ్లాట్ సరిహద్దులు** : **ఉత్తరం**: స్టెయిర్‌కేస్ మరియు ఖాళీ ప్రదేశం, **దక్షిణం**: ఫ్లాట్ నెం.205 మరియు ఖాళీ ప్రదేశం, **తూర్పు**: కారిడార్, **పడమర**: ఖాళీ ప్రదేశం. **కారు పార్కింగ్ స్లాట్ నెం.10 సరిహద్దులు** : **ఉత్తరం**: ఖాళీ ప్రదేశం, **దక్షిణం**: స్కూటర్ డ్రైవ్ వే & స్కూటర్ పార్కింగ్, **తూర్పు**: స్కూటర్ పార్కింగ్, **పడమర**: స్కూటర్ పార్కింగ్.

తేది : 16.07.2026
ప్రదేశము : హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola
Enter a better life
కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి,చెన్నై-600032, టి.ఎన్.

**డిమాండ్ నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధనల క్రింద నోటీసు**

చట్టం క్రింద మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. డిమాండ్ నోటీసు(లు) స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు విశ్వసనీయంగా భావిస్తున్నారు. అందువలన రూల్స్ ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు యొక్క సర్వీసును అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం | ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నంబర్(లు): **LAP1HBD000191480** 1. శ్రీ/శ్రీమతి గుండ రమేష్ యాదవ్ 2. శ్రీ/శ్రీమతి గుండ అరుణ యాదవ్ క్ర.సం. 1&2 కొరకు చిరునామా: ప్లాట్ నెం 266 సర్వే నెం 266 స్ట్రీట్ నెం 1, అల్కాపురి కాలనీ షాద్‌నగర్ ఫరూఖ్‌నగర్, సింధు డెంటల్ హాస్పిటల్ దగ్గర, మహబూబ్‌నగర్, తెలంగాణ - 509216 క్ర.సం. 1&2 కొరకు చిరునామా: ఇ.నెం. 7-111, 7-112 మరియు 7-113, బ్లాక్ నెం.7, జవహర్ నగర్, బడేపల్లి గ్రామం, జడ్చర్ల మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509301. | Rs. 20,00,000/- | 09.07.2026 09.07.2026 నాటికి రూ. 20,95,813/- (రూపాయలు ఇరవై లక్షల తొంభై ఐదు వేల ఎనిమిది వందల పదమూడు మాత్రమే) | జడ్చర్ల ఎస్ఆర్ఓ పరిధిలో డాక్యుమెంట్ నెం. 3811 ఆఫ్ 2025 ప్రకారం తెలంగాణ రాష్ట్రం, మహబూబ్‌నగర్, జడ్చర్ల మున్సిపాలిటీ & మండలంలో బడేపల్లి గ్రామం వద్ద గల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 1290.00 చ.అ.ల స్థలం కలిగి ఉండి 103.91 చ.గ.లు, 86.88 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణము గల అసెస్‌మెంట్ నెం. 1193002308, 1193002309, 1193002310, ఇ.నెం. 7-111 & 7-112, 7-113 గల గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 3' శేరి, ఎం. రాములు యొక్క ఓపెన్ ప్లాట్, పడమర: సిసి రోడ్డు, ఉత్తరం: 3' శేరి మరియు ఇమామ్ ఇల్లు, దక్షిణం: గుండ రమేష్ యాదవ్ యొక్క ఇల్లు. |
| 2 | రుణ ఖాతా నంబర్(లు): **HL22AON000187041** 1. శ్రీ/శ్రీమతి ఎండి జహింగీర్ 2. శ్రీ/శ్రీమతి ఎండి అన్వర్ 3. శ్రీ/శ్రీమతి మొహమ్మద్ యాకూబ్ బీ క్ర.సం. 1,2&3 కొరకు చిరునామా: ఇ.నెం. 7-68/ఎ, భరత్ నగర్, ఉప్పల్, మసీదు వెనుక వైపు, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ - 500039 క్ర.సం. 1,2&3 కొరకు చిరునామా: ప్లాట్ నెం. 358 లోని కొంత భాగం, సర్వే నెం. 9,10,11,16, 20 మరియు 21, దక్షిణ భాగం పడమర వైపు, మరియు ప్లాట్ నెం. 378 పడమర భాగం పడమర వైపుకు, శ్రీ వెంకటేశ్వర నగర్, చెంగిచెర్ల గ్రామం, మేడిపల్లి మండలం, మల్కాజిగిరి, తెలంగాణ 500051 | Rs. 40,00,000/- | 09.07.2026 09.07.2026 నాటికి రూ. 41,14,169/- (రూపాయలు నలభై ఒక్క లక్షల పద్నాలుగు వేల నూట అరవై తొమ్మిది మాత్రమే) | మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెంగిచర్ల గ్రామం వద్ద గల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్, 769.94 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి ఉండి సర్వే నెం.లు 9,10, 11, 16,20 మరియు 21లో మొత్తం 100 చ.గ.లు లేదా 83.6 చ.మీ.ల విస్తీర్ణము 66.5 చ.గ.ల విస్తీర్ణము, ప్లాట్ నెం. 378 పడమర భాగము యొక్క పార్ట్ (పడమర వైపు) మరియు 33.5 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 358 దక్షిణ భాగము యొక్క పార్ట్ (పడమర వైపు) పై గల సగం పూర్తి అయిన గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 358, వాయువ్య భాగము, దక్షిణం: 25' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 358 దక్షిణ భాగము యొక్క పార్ట్ (తూర్పు వైపు) ప్లాట్ నెం. 378 పడమర భాగము యొక్క పార్ట్ (ఈశాన్య వైపు) మరియు ప్లాట్ నెం. 378 పడమర భాగము యొక్క పార్ట్ (ఆగ్నేయం వైపు), పడమర: ప్లాట్ నెం. 356 మరియు 379. |
| 3 | రుణ ఖాతా నంబర్(లు): **HL25HBD000099370** 1. శ్రీ/శ్రీమతి భూక్య వెంకన్న 2. శ్రీ/శ్రీమతి భూక్య నీలాబాయి క్ర.సం. 1&2 కొరకు చిరునామా: ఇ.నెం. 143 దంతకుంట తండా, మరిపెడ వీరారాం, బస్ స్టాప్ దగ్గర, వరంగల్, తెలంగాణ - 506315 క్ర.సం. 1&2 కొరకు చిరునామా: ప్లాట్ నెం. 98 పార్ట్ ఎస్ఎ సర్వే నెం. 241, కుంట్లూరు గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రం -501505. | Rs. 25,00,000/- | 09.07.2026 09.07.2026 నాటికి రూ. 26,05,709/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఐదు వేల ఏడు వందల తొమ్మిది మాత్రమే) | ఎస్ఆర్ఓ హయత్‌నగర్ డాక్యుమెంట్ నెం. 7235 ఆఫ్ 2023 ప్రకారం పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలో కెవి రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలంలోని కుంట్లూరు గ్రామం వద్ద గల స్థలం, సర్వే నెం. 241లో 628.18 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి ఉండి (ఆర్‌సిసి రూఫ్‌తో) 100 చ.గ.లు, 83.61 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణము, ప్లాట్ నెం. 98 భాగముపై గల సగం పూర్తి అయిన గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 20' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 91, ఉత్తరం: ప్లాట్ నెం. 98 యొక్క భాగము, దక్షిణం: ప్లాట్ నెం. 99. |
| 4 | రుణ ఖాతా నంబర్(లు): **HL04MED000058832** 1. శ్రీ/శ్రీమతి బెస్త బాలరాజ్ 2. శ్రీ/శ్రీమతి బెస్త మంజుల క్ర.సం. 1&2 కొరకు చిరునామా: ఇ.నెం. 11-26, కుమ్మరి గైని, పప్పన్నపేట్, నల్ల పోచమ్మ టెంపుల్ దగ్గర, మెదక్, తెలంగాణ - 502303 క్ర.సం. 1, 2&3 కొరకు చిరునామా: ఇ.నెం. 1-15-50 (ఎల్ఐజి-1) ఎ పి హౌసింగ్ బోర్డ్ కాలనీ, తారక రామ నగర్ వార్డ్ నెం 1. బ్లాక్ నెం 15, మెదక్ టౌన్, హనుమాన్ టెంపుల్ దగ్గర, మెదక్-502110. | Rs. 20,00,000/- | 09.07.2026 09.07.2026 నాటికి రూ. 21,06,272/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల ఆరు వేల రెండు వందల డెబ్బై రెండు మాత్రమే) | సంగారెడ్డి వద్ద మెదక్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు మెదక్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, తెలంగాణలోని మెదక్ జిల్లా మరియు మెదక్ టౌన్, మండలంలో బ్లాక్ నెం. 15, వార్డు నెం. 1లో తారకరామనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఆం.ప్ర. వద్ద గల మొత్తం 1200.00 చ.అ.లు లేదా 133.33 చ.గ.లు 111.48 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణము, 995.00 చ.అ.లు, 110.55 చ.గ.లు సమానమైన, 92.43 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణము గల ఓపెన్ ఏరియా 205.00 చ.అ.లు 22.78 చ.గ.లకు సమానమైన 19.05 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణము గల బిల్టప్ ఏరియా ఆర్‌సిసి ఇల్లు సర్వే నెం. 148/1లో ఎల్‌పి నెం. 76/84 మున్సిపల్ నెం. 1-15-50 గల నెం. 25, ఎల్ఐజి1 (ఫేజ్-1) గల ఆర్‌సిసి గృహము యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: దక్షిణం: తూర్పు: పడమర: ఇ.నెం. 24/LIG-I ఇ.నెం. 26/LIG-I ఇ.నెం.40/LIG-I రోడ్డు. |

డిమాండ్ నోటీసు(ల)ను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీతలు గమనించవలెను. ఒకవేళ రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ అస్తు(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు మరియు చెల్లింపు వసూలు చేసుకుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందుకు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు/ లేదా సీలు** వేయుటకు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తు(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/ నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలో తీసుకోవచ్చును.

ప్రదేశం: మహబూబ్‌నగర్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, మెదక్, తెలంగాణ
తేది: 09.07.2026
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

# COSYN LIMITED

CIN:L72200TG1994PLC017415
ప్లాట్ నెం. 15, టిపి హౌస్, 3వ అంతస్తు, జైహింద్ ఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్, టిజి-500081, ఇండియా. ఫోన్ నెం : +91 733 066 6517 - 20 ఫ్యాక్స్: +91 (40) 4000 9888, ఇ-మెయిల్ ఐడి: comsec@cosyn.in. వెబ్: www.cosyn.in

**పోస్టల్ బ్యాలెట్ నోటీసు**

కంపెనీల చట్టం, 2013 ("చట్టం")లోని సెక్షన్ 110, కంపెనీల (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 ("రూల్స్") లోని రూల్ 20 మరియు రూల్ 22తో చదువబడుతూ మరియు చట్టం మరియు నియమాలలోని ఇతర వర్తించే నిబంధనలు, ఏవైనా ఉంటే, మరియు SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("లిస్టింగ్ రెగ్యులేషన్స్")లోని రెగ్యులేషన్ 44 మరియు వర్తించే సెక్రటేరియల్ ప్రమాణాలు మరియు ఇతర వర్తించే చట్టాలు మరియు నిబంధనల ప్రకారం కోసిన్ లిమిటెడ్ ("కంపెనీ") వాటాదారులు పోస్టల్ బ్యాలెట్/ ఇ-ఓటింగ్ ("ఇ-ఓటింగ్") ద్వారా క్రింద పేర్కొన్న తీర్మానాన్ని ఆమోదించాలని ప్రతిపాదించినట్లు ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఈ క్రింది విషయం కోసం కోసిన్ లిమిటెడ్ ("కంపెనీ") సభ్యుల ఆమోదాన్ని పోస్టల్ బ్యాలెట్ ద్వారా కోరడం జరుగుతోంది.

| క్ర.సం. | తీర్మాన రకం | తీర్మానం |
|---|---|---|
| 1. | ప్రత్యేకం | Ms. మాధురి ముద్దన (DIN: 01761420) గారిని మూడు సంవత్సరాల కాలానికి నాన్-ఎగ్జిక్యూటివ్ స్వతంత్ర డైరెక్టర్‌గా నియమించడం. |

కటాఫ్ తేదీ అనగా 17 జూలై, 2026 శుక్రవారం నాటికి ఉన్న వాటాదారులకు, వివరణాత్మక ప్రకటన మరియు పోస్టల్ బ్యాలెట్ ఫారంతో కూడిన పోస్టల్ బ్యాలెట్ నోటీసు బట్వాడాను ఎలక్ట్రానిక్ రూపంలో (ఇ-మెయిల్ చిరునామాలు నమోదైన వాటాదారులందరికీ) పంపే ప్రక్రియ 18 జూలై, 2026 శనివారం నాటికి పూర్తయింది.
ఈ పోస్టల్ బ్యాలెట్ నోటీసు కంపెనీ వెబ్‌సైట్: www.cosyn.in, స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా BSE లిమిటెడ్ www.bseindia.com మరియు CDSL వెబ్‌సైట్ www.evotingindia.com లలో అందుబాటులో ఉంటుంది.
కంపెనీ తన సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని అందించడానికి CDSL సేవలను వినియోగించుకుంది. ఓటింగ్ 24 జూలై, 2026 శుక్రవారం ఉదయం 9:00 గంటలకు (IST) ప్రారంభమై, 22 ఆగస్టు, 2026 శనివారం సాయంత్రం 5:00 గంటలకు (IST) ముగుస్తుంది మరియు ఆ తర్వాత ఓటింగ్‌కు అనుమతి ఉండదు. సభ్యుల ఓటింగ్ హక్కులు, కట్-ఆఫ్ తేదీ నాటికి కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో వారు కలిగి ఉన్న షేర్ల నిష్పత్తిలో ఉంటాయి. ఇ-ఓటింగ్ కొరకు వివరణాత్మక సూచనలు/విధానం నోటీసులో అందించబడింది.
డిపాజిటరీ పార్టిసిపెంట్లతో తమ ఇ-మెయిల్ ఐడిని నమోదు చేసుకోని సభ్యులు, ఎలక్ట్రానిక్ రూపంలో ఉన్న షేర్ల కొరకు తమ డిపాజిటరీ పార్టిసిపెంట్లతో తమ ఇ-మెయిల్ ఐడిని నమోదు చేసుకోవలసిందిగా కోరడమైనది మరియు భౌతిక రూపంలో ఉన్న షేర్లకు సంబంధించి కంపెనీ నుండి నోటీసులు, లేఖలు మొదలైన అన్ని సమాచారాలను ఎలక్ట్రానిక్ పద్ధతిలో స్వీకరించడానికి, తమ చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ ఐడితో కూడిన అభ్యర్థనను మా RTA అయిన xlfield@gmail.com లేదా comsec@cosyn.in కు సమర్పించవలసిందిగా కోరడమైనది.
ఇ-ఓటింగ్‌కు సంబంధించిన వివరాల కొరకు పోస్టల్ బ్యాలెట్ నోటీసును చూడండి. CDSL ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా ఇ-ఓటింగ్‌కు సంబంధించి మీకు ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే, మీరు helpdesk.evoting@cdslindia.com కు ఇ-మెయిల్ పంపవచ్చు లేదా టోల్ ఫ్రీ నెం. 1800 21 09911 లో సంప్రదించవచ్చు.
ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటు వేసే సౌకర్యానికి సంబంధించిన అన్ని ఫిర్యాదులను సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, ఎ వింగ్, 25వ అంతస్తు, మారథాన్ ఫ్యూచరెక్స్, మఫత్‌లాల్ మిల్ కాంపౌండ్స్, ఎన్ ఎం జోషి మార్గ్, లోయర్ పరేల్ (ఈస్ట్), ముంబయి - 400013 చిరునామాకు పంపవచ్చు లేదా helpdesk.evoting@cdslindia.com కు ఇ-మెయిల్ పంపవచ్చు లేదా టోల్ ఫ్రీ నెం. 1800 21 09911 లో సంప్రదించవచ్చు.
పోస్టల్ బ్యాలెట్ ఫలితం 2026 ఆగస్టు 25వ తేదీన లేదా అంతకంటే ముందు ప్రకటించబడుతుంది. స్క్రూటినైజర్ నివేదికతో పాటు సదరు ఫలితాలు BSEకి తెలియజేయబడతాయి మరియు కంపెనీ వెబ్‌సైట్ www.cosyn.in లో అప్‌లోడ్ చేయబడతాయి.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఆదేశానుసారం
సం/- రవి విష్ణు
మేనేజింగ్ డైరెక్టర్
తేది: 18.07.2026
ప్రదేశము: హైదరాబాద్

## హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-09
బ్రాంచ్ : శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616, 1, ప్రకాష్‌నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

(అనుబంధం-IV) **స్వాధీనతా ప్రకటన**
**రూల్ 8(1) చూడుము (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9 తో చదువబడుతూ సెక్షన్ 13(12) (3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు జారీచేసిన నోటీసు ప్రకారం దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారుల **రుణ ఖాతా నెం. 27995290** ప్రకారం **1.) మెస్సర్స్ ఫ్రెష్ చికెన్ మార్కెట్,** ఇంటి నం.2-3-655/సి/11/3, దుర్గా నగర్, అంబర్‌పేట్, మూసారాంబాగ్, హైదరాబాద్-500036, తెలంగాణ **మరియు** ఇంటి నం. 11-8-37 (పాత ఇంటి నం. 11-18-192), పి.నం. 531, సరూర్‌నగర్ గ్రామం మరియు మండలం, ఎల్.బి. నగర్ మున్సిపాలిటీ, హైదరాబాద్-500035, **2.) సానం అనిత** ఇంటి నం. 11-18-192, భగత్ సింగ్ నగర్, సరూర్‌నగర్, ఎల్.బి. నగర్, హైదరాబాద్ 500035, తెలంగాణ, **3.) సానిం మహేష్,** ఇంటి నం. 2-3-655/సి/11/3, దుర్గా నగర్, అంబర్‌పేట్, మూసారాంబాగ్, హైదరాబాద్ 500036, తెలంగాణ వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **తేది: 15.04.2026 నాటికి రూ.24,18,839.1/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల పద్దెనిమిది వేల ఎనిమిది వందల ముప్పై తొమ్మిది మరియు పైసలు ఒక్కటి మాత్రమే)** లను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.


కానీ దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రూల్ 8 మరియు 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలియజేయబడిన ఆస్తిని దిగువ సంతకందారు **16 జూలై, 2026 తేదీన స్వాధీనము** చేసుకోవడమైనదని దరఖాస్తుదారుకు/సహ-దరఖాస్తుదారులకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి దరఖాస్తుదారును/ సహ-దరఖాస్తుదారులను/ హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఒకవేళ జరిపినట్లయితే **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ.24,18,839.1/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల పద్దెనిమిది వేల ఎనిమిది వందల ముప్పై తొమ్మిది మరియు పైసలు ఒక్కటి మాత్రమే)** మరియు దానిపై వడ్డీ & ఛార్జీల క్రింద వర్తించును.
సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 8 నిబంధనలను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారులను కోరడమైనది.

**సెక్యూరిటీల షెడ్యూల్** : రంగారెడ్డి జిల్లా ఎల్.బి.నగర్ మున్సిపాలిటీ (జిహెచ్ఎంసి ఎల్.బి.నగర్ సర్కిల్ క్రింద) సరూర్‌నగర్ గ్రామం మరియు రెవెన్యూ మండలం లోగల 87 చ.గ.లు లేదా72.74 చ.మీ.ల. విస్తీర్ణం ప్లాట్ నం. 531 యావత్తు. **సరిహద్దులు**: **ఉత్తరం**: పొరుగు వారి ఇల్లు, **దక్షిణం**: ఈశ్వరమ్మ ఇల్లు, **తూర్పు**: పొరుగు వారి ఇల్లు, **పడమర**: రోడ్డు.


తేది: 16.07.2026
ప్రదేశము: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

## విద్యుత్ కార్యాలయమా.. బురద మడుగా?



**కోదాడ,జూలై 18 (నినాదం):** కోదాడ పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణ స్వల్ప వర్షానికే నీటితో నిండి బురదమయంగా మారుతోంది. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మతుల కోసం ట్రాక్టర్లు, ఆటోలు, ఇతర వాహనాల్లో తీసుకొచ్చే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బురదలోనే ట్రాన్స్‌ఫార్మర్లను దించి మోసుకెళ్లాల్సి వస్తోందని, జారి పడే ప్రమాదం కూడా ఉందని రైతులు వాపోతున్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు కూడా ఇబ్బందులు తప్పడం లేదని పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి ఆవరణలో నీరు నిల్వకుండా డ్రైనేజీ ఏర్పాట్లు చేసి రైతుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సుతో విద్యార్థుల్లో చైతన్యం



**కోదాడ,జూలై 18 (నినాదం):** అనంతగిరి మండలంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో కోదాడ మండల లీగల్ సర్వీసెస్ సెల్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్, వివిధ చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఉమర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చట్టాలపై సమగ్ర అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ హక్కులతో పాటు విధులు, బాధ్యతలను తెలుసుకుని చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. ర్యాగింగ్, సైబర్ నేరాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు లక్ష్మీనరసింహారావు, ఏపీపీ లింగారెడ్డి, లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బహదూర్‌గూడలో భూసేకరణ చిచ్చు





**రణరంగంగా మారిన శంషాబాద్..**
**పోలీసులపై కారంపొడి, రాళ్లదాడి!**

**రాజేంద్రనగర్,జూలై 18 (నినాదం):** శంషాబాద్ మండలం బహదూర్‌గూడ గ్రామంలో ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. దాదాపు 650 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకునేందుకు అధికారులు రంగంలోకి దిగడంతో గ్రామస్తులు, రైతులు ఉగ్రరూపం దాల్చారు. ఈ క్రమంలో పోలీసులకు, రైతులకు మధ్య జరిగిన ఘర్షణలతో బహదూర్‌గూడ రణరంగంగా మారింది. ప్రతిపక్ష నేతల అరెస్టులు, పోలీసులపై దాడులతో పరిస్థితి అత్యంత ఉద్రిక్తంగా మారింది.

**పోలీసులపై కారంపొడి, రాళ్లతో దాడి.. డీసీపీకి గాయాలు**

భూములను వదులుకునేందుకు నిరాకరిస్తూ రైతులు, మహిళలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అధికారులు బలవంతంగా భూసేకరణకు యత్నించడంతో ఆగ్రహించిన గ్రామస్తులు పోలీసులపైకి రాళ్లు, కుర్చీలు విసిరారు. ఈ క్రమంలో కొందరు నిరసనకారులు పోలీసుల కళ్లల్లో కారంపొడి చల్లడంతో పరిస్థితి అదుపు తప్పింది. ఈ ఘటనలో శంషాబాద్ డీసీపీ యోగేష్ గౌతమ్‌తో పాటు పలువురు సిబ్బంది, ఓ మహిళా పోలీసు తీవ్రంగా గాయపడ్డారు.

**ప్రతిపక్ష నేతల అరెస్టులు.. స్టేషన్లకు తరలింపు**


బాధిత రైతులకు మద్దతుగా నిలిచేందుకు వచ్చిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అడ్డుకుని అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి బహదూర్‌గూడకు బయలుదేరిన కార్తీక్ రెడ్డిని పోలీసులు మార్గమధ్యంలోనే నిలిపివేసి, అరెస్ట్ చేసి నందిగామ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్‌కు ముందు ఆయన మాట్లాడుతూ.. "రైతులకు న్యాయం చేయకుండా ప్రజాస్వామ్య విరుద్ధంగా ప్రభుత్వం బలవంతపు భూసేకరణ చేస్తోంది. తగిన పరిహారం, పునరావాసంపై స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాతే ముందుకు వెళ్లాలి" అని డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి రైతుల పక్షాన నిలిచిన శ్రీనివాస్‌రెడ్డిని సైతం పోలీసులు అదుపులోకి తీసుకుని కొంగరకలాన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రైతులకు మద్దతుగా తరలివచ్చిన పలువురు బీ ఆర్ ఎస్, బీజేపీ నాయకులను కూడా పోలీసులు అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు.

**భారీ బందోబస్తు.. హైటెన్షన్**

ప్రస్తుతం బహదూర్‌గూడ గ్రామంలో భారీ సంఖ్యలో పోలీస్ బలగాలు, రెవెన్యూ అధికారులు మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉన్నతాధికారులు ఉద్రిక్త పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గ్రామంలో ఎటు చూసినా పోలీస్ పహారా కొనసాగుతుండటంతో స్థానికంగా భయానక వాతావరణం నెలకొంది.

## సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు ముందుండాలి

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**



**నల్లగొండ (ప్రతినిధి, జూలై 18 (నినాదం)):** ప్రజా సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఆయన ఉదయాదిత్య భవన్‌లో రెవెన్యూ అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు. వర్షాకాల పరిస్థితుల దృష్ట్యా ఆయా మండలాల వారీగా తాగునీరు, వ్యవసాయం, తదితర అంశాలపై మండల స్థాయి అధికారులు విపత్తు నిర్వహణ కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలని చెప్పారు. ప్రజలు, పశువులకు, ప్రభుత్వ సంస్థలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని, అవసరమైతే తాగునీటి సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. సమస్య పరిష్కారంలో ఎప్పటికప్పుడు స్థానిక ప్రజలు, మీడియా ప్రజాప్రతినిధులతో చర్చిస్తూ వివక్షత లేకుండా ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని చెప్పారు. ఎక్కువగా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, అధికారులు ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ రాష్ట్ర శాఖ డిప్యూటీ డైరెక్టర్ వంద సాయిమ్యా, ఆర్డీవోలు వై. అశోక్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ దేవరాజ్, తదితరులు హాజరయ్యారు.

# ప్రజలకు నాణ్యమైన, బాధ్యతాయుతమైన పోలీసు సేవలు అందించాలి

## జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




**కామారెడ్డి ప్రతినిధి, జూలై 18(నినాదం)**

ప్రజలకు నాణ్యమైన, బాధ్యతాయుతమైన పోలీసు సేవలు అందించాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. నూతనంగా బిక్కనూర్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా ఎస్. అనిల్, రాజంపేట పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా డి. ఆంజనేయులు, మాచారెడ్డి పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా కె. విజయ్, బీబీపేట పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా నవీన్ చంద్ర, బాన్సువాడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా శిరీష బాధ్యతలు స్వీకరించిన అనంతరం శనివారం జిల్లా ఎస్పీని వారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన బాధ్యతలు స్వీకరించిన అధికారులను అభినందిస్తూ, పోలీసు ఉద్యోగం ప్రజలకు సేవ చేయడానికి లభించిన గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ప్రతి పోలీసు అధికారి ప్రజలకు బాధ్యతాయుతమైన, పారదర్శకమైన, నాణ్యమైన పోలీసు సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేయాలని సూచించారు. అదే సమయంలో నేరాల నియంత్రణలో రాజీ పడకుండా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని ఆదేశించారు. క్రమశిక్షణ, నిజాయితీ, అంకిత భావం, పారదర్శకతతో విధులు నిర్వర్తిస్తూ పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని, ప్రజా భద్రతను అత్యున్నత ప్రాధాన్యంగా భావించి ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన అధికారులు తమపై ఉంచిన నమ్మకానికి జిల్లా ఎస్పీతో పాటు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు, శాంతిభద్రతల పరిరక్షణకు పూర్తి అంకితభావంతో పనిచేస్తామన్నారు.






## ఖమ్మం మమతా మెడికల్ కాలేజీలో స్తంభద్రి ఐకాన్ 2026 ప్రారంచేసిన మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం జులై 18(నినాదం ):**

తెలంగాణ స్టేట్ 11వ ఆఫ్తాంల్మాలజికల్ కాన్ఫరెన్స్ జ్యోతిప్రజవల్ చేసి వర్క్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అజయ్ కుమార్ గారు మాట్లాడుతూ సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం అన్ని దానాల కన్నా నేత్రదానం మిన్న దేశం లో అనేక హాస్పిటల్స్ ఉన్న ఈ సమస్య తో ఎంతో మది బాధపడుతున్న మన ఖమ్మం లో కాన్ఫరెన్స్ పెట్టటం సంతోషంగా ఉంది అని తెలిపారు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా మాజీ ఐఏఎస్ జయ ప్రకాష్ నారాయణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మమత మెడికల్ కాలేజీ డైరెక్టర్ డా.పువ్వాడ నరేన్ డా.విజయ్ కుమార్ డా.ప్రవీణ్ కృష్ణ డా.కె.బి.నందకిషోర్ డా.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు




## మద్యం తాగేందుకు అనుమతిచ్చిన హోటల్ పై కేసు నమోదు

**కామారెడ్డి ప్రతినిధి, జూలై 18(నినాదం)**

కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ముకుంద రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి మున్సిపాలిటీలోని హోటళ్లపై అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న సమాచారం మేరకు శనివారం దాడులు నిర్వహించారు. డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ ఎదురుగా గల లక్ష్మీ మెస్ లో అనుమతి లేకుండా మద్యం తాగిపిస్తూ మెస్ నడుపుతున్నటువంటి వ్యక్తి లింబయోల దిలీప్ రెడ్డి పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీ ఐ. సంపత్ తెలిపారు. కామారెడ్డి మున్సిపాలిటీ లోని హోటల్లో, మెస్ లలో, దాబాల యందు అనుమతి లేకుండా మద్యం విక్రయాలు జరిగినా మద్యం సేవించుటకు అనుమతించిన కేసులు నమోదు చేయబడతాయి అని హెచ్చరించారు. ఎటువంటి సమాచారం ఉన్న తెలియజేయాలని ఎక్సైజ్ సిఐ కోరారు. ఈ దాడులలో ఎస్సై విక్రంకుమార్, హెడ్ కానిస్టేబుల్ ఫరీద్ మరియు కానిస్టేబుల్స్ రాజు, దినేష్ లు పాల్గొన్నారు.

## వైరా ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలి

### బి ఆర్ ఎస్ డిమాండ్.. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఆందోళన తప్పదు

**వైరా, జూలై 18( నినాదం)**



వైరా ప్రాజెక్ట్ఆ యకట్టు వరి రైతులకు సకాలంలో సాగునీరు అందించాలని, ఆయకట్టు పరిధిలోని అధిక శాతం రైతులు వరి పంటకే ప్రాధాన్యత ఇస్తారని, నారు ముళ్ళు ఎండిపోకుండా సాగు నీరు అందించాలని, లేని పక్షంలో బి ఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావ్, బాణాల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ పరిధిలో సుమారు 17 500 హెక్టార్ల సాగు భూమిలో రైతులు వరి పంటకే ప్రాధాన్యత ఇస్తారని, వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ వరి సాగుకు సాగునీరు అందిస్తామని సాగునీటిని విడుదల చేసినప్పటికీ అధికారులు సాగునీరు అందించలేమని ఆరుతడి పంటలు వేసుకోవాలని గ్రామాల్లో గ్రామసభల ద్వారా తెలపటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. గోదావరి జలాల ద్వారా వైరా రిజర్వాయర్ ను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేసిన తర్వాత ఎల్ ని నో ప్రభావం వలన ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించడం బాధాకరమన్నారు. ఎల్ ని నో ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా ఉన్నప్పటికీ వైరా రిజర్వాయర్ నీటిమట్టం ప్రస్తుతం 15.5 అడుగులు ఉందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ శాసనసభ్యులు బానోతు మదన్లాల్ 12 అడుగుల నీటిమట్టం ఉన్న పరిస్థితులలో కూడా ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించారని గుర్తు చేశారు. ప్రస్తుత అధికారులు సాగునీరు మరియు వరి సాగుకు నీరు అందించలేమని ఆరుతడి పంటలను పండించడానికి సిద్ధం కావాలని కోరటం ఈ ప్రాంత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు.తక్షణమే వరి పంటకు సాగు నీరు అందించి, వైరా ఆయకట్టు పరిధిలోని రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆంధ్ర రాష్ట్రం పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను తీసుకువెళ్లి పంటలను సాగు చేస్తుంటే వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు వచ్చినప్పటికీ సాగునీరు అందించలేమని చెప్పటం హాస్యాస్పదమని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు మాదినేని సునీత ప్రసాద్, చిలకా చిన్న కోటయ్య, దొంతబోయిన వెంకటేశ్వర్లు, పాసంగుల పాటి శివ, నూకల ప్రసాద్ రావు,కొల్లా రాంబాబు,మిట్టపల్లి కిరణ్, వజనే పల్లి చక్రవర్తి, కారుకొండ బోస్, వేముల శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదల చికిత్సకు ఎల్వోసి

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 18 (నినాదం):**



నియోజకవర్గంలోని అవసరమైన వారికి నిమ్స్ లో చికిత్స పొందేందుకు ఎల్వోసీ అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని కార్యాలయంలో శనివారం ఎల్వోసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఎల్ఓసి ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. నగరంలోని గాజుల పేటకు చెందిన తోక శ్రావణ్ కుమార్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారన్నారు. దీంతో నిమ్స్ లో చికిత్స కోసం రూ.5 లక్షల ఎల్వోసీ వారి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. పార్టీలకతీతంగా పేదల ప్రాణాలను కాపాడటమే తన లక్ష్యమన్నారు. అలాగే హైదరాబాదులోని బీబీనగర్ ఎయిమ్స్ లో అత్యాధునిక సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అత్యవసర శస్త్రసికిత్సలు అవసరమైన వారు ఎయిమ్స్ కి వెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం వేయి కోట్లతో నిర్మించి, పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చారని చెప్పారు. కావున నియోజకవర్గ ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు మల్కాయి మహేందర్, నాగోల్ల లక్ష్మీనారాయణ, పసునూరి రాము, ప్రసూన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## ఇటిక్యాల పీహెచ్‌సీకి వర్టికల్ ఆటోక్లేవ్ స్టీమ్ స్టెరిలైజర్ వితరణ

**గద్వాల ప్రతినిధి జూలై 18 (నినాదం)**

జయశ్రీ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ డైరెక్టర్ శ్రీ మందా శ్రీనాథ్ సమన్వయంతో దివంగత మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మందా జగన్నాథ్ స్మారకార్థం ఇటిక్యాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)కు వర్టికల్ ఆటోక్లేవ్ స్టీమ్ స్టెరిలైజర్ ఉపకరణాన్ని శనివారం అందజేశారు.ఈ కార్యక్రమానికి గద్వాల జిల్లా డీఎంహెచ్‌ఓ డాక్టర్ జె. సంధ్యా కిరణ్మయి ముఖ్య అతిథిగా హాజరై ఉపకరణాన్ని ప్రారంభించారు. అనంతరం జయశ్రీ మెమోరియల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఆమె అభినందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ డైరెక్టర్ మందా శ్రీనాథ్ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఉపకరణాన్ని పీహెచ్‌సీకి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు, వైద్య సిబ్బంది, ట్రస్ట్ ప్రతినిధులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## విలేకరులపై దాడి దారుణం.. ప్రజాస్వామ్యంపై దాడే..!

**నారాయణపేట ప్రతినిధి, జులై 18, (నినాదం):**

మక్తల్ నియోజక వర్గం లోని కృష్ణా నది పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణాను వార్తా సేకరణ కోసం కవర్ చేయడానికి వెళ్లిన నమస్తే తెలంగాణ మాగనూరు విలేకరి రాముతో పాటు ఫోటోగ్రాఫర్ తహెర్‌పై జరిగిన దాడి అత్యంత దుర్మార్గమైన చర్య... వార్తా సేకరణలో ఉన్న పాత్రికేయులపై భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలపై దాడి చేసినట్లేనని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143)ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు వారధినవీన్‌కుమార్, జిల్లా అధ్యక్షులు కలాల్ ఆనంద్‌కుమార్ గౌడ్, టెంజు జిల్లా అధ్యక్షులు అవుటి రాజేశేఖర్‌లు ప్రకటించారు. శనివారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ప్రజా సమస్యలు, అక్రమాలను వెలుగులోకి తీసుకురావడం మీడియా బాధ్యత. తమ విధులు నిర్వహిస్తున్న పాత్రికేయులను అడ్డుకోవడం, బెదిరించడం, దాడి చేయడం ఏ పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదన్నారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి, దాడికి పాల్పడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలి. అలాగే పాత్రికేయుల భద్రతకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# శ్రీ రాగా స్కూల్ అక్రమాలపై విచారణ జరపాలి

**పాఠశాలలో విద్యార్థులు మత్తు పదార్థాలు వాడకంపై చర్యలు తీసుకోవాలి**

**మూడేండ్లుగా షిఫ్టింగ్ పర్మీషన్ లేకున్నా అధికారుల మౌనంపై ఆగ్రహం**

**అక్రమ పాఠ్యపుస్తకాల విక్రయాలు, హాస్టల్ నిర్వహణపై ఎంక్వైరీ చేయాలి.. పిడిఎస్‌యూ నాయకుల డిమాండ్**

**జిల్లా విద్యాశాఖ ఏడీ శంభు ప్రసాద్‌కు వినతిపత్రం అందజేత**

**కొత్తగూడెం, జూలై 18(నినాదం):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని శ్రీ రాగా పాఠశాలలో జరుగుతున్న విద్యాశాఖ నిబంధనల ఉల్లంఘనలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యూ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ (ఏడీ) శంభు ప్రసాద్‌ను కలిసి ఈ మేరకు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. చట్టాలు, నిబంధనలు కేవలం సామాన్య ప్రజలకేనా, ప్రైవేట్ విద్యా వ్యాపార సంస్థలకు వర్తించవా అని ప్రభుత్వం సమాధానం చెప్పాలని వారు నిలదీశారు. గత మూడు సంవత్సరాలుగా చట్టబద్ధమైన షిఫ్టింగ్ అనుమతి లేకుండానే పాఠశాల కొనసాగుతోందని, దీనిపై అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస అవసరమైన రిజిస్టర్డ్ లీజ్ డీడ్ కూడా లేకుండా, షిఫ్టింగ్ దరఖాస్తు ప్రాసెసింగ్‌లో ఉందని అధికారులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

**నిబంధనల ఉల్లంఘన - విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం**

విద్య అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దాన్ని కొందరు ప్రైవేట్ యాజమాన్యాలు లాభాల కోసం వ్యాపారంగా మార్చి, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు బి. వీరభద్రం, పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి దుర్గం ప్రణయ్ ఆరోపించారు. పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు లేకపోవడం, నిబంధనలకు విరుద్ధంగా భారీగా ఫీజులు వసూలు చేయడం, విద్యార్థుల భద్రతను విస్మరించడంపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలన్నారు. వీటితో పాటు పాఠశాల ప్రాంగణంలోనే అక్రమంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల అమ్మకాలు సాగిస్తున్నారని, ఎలాంటి అనుమతులు లేకుండా హాస్టల్ నిర్వహిస్తున్నారని దుయ్యబట్టారు.

**మత్తు పదార్థాల కలకలం - పారదర్శక విచారణకు డిమాండ్**

పాఠశాలలో కొంతమంది విద్యార్థులు మత్తు పదార్థాల ప్రభావానికి గురవుతున్నారనే వార్తలు రావడం అత్యంత ఆందోళనకరమని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ అంశంపై విద్యాశాఖతో పాటు సంబంధిత ఇతర శాఖలతో కలిసి నిష్పాక్షిక విచారణ జరిపించి వాస్తవాలను వెలికితీయాలని కోరారు. పాఠశాల గుర్తింపు, షిఫ్టింగ్ అనుమతులు, ఉపాధ్యాయుల అర్హతలు, భద్రతా ప్రమాణాలపై పారదర్శక విచారణ జరిపి ఆ నివేదికను ప్రజల ముందు ఉంచాలన్నారు. విచారణలో అక్రమాలు నిజమని తేలితే యాజమాన్యంపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో విద్యార్థుల చదువు నష్టపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అరుణ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

### గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల ప్రతినిధి జూలై 18 (నినాదం)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, బ్యూటీ పార్లర్ వంటి కోర్సులకు మరింత కాలం శిక్షణ అందించి మహిళలకు పూర్తి నైపుణ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల కోసం పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి మాట్లాడుతూ, మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, ఎల్‌డీఎం బ్యాంక్ అధికారులు,ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అటవీ భూమి పరిరక్షణకు చర్యలు

**కొత్తగూడెం జూలై 18 (నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు రేంజ్‌లోని మనుబోతులపాడు సెక్షన్, రెగ్యులగండి–ఏ బీట్ పరిధిలో ప్రభుత్వ రిజర్వు అటవీ భూమిలో చేపట్టిన మొక్కల పెంపకం పనులకు ఆటంకం కలిగించడంతో పాటు అటవీ సిబ్బందిపై దాడి జరిగిన ఘటనపై అటవీ శాఖ స్పందించింది. ప్రభుత్వ అటవీ భూమిని రక్షించడం, మొక్కల పెంపకం పనులు చేపట్టడం తమ చట్టబద్ధమైన బాధ్యత అని స్పష్టం చేసింది. 20 హెక్టార్ల విస్తీర్ణంలో కాంపా–ఎన్‌పీవీ పథకం కింద పనులు చేపట్టగా, స్థానికులకు ముందుగానే సమాచారం ఇచ్చి సరిహద్దులు గుర్తించినట్లు తెలిపింది. అనంతరం పనులకు ఆటంకం కలగడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు అటవీ నేర నివేదిక నమోదు చేసినట్లు వెల్లడించింది. జూలై 17న విధులు నిర్వహిస్తున్న అటవీ సిబ్బందిపై కొందరు దాడి చేయడంతో ఆత్మరక్షణ కోసమే స్పందించాల్సి వచ్చిందని పేర్కొంది. ఘటనపై పోలీసు దర్యాప్తుకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని, ఫోటోలు, వీడియోలు, ఇతర ఆధారాలను సమర్పిస్తామని జిల్లా అటవీ అధికారి తెలిపారు. ఈ ఘటనను రెండు వర్గాల మధ్య వివాదంగా కాకుండా ప్రభుత్వ అటవీ భూమి పరిరక్షణకు సంబంధించిన అంశంగా చూడాలని అటవీ శాఖ కోరింది.

# భిక్నూర్ పోలీసుల చాకచక్యంతో ఇంటి దొంగతనం కేసు ఛేదన – మహిళ అరెస్ట్


**రెండు రోజుల్లోనే కేసు ఛేదించి చోరీకి గురైన బంగారు,వెండి ఆభరణాల పూర్తి స్వాధీనం**

**దర్యాప్తును తప్పుదారి పట్టించేందుకు "దృశ్యం" సినిమా తరహాలో ప్రయత్నించిన నిందితురాలు**

**సీసీ కెమెరా ఆధారాలు,సాంకేతిక పరిజ్ఞానం,శాస్త్రీయ దర్యాప్తుతో నిందితురాలి అరెస్ట్**

**కేసును సమర్థవంతంగా ఛేదించిన పోలీసు బృందాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర**

**కేసు వివరాలు వెల్లడించిన కామారెడ్డి డి.ఎస్.పి మధుసూదన్**





**కామారెడ్డి రూరల్ జూలై 18 (నినాదం)**

ఫిర్యాదుదారుడు దొడ్ల స్వామి,తండ్రి నర్సయ్య,జంగంపల్లి గ్రామం,బిక్నూర్ మండలం నివాసి.తేదీ 16.07.2026 న ఫిర్యాదుదారుడు వ్యవసాయ పనుల నిమిత్తం బయటకు వెళ్లగా,ఫిర్యాదుదారుడి భార్య విజయ ఇంట్లోని బీరువాలో సుమారు 6 తులాల బంగారు ఆభరణాలు,60 తులాల వెండి ఆభరణాలు మరియు కొంత నగదు భద్రపరిచి ఇంటికి తాళం వేసి వెళ్లింది.సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా ఇంటి బయట తాళం యథావిధిగా ఉండగా,లోపలి గదులు మరియు బీరువా తాళాలు తెరిచి ఉండి,అందులో భద్రపరిచిన బంగారు,వెండి ఆభరణాలు మరియు నగదు కనిపించలేదు.ఈ ఘటనపై ఫిర్యాదుదారుడు భిక్నూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,ఆదేశాల మేరకు,కామారెడ్డి డీఎస్పీ ఎస్.మధుసూదన్ పర్యవేక్షణలో,భిక్నూర్ సీఐ జె.నరేష్ నేతృత్వంలో రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు.దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరా దృశ్యాలు,సాంకేతిక పరిజ్ఞానం,శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులు,క్షుణ్ణమైన విచారణ ఆధారంగా జంగంపల్లి గ్రామానికి చెందిన దొడ్లె లత, భర్త నాగరాజు,వయస్సు 27 సంవత్సరాలు ఈ నేరానికి పాల్పడినట్లు నిర్ధారించారు.దర్యాప్తును తప్పుదారి పట్టించే ఉద్దేశంతో నిందితురాలు సంఘటన జరిగిన రోజు తాను కామారెడ్డిలో షాపింగ్‌కు వెళ్లినట్లు బస్సు టికెట్లు, షాపింగ్ బిల్లులు చూపిస్తూ "దృశ్యం" సినిమాలో నేరాన్ని కప్పిపుచ్చేందుకు అలిబీ సృష్టించిన విధానాన్ని అనుకరిస్తూ పోలీసులను మభ్యపెట్టే ప్రయత్నం చేసింది.అయితే పోలీసులు సీసీ కెమెరా ఆధారాలు,సాంకేతిక పరిజ్ఞానం,శాస్త్రీయ దర్యాప్తు,డిజిటల్ విశ్లేషణ మరియు క్షుణ్ణమైన విచారణ ద్వారా వాస్తవాలను వెలికితీసి నిందితురాలి ప్రమేయాన్ని నిర్ధారించి అరెస్ట్ చేశారు.నిందితురాలి వద్ద నుండి చోరీకి గురైన ఆస్తిని పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న సొత్తులో 3.34 తులాల బంగారు గుండ్లు (పూసలు),0.50 తులాల బంగారు చెవి కమ్మలు,0.29 తులాల బంగారు మాటీలు,0.10 తులాల చిన్న బంగారు మాటీలు,0.039 తులాలు,0.14 తులాల బంగారు ముక్కుపుడకలు,25.60 తులాలు,17.90 తులాలు,6.70 తులాల మూడు జతల వెండి పట్ట గొలుసులు,56.39 తులాల వెండి కాళ్ల కడియాలు మరియు 35.90 తులాల సలాన్ వెండి కాళ్ల కడియాలు ఉన్నాయి.ఈ కేసును కేవలం రెండు రోజుల్లోనే ఛేదించి,నిందితురాలిని అరెస్ట్ చేసి చోరీకి గురైన ఆస్తిని పూర్తిగా స్వాధీనం చేసుకోవడం పోలీసు శాఖ సమర్థవంతమైన దర్యాప్తుకు నిదర్శనమని కామారెడ్డి డీఎస్పీ ఎస్.మధుసూదన్ తెలిపారు.ఈ కేసును అత్యంత సమర్థవంతంగా ఛేదించిన భిక్నూర్ సీఐ జె.నరేష్,ఎస్ఐ ఎస్.అనిల్,ఏఎస్ఐ వెంకటరావు,పీసీలు శ్రీకాంత్,కిషన్ గౌడ్,బాలకృష్ణ మరియు పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర అభినందించి వారి సేవలను ప్రశంసించారు.

## శ్రీ స్వయంభూ శ్రీకృష్ణ స్వామిని దర్శించుకున్న ఎమ్మార్వో ఝాన్సీ రాణి

**సద్దలోనిపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు.. పట్టు వస్త్రాలతో ఘన సన్మానం**

**గద్వాల ప్రతినిధి జూలై 18 (నినాదం)**



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలోని శ్రీ స్వయంభూ శ్రీకృష్ణ స్వామి ఆలయాన్ని శనివారం ఎమ్మార్వో ఝాన్సీ రాణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పండ్లు, పూలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు పాండు స్వామి ఆమెకు తీర్థప్రసాదం అందజేశారు. ఎమ్మార్వో ఝాన్సీ రాణితో పాటు ఆర్ఐ మహేందర్ కూడా స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఆలయ అర్చకులు ఎమ్మార్వో ఝాన్సీ రాణి, ఆర్ఐ మహేందర్‌లను పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. స్వామివారి అక్షింతలు అందించి ప్రత్యేక ఆశీర్వచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ కృష్ణయ్య, వెంకటేష్, సర్వేయర్ బీచుపల్లి, జీపీఓ శీను తదితరులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. అధికారులు ఆలయ నిర్వాహకులతో కొద్దిసేపు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది.

# ఘటనపై ఎస్పీతో ఆరా తీసిన హోంమంత్రి

### కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం



**అమరావతి, జులై18 (నినాదం):** గుంటూరులో మహిళను వివస్త్రను చేసి దాడికి పాల్పడ్డ ఘటనపై హోం మంత్రి వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తంచేశారు. ఘటనపై జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకు న్నారు. బాధ్యులపై చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. విచారణలో నిర్లక్ష్యం వహించిన పోలీసులపైనా చర్యలకు హోం మంత్రి ఆదేశించారు. ఘటన జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడంలో సీఐ ఎందుకు తాత్సారం చేశారని ప్రశ్నించారు. ఆడబిడ్డల జోలికి వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించారాదని స్పష్టం చేశారు. నేరస్థుల్ని నేరస్థులుగానే చూడాలి తప్ప పార్టీల పరంగా చూడరాదని తేల్చి చెప్పారు. పార్టీల ముసుగులో నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా ఉండాలని హోం మంత్రి ఆదేశించారు.

# గోదావరి నదిలో వేటకెళ్లి ఐదుగురు మృతిపై సీఎం చంద్రబాబు విచారం

**అమరావతి, జులై18 (నినాదం):** పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో ఐదుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు గల్లంతయ్యారన్న విషయంపై ముఖ్యమంత్రి అధికారుల ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గొమ్ముకొత్తగూడెంనకు చెందిన తుర్రం భారతి, ఊకే సుశీల, ఊకే లక్ష్మి, బాసిబోయి న బాలరాజు, ఊకే రమేష్ అనే ఐదుగురు వేటకు వెళ్లి మృత్యువాత పడినట్లు అధికారు లు సీఎంకు వివరించారు. మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఐదుగురు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు. దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలవరం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారాలు అందించాలని అధికారులకి దిశానిర్దేశం చేశారు.

# ఐదుగురు మృతి ఘటనపై దిగ్భ్రాంతి

### డిప్యూటీ సిఎం పవన్, హోంమంత్రి అనిత సంతాపం

**అమరావతి, జులై18 (నినాదం):** పోలవరం జిల్లా ఏటపాక మండల పరిధిలోని గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు మృతి చెందిన ఘటన దిగ్భ్రాంతి కలిగించిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పోలవరం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నట్లు చెప్పారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులకు దిశానిర్దేశర చేశామని పవన్ కళ్యాణ్ వెల్లడిం చారు. గోదావరి నదిలో ఐదుగురు మృతి చెందిన ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మృతిచెందిన ఐదుగురి కుటుంబాలకు హోంమంత్రి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయ చర్యలు అందేలా చూడాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని హోంమంత్రి వంగలపూడి అనిత ఆకాంక్షించారు.

# గుంటూరు ఘటనపై చంద్రబాబు ఆగ్రహం

### కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆదేశం
### పార్టీ వారైనా క్షమించేది లేదని వెల్లడి
### ఘటనపై కఠిన చర్యలు తప్పవన్న లోకేశ్



**అమరావతి, జులై18 (నినాదం):** గుంటూరు ఘటనను సీరియస్‌గా తీసుకో వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తుందని స్పష్టం చేశారు. సమాజంలో ఏ ఒక్క మహిళకు అవమానం జరిగినా.. అది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. సమాజంలో ఇలాంటి వాటికి తావులేదని తెలిపారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, దోషులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఈ దారుణానికి సంబంధించి ఇప్పటికే క్రిమినల్ కేసు నమోదైందని, నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. ఈ ఉదంతంలో ప్రమేయం ఉన్న సదరు పార్టీ కార్యకర్తను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నామన్నారు. రాజకీయ అండదండలు ఉన్నా సరే.. చట్టం వదిలిపెట్టదని సీఎం స్పష్టంచేశారు. తప్పు చేసిన వారి విషయంలో ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుంద న్నారు. చట్టం ఎవరికీ లొంగదు, పక్షపాతం చూపదన్నారు. రాజకీయ పలుకుబడి లేదా పార్టీతో అనుబంధం ఉందనే కారణంతో ఏ ఒక్కరికీ రక్షణ లభించదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి మహిళకు తమ గౌరవానికి, భద్రతకు ఎల్లప్పుడూ రక్షణ ఉంటుందనే నమ్మకాన్ని కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. ఈ ఘటనలో నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అధికారుల ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న పార్టీ కార్యకర్తపై సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలిపారు. భయం, పక్షపాతం లేకుండా చట్టాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ మహిళల గౌరవం, భద్రతకు తాము కట్టుబడి ఉంటామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గుంటూరు ఘటనపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. రాజకీయ పలుకుబడి ఎవరినీ కాపాడదని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో వెంటనే కఠిన చర్యలు చేపటాలని ఆదేశించారు. నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ పోస్టు పెట్టారు. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న నాయకుడిపై సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలిపారు. పార్టీ పదవులన్నింటి నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. మహిళలను అవమానిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలకు తమ ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తుందని స్పష్టం చేశారు. మహిళలను అవమానించిన వారికి చట్టప్రకారం కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎవరైనా సరే చట్టం ముందు సమానమేనని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# కూటమి దోపిడీకి అడ్డూ అదుపులేకుండా పోయింది

### అనకాపల్లి జిల్లాలో పంచభూతాల దోపిడీ
### మాజీమంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆరోపణలు



**అనకాపల్లి, జులై18 (నినాదం):** కూటమి పాలనలో దోపిడీకి హద్దు లేకుండాపోతోందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. అనకాపల్లి జిల్లాల్లో పంచ భూతాలను ఎంపీ సీఎం రమేష్ దోచుకుంటున్నారని అమర్నాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మహా పాపానికి కూటమి నేతలు ఒడిగట్టారు అంటూ మండిపడ్డారు. అనకాపల్లి జిల్లాలోని ఎలమంచిలిలో పంచదారల కొండపై అక్రమ మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలకు దిగారు. వారి రిలే దీక్షలకు వైఎస్సార్‌సీపీ నేతలు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్, దాడిశెట్టి రాజా, కరణం ధర్మశ్రీ, బొడ్డేడ ప్రసాద్ సంఘీభావం తెలిపారు. ఈ క్రమంలో రిలే నిరాహార దీక్షను సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ.. 'ఎంపీ సీఎం రమేష్ దోపిడీ పీక్ స్టేజ్‌కు చేరుకుంది. కొండలను పిండి చేస్తున్నారు. వందల లారీలతో గ్రావెల్ తరలిస్తున్నారు. పవిత్రమైన పంచదార్ల కొండను మింగేస్తున్నారు. మహా పాపానికి కూటమి నేతలు ఒడిగట్టారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే పవన్ కళ్యాణ్ ఏమైపోయారు?. 1200 ఏళ్ల చరిత్ర కలిగిన పంచదార కొండను ధ్వంసం చేస్తున్నారు. ఈ పాపానికి పవన్ కళ్యాణ్ ఏం ప్రాయశ్చిత్తం చేస్తారు?' అని ప్రశ్నించారు. కురసాల కన్నబాబు మాట్లాడుతూ..'దొంగలు దొంగలు ఉళ్లు పంచుకున్నట్లు దోపిడీకి కూటమి నేతలు పాల్పడుతున్నారు. కొండలను మాయం చేస్తున్నారు. పర్యావరణానికి విఘాతం కల్పిస్తున్నారు. కడప నుంచి సీఎం రమేష్ ప్రజా సేవకు వచ్చారు అనుకున్నాం. వారి కంపెనీల పేరు విద పర్మిట్లతో కొండలను మింగేస్తున్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే నాయకులు తెల్లవారితే ఉమా ధర్మ లింగేశ్వర స్వామి దేవాలయానికి గుండు కొడుతున్నారు. ఇక్కడ జరుగుతున్న అన్యాయాన్ని వైఎస్ జగన్ దృష్టికి తీసుకువెళ్తాం. ఈ నెల 21వ తేదీన చలో పంచదార్ల కార్యక్రమం నిర్వహిస్తాం. 30 కిలోవిటర్ల పరిధిలో ఉన్న పంచదార్ల కొండలను నో మైనింగ్ జోన్‌గా ప్రకటించాలి. మైనింగ్ లీజులు సోమవారం లోపు రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి దాడి శెట్టి రాజా మాట్లాడుతూ..'మహా పవిత్రమైనవి పంచదార్ల కొండలు. ఈ కొండ గురించి మహా భారతంలో ప్రస్తావన ఉంది. చోళుల కాలంలో ఉమా ధర్మ లింగేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించారు. పంచదార్ల కొండపై జరుగుతున్న అక్రమ మైనింగ్ సనాతన వాదులకు కనిపించలేదా?. సంపద సృష్టి పేరుతో వారసత్వ సంపదను దోచుకుంటున్నారు. ఎక్కడ నుంచో వచ్చి ఉత్తరాంధ్ర సంపాదనను దోచుకుంటున్నారు అని మండిపడ్డారు. కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ.. 'పంచదార్ల కొండపై కూటమి అనకొండలు పడ్డాయి. కొండలను ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ గద్దల్లా దోచుకుంటున్నారు. అక్రమ మైనింగ్ పై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. 30 కిలో విటర్ల పరిధిలో పంచదార్ల కొండలు విస్తరించి ఉన్నాయి. ప్రజలకు జీవనాధారం ఈ కొండలు' అని చెప్పుకొచ్చారు.

**శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (SARPL)**
SHRIRAM Asset Reconstruction
(వివిధ SARC ట్రస్టులకు ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తూ)
నమోదిత కార్యాలయం: శ్రీరామ్ హౌస్, నెం. 4, బర్కిట్ రోడ్, టి. నగర్, చెన్నై-600017,
కార్పొరేట్ కార్యాలయం: యూనిట్ నెం. ఎఫ్ఎఫ్-ఎ-05, ఎ వింగ్, మొదటి అంతస్తు, ఆర్ట్ గిల్డ్ హౌస్, ఫోనిక్స్ మార్కెట్ సిటీ, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (పశ్చిమ), ముంబై-400070.
వెబ్‌సైట్: www.shriramarc.com, ఫోన్ నెం. 1800 120 2389, customercare@shriramarc.com.

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి/ల కొరకు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (1) క్రింద**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "SARFAESI చట్టము"గా రిఫర్ చేయబడును) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని రూల్ 8(1)కు అనుగుణంగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సెక్యూర్డ్ క్రెడిటార్/అసలు రుణదాత/అస్సైనర్ మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి అన్ని హక్కులు టైటిల్ మరియు వాటిపై ప్రయోజనంతో పాటు దానికి కల్పించిన అంతర్లీన సెక్యూరిటీ ప్రయోజనంతో కలిపి ఇందులో దిగువ తెలిపిన రుణగ్రహీతలతో సహా వివిధ రుణగ్రహీతలకు సంబంధించి SARFAESI చట్టములోని సెక్షన్ (5) క్రింద వివిధ SARC ట్రస్ట్-13 (ఇకమీదట "SARPL" గా రిఫర్ చేయబడును) యొక్క ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తూ శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు ఆర్థిక ఆస్తులను పొంది దిగువ షెడ్యూల్‌లో తెలిపిన చెల్లింపు మరియు / లేదా వసూలు తేది వరకు అయిన వర్తించు విధముగా తదుపరి వడ్డీ అనుషంగిక వ్యయాలు ఛార్జీలు మొదలగు వాటితో కలిపి సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సదరు నోటీసులో తెలిపిన విధముగా వర్తించే/ఒప్పంద రేట్ల ప్రకారం దాని వడ్డీతో కలిపి వారి సంబంధిత పేర్లకు ఎదురుగా తెలిపిన దిగువ మొత్తాలను తిరిగి చెల్లించాల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలను కోరుతూ SARFAESI చట్టములోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసులు జారీ చేసినారు.
SARPL అసలు రుణదాతగా ఆర్థిక ఆస్తులకు సంబంధించి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అన్ని హక్కులు టైటిల్ ప్రయోజనాలకు సంబంధించి రంగప్రవేశం చేసారు. దిగువ తెలిపిన రుణగ్రహీతలు బకాయి ఉన్న మొత్తాలు చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా SARFAESI చట్టములోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తి/లు/సెక్యూర్డ్ ఆస్తులను శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనము చేసుకున్నారు.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా దిగువ తెలిపిన ఆస్తి/లు/సెక్యూర్డ్ ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనియు ఆస్తి/లు/సెక్యూర్డ్ ఆస్తులతో ఒకవేళ జరిపినట్లయితే రుణ/అస్సైన్‌మెంట్ ఒప్పందం ప్రకారం మొత్తం మరియు దానిపై వడ్డీ కోసం శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ కు లోబడి ఉండును. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి SARFAESI చట్టము సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులను కోరడమైనది.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & ట్రస్ట్ వివరాలు/ ఒరిజినల్ లెండర్ | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి) |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం: MHL01390043527 ట్రస్ట్ వివరాలు: SARCT Trust 13 అసలు రుణదాత: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ | షేక్ ఆయేషా మరియు షేక్ మౌలాలి | 12-08-2025 & రూ. 527387/- | పిన్: 524305, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం మం॥, ఇస్కపల్లి గ్రామపంచాయితీ (పొలినాయుడిచెరువు) గ్రామం, మసీదు దగ్గర, గ్రామంలోని సర్వే నెం. 154 లో 30 అంకణాలు లేదా 240 చ॥గజాల విస్తీర్ణము గల స్థలంలో 216 ఆర్.సి.సి. స్లాబ్ గృహం మరియు 144 ఎ.సి.సి. వరండా కలిగి డి.నెం. 28/9 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర: షేక్ ఖాదర్ బాషా ఇల్లు, ఉత్తరం: షేక్ జబీర్ ఇల్లు |

ప్రదేశం: నెల్లూరు
తేది: 19.07.2026
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
(SARC ట్రస్ట్-13 యొక్క ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తూ)

**శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (SARPL)**
SHRIRAM Asset Reconstruction
(వివిధ SARC ట్రస్టులకు ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తూ)
నమోదిత కార్యాలయం: శ్రీరామ్ హౌస్, నెం. 4, బర్కిట్ రోడ్, టి. నగర్, చెన్నై-600017,
కార్పొరేట్ కార్యాలయం: యూనిట్ నెం. ఎఫ్ఎఫ్-ఎ-05, ఎ వింగ్, మొదటి అంతస్తు, ఆర్ట్ గిల్డ్ హౌస్, ఫోనిక్స్ మార్కెట్ సిటీ, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (పశ్చిమ), ముంబై-400070.
వెబ్‌సైట్: www.shriramarc.com, ఫోన్ నెం. 1800 120 2389, customercare@shriramarc.com.

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి/ల కొరకు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (1) క్రింద**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "SARFAESI చట్టము"గా రిఫర్ చేయబడును) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని రూల్ 8(1)కు అనుగుణంగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సెక్యూర్డ్ క్రెడిటార్/అసలు రుణదాత/అస్సైనర్ మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి అన్ని హక్కులు టైటిల్ మరియు వాటిపై ప్రయోజనంతో పాటు దానికి కల్పించిన అంతర్లీన సెక్యూరిటీ ప్రయోజనంతో కలిపి ఇందులో దిగువ తెలిపిన రుణగ్రహీతలతో సహా వివిధ రుణగ్రహీతలకు సంబంధించి SARFAESI చట్టములోని సెక్షన్ (5) క్రింద వివిధ SARC ట్రస్ట్-17 (ఇకమీదట "SARPL" గా రిఫర్ చేయబడును) యొక్క ట్రస్టీగా తన హోదాతో వ్యవహరిస్తూ శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు ఆర్థిక ఆస్తులను పొంది దిగువ షెడ్యూల్‌లో తెలిపిన చెల్లింపు మరియు / లేదా వసూలు తేది వరకు అయిన వర్తించు విధముగా తదుపరి వడ్డీ అనుషంగిక వ్యయాలు ఛార్జీలు మొదలగు వాటితో కలిపి సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సదరు నోటీసులో తెలిపిన విధముగా వర్తించే/ఒప్పంద రేట్ల ప్రకారం దాని వడ్డీతో కలిపి వారి సంబంధిత పేర్లకు ఎదురుగా తెలిపిన దిగువ మొత్తాలను తిరిగి చెల్లించాల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలను కోరుతూ SARFAESI చట్టములోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసులు జారీ చేసినారు.
SARPL అసలు రుణదాతగా ఆర్థిక ఆస్తులకు సంబంధించి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అన్ని హక్కులు టైటిల్ ప్రయోజనాలకు సంబంధించి రంగప్రవేశం చేసారు. దిగువ తెలిపిన రుణగ్రహీతలు బకాయి ఉన్న మొత్తాలు చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా SARFAESI చట్టములోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తి/లు/సెక్యూర్డ్ ఆస్తులను శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనము చేసుకున్నారు.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా దిగువ తెలిపిన ఆస్తి/లు/సెక్యూర్డ్ ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనియు ఆస్తి/లు/సెక్యూర్డ్ ఆస్తులతో ఒకవేళ జరిపినట్లయితే రుణ/అస్సైన్‌మెంట్ ఒప్పందం ప్రకారం మొత్తం మరియు దానిపై వడ్డీ కోసం శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ కు లోబడి ఉండును.
మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి SARFAESI చట్టము సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులను కోరడమైనది.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & ట్రస్ట్ వివరాలు/ ఒరిజినల్ లెండర్ | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి) |
|---|---|---|---|---|
| 1 | MHL01320043107 /SARCT Trust 17/ మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ | అకులేటి లక్ష్మి దేవి మరియు అకులేటి రామకృష్ణ | 15-09-2025 & రూ. 482227 | పిన్: 515631, శ్రీ సత్య సాయి జిల్లా, తాడిమర్రి మం॥, పిన్నదారి గ్రా & పంచాయితీ, పూల ఓబయ్యపల్లి హామ్లెట్ పరిధి మరియు ధర్మవరం ఎస్ఆర్‌డి & ఆర్‌డి పుట్టపర్తి వద్ద డి.నెం. 3-198-1తో గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బి. నారాయణ యొక్క ఇల్లు, పడమర: దారి, దక్షిణం: నరసింహా రెడ్డి యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: సావిత్రమ్మ యొక్క ఖాళీ స్థలం. |

ప్రదేశం: అనంతపురం
తేది: 19.07.2026
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
(SARC ట్రస్ట్-17 యొక్క ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తూ)

# పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఏపీ అత్యంత సురక్షితం


### పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
### "ఆల్ ఇండియా చాప్టర్ ఛైర్మన్ల సమావేశం 2026"కు ముఖ్య అతిథిగా మంత్రి
### సింగిల్ విండో విధానం ద్వారా శరవేగంగా పర్యాటక అనుమతులు




**అమరావతి, జులై18 (నినాదం):** భారతదేశ దేశీయ పర్యాటక రంగ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత కీలకమైన భూమిక పోషిస్తోందని, పర్యాటక రంగాన్ని ఒక వ్యూహాత్మక ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం న్యూఢిల్లీలోని చాణక్యపురి 'హోటల్ జింజర' వేదికగా అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన "ఆల్ ఇండియా చాప్టర్ ఛైర్మన్ల సమావేశం 2026"కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "స్వదేశీ పర్యటన్ ? సశక్త్ భారత" అనే ప్రధాన ఇతివృత్తంతో.. ఆంధ్రప్రదేశ్ మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలపై ప్రత్యేక ఫోకస్‌తో జరిగిన సదస్సులో మంత్రి దుర్గేష్ కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, పర్యాటకరంగ సేవల్లో 30 ఏళు పూర్తి చేసుకున్న ఎడిటిఓఐ సంస్థకు అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా 2,400 మందికి పైగా సభ్యులతో విస్తరించిన ఈ జాతీయ నెట్‌వర్క్, భారతీయ పర్యాటక రంగాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో పెట్టుబడులను ప్రోత్సహి స్తున్నామని తెలిపారు. విశాఖపట్నం, అరకు లోయ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతిలను ఏడు ప్రధాన పర్యాటక హబ్‌లుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆధ్యాత్మికం, తీరప్రాంతం (కోస్టల్), పర్యావరణం (ఎకో), బౌద్ధ వారసత్వం, గ్రావిణ సంస్కృతి కలగలిసిన అరుదైన పర్యాటక అనుభూతి ఆంధ్రప్రదేశ్ సొంతమని పేర్కొన్నారు.

# చారిత్రక ఘట్టానికి ఈ ప్రయోగం నిదర్శనం

### ఇస్రోను అభినందించిన పవన్, లోకేశ్



**అమరావతి, జులై18 (నినాదం):** విక్రమ్-1 రాకెట్ ప్రయోగంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ ప్రయోగాన్ని చరిత్రాత్మక ఘట్టంగా పవన్ కల్యాణ్ అభివర్ణించారు. భారత అంతరిక్ష రంగంలో తొలిసారిగా ఓ ప్రైవేట్ ఏరోస్పేస్ రూపొందించిన రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. 'విక్రమ్-1' రాకెట్, 'మిషన్ ఆగమన' పేరుతో శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రంలో ఈ ప్రయోగాన్ని చేపట్టారు. భారతదేశం ఈ రోజు అంతరిక్ష రంగంలో మరో కీలక మైలురాయిని చేరుకుందని పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించిన విక్రమ్-1 రాకెట్, అంతరిక్ష సాంకేతికత, ఆవిష్కరణల్లో ప్రపంచ అగ్రగామిగా నిలవాలనే భారతదేశ లక్ష్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ చరిత్రాత్మక ప్రయోగం ప్రధానమంత్రి నరేంద్రమోదీ దార్శనికతకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా దేశంలో ఆవిష్కరణలు, స్టార్టప్‌ల అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడ్డాయని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో ఇస్రో పోషించిన పాత్రను ప్రత్యేకంగా ప్రశంసించారు. శాస్త్రీయ పరిశోధన, సాంకేతిక నైపుణ్యం, యువతలోని వ్యవస్థాపక స్ఫూర్తిని ప్రోత్సహించడంలో ఇస్రో కీలకంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. విక్రమ్-1 మిషన్ భారతీయ ప్రతిభ, శాస్త్రీయ సామర్థ్యం, ఆవిష్కరణల శక్తికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ధైర్యం, పట్టుదల, వినూత్న ఆలోచనలతో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చనే సందేశాన్ని ఈ ప్రయోగం ప్రతి యువ భారతీయుడికి అందిస్తుందని చెప్పుకొచ్చారు. చరిత్రాత్మక విజయాన్ని సాధించేందుకు కృషి చేసిన స్కైరూట్ ఏరోస్పేస్, ఇస్రో, ఇన్-స్పేస్ సంస్థల బృందాలకు పవన్ కల్యాణ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విక్రమ్-1 మిషన్ విజయవంతంగా పూర్తై భారత అంతరిక్ష రంగానికి మరిన్ని విజయాలకు నాంది పలకాలని ఆకాంక్షించారు. భారతదేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే ఈ విజయగాథ రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలిచి, మరింత పెద్ద కలలు కనేందుకు యువతను ప్రేరేపించాలని పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. విక్రమ్-1 రాకెట్ ప్రయోగం విజయవంతమైందని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. 350 కేజీల బరువున్న ఉపగ్రహాలను లో-ఎర్త్ ఆర్బిట్‌లోకి ఈ రాకెట్ తీసుకెళ్లిందని తెలిపారు. భారత అంతరిక్ష పరిశోధన రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని వెల్లడించారు. ఇస్రో నుంచి తొలిసారిగా స్కైరూట్ ఏరోస్పేస్ విక్రమ్-1 ప్రైవేట్ రాకెట్‌ను ప్రయోగించారని తెలిపారు. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్‌ను, శాస్త్రవేత్తలను మంత్రి లోకేశ్ అభినందించారు.

# తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే విద్యార్థుల ప్రగతి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
### రానున్న ఆరు నెలల్లో మౌలిక వసతుల పనులు పూర్తి
### ప్రతి తల్లిదండ్రులు పేరెంట్-టీచర్ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలి
### పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్న కలెక్టర్





**పెద్దపల్లి రూరల్,జూలై-18(నినాదం):** విద్యార్థుల విద్యా ప్రగతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకమని,తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సమన్వయంతో పనిచేస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలల విద్యార్థుల కంటే మెరుగైన ప్రతిభ కనబరుస్తారని,,జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం పెద్దపల్లి మండలంలోని తుర్కల మద్దికుంట ఎంపీపీ ఎస్ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని, పాఠశాలలో చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి,విద్యార్థుల విద్యాప్రమాణాల పెంపు,తల్లిదండ్రుల బాధ్యతలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తుర్కల మద్దికుంట ఎంపీపీ ఎస్ పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయిందని,జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన మౌలిక వసతుల పనులన్నింటినీ రానున్న ఆరు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచడంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ లక్ష్యం సాధించడంలో తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని,ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా పేరెంట్-టీచర్ సమావేశాలకు హాజరై తమ పిల్లల చదువు, ప్రగతి గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు చూడాలని కలెక్టర్ తెలిపారు. ఏదైనా కారణంతో కొద్ది రోజులు పాఠశాలకు రాలేకపోతే వెంటనే ఉపాధ్యాయులకు సమాచారం అందించాలని,తద్వారా వారు మిస్సైన పాఠాలను ప్రత్యేకంగా బోధించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి రోజు పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన తర్వాత కొంత సమయం పిల్లలతో గడపాలని, పాఠశాలలో ఏమి నేర్చుకున్నారో, హోంవర్క్ ఇచ్చారా అని అడిగి తెలుసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ హోంవర్క్ పూర్తి చేసేలా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని కోరారు. తల్లిదండ్రులు ఎప్పుడైనా పాఠశాలకు వచ్చి తమ పిల్లల విద్యా పురోగతి,ప్రవర్తన గురించి ఉపాధ్యాయులను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,జిల్లా యంత్రాంగం సమిష్టిగా పనిచేస్తే ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులను అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు. తల్లిదండ్రుల సంపూర్ణ సహకారం లభిస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలల విద్యార్థుల కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తారని జిల్లా కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ.శారద, జి.సి.డి.ఓ. కవిత, సర్పంచ్ రాజయ్య,ఉప సర్పంచ్ తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజు లత, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, తదితరులు, పాల్గొన్నారు.

# కాని స్టేబుల్, హోంగార్డుల సమస్యలను తెలుసుకోవడానికే దర్బార్

### ఎస్పీ. డా. జానకి షర్మిల ఐపీఎస్



**నిర్మల్ ప్రతినిధి, జులై 18 (నినాదం ):** శనివారం ఉదయం నిర్మల్ జిల్లా పోలీసు ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) హెడ్‌క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ , హోం గార్డుల సమస్యలను తెలుసుకోవడానికి దర్బార్ నిర్వహించా రు. అంతకు ముందు వారాంతపు పరేడ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హోంగార్డులకు, ఏ.ఆర్ కానిస్టేబుల్లతో ముఖాముఖి సమావేశమై వారి విధి నిర్వహణకు సంబంధించిన సమస్యలు, వ్యక్తిగత ఇబ్బందులను అడిగి తెలుసు కున్నారు. సిబ్బంది తమకు ఎదురవుతున్న వివిధ సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకురాగా, వాటిని సానుభూతితో విన్న ఎస్పీ సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి పోలీసు ఉద్యోగి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని, ఎట్టి పరిస్థి తుల్లోనూ బెట్టింగులు,మద్యం, మాదక ద్రవ్యాలు వంటి చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని సూచిం చారు. ఎలాంటి వ్యక్తిగత లేదా విధి నిర్వహణ పరమైన ఒత్తిళ్లు ఎదురైనా ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలకు పాల్పడకుండా, ఉన్నతాధికారులతో లేదా సహచరులతో మాట్లాడి సమస్యలకు పరిష్కారం కనుగొనాలని సూచించారు. అదేవిధంగా కుటుంబ సభ్యులకు తగిన సమయం కేటాయిస్తూ వారి సంక్షేమాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మహిళా హోంగార్డులు, మహిళా పోలీసు సిబ్బంది తమకు ఎదురయ్యే ఏవైనా సమస్యలు ఉంటే నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు, ఆర్.ఐ లు రామ్ నిరంజన్ రావ్ (అడ్మిన్), శేఖర్, రామకృష్ణ, ఆర్.ఎస్.ఐ లు,పోలీసు సిబ్బంది, హోం గార్డులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను పరామర్శించిన ఎంపీ



**ధర్మారం జూలై 18 (నినాదం):** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈ రోజు మండల కేంద్రంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. పోచమ్మ దేవాలయం వద్ద మరియు ఎస్సీ కాలనీ లో ఎంపీ నిధులతో వేసిన బోర్ వెల్ లను, హనుమాన్ వీధిలో 5 లక్షల రూపాయలతో నిర్మించిన సైడ్ డ్రైన్ ను ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. మాజీ ఎంపీటీసీ పాలకుర్తి రేణుకా రాజేశం గౌడ్ లకు మనవడు జన్మించగా వారి దంపతులను, బాబును ఆశీర్వదించారు. అనంతరం గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు బొమ్మగాని తిరుపతి గౌడ్ క్యాన్సర్ చికిత్స తీసుకోగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల మరణించిన కాంగ్రెస్ కార్యకర్త పాలకుర్తి చిన్న రాజేశం గౌడ్ మరియు అమరగోని అంజయ్య గౌడ్ ఇళ్లకు వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, నాయకులు కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశం గౌడ్, ద్యాగేటి ఉదయ్ యాదవ్, ఈదుల శ్రీనివాస్, దేవి కిషోర్, ఓరెం చిరంజీవి, తోడేటి రాజలింగయ్య వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# నూతన బాధ్యతలు స్వీకరించిన పోలీసు అధికారులను అభినందించిన ఎస్పీ

### ప్రజలకు నాణ్యమైన, బాధ్యతాయుతమైన పోలీసు సేవలు అందించాలి : జిల్లా ఎస్పీ




**కామారెడ్డి రూరల,జూలై 18 ( నినాదం ):** నూతనంగా బిక్నూర్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా ఎస్.అనిల్,రాజంపేట పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా డి.ఆంజనేయులు,మాచారెడ్డి పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా కె.విజయ్,బీబీపేట పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా నవీన్ చంద్ర,బాన్సువాడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా శిరీష బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన బాధ్యతలు స్వీకరించిన అధికారులను అభినందిస్తూ,పోలీసు ఉద్యోగం ప్రజలకు సేవ చేయడానికి లభించిన గొప్ప అవకాశమని పేర్కొన్నారు.ప్రతి పోలీసు అధికారి ప్రజలకు బాధ్యతాయుతమైన,పారదర్శకమైన,నాణ్యమైన పోలీసు సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ,వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేయాలని సూచించారు. అదే సమయంలో నేరాల నియంత్రణలో రాజీ పడకుండా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని ఆదేశించారు. క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావం, పారదర్శకతతో విధులు నిర్వర్తిస్తూ పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని,ప్రజా భద్రతను అత్యున్నత ప్రాధాన్యంగా భావించి ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన అధికారులు తమపై ఉంచిన నమ్మకానికి జిల్లా ఎస్పీతో పాటు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు,శాంతిభద్రతల పరిరక్షణకు పూర్తి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

# కాళేశ్వరం.. ఆత్మరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం !

దొంగలుపడ్డ ఆరు నెలలకు ...అన్న చందంగా ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు కావస్తున్న తరుణంలో ఇప్పుడు ధరణిపై విచారణకు ఓ కమిటీని వేయాలని రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయం నవ్వులు తెప్పించేదిగా ఉంది. కెసిఆర్, బిఆరఎస్ అవినీతిపై పెద్దపెద్ద మాటలు మాట్లాడి అధికారంలోకి వచ్చిన రేవంత్ ఇప్పటి వరకు పైసా అవినీతిని నిరూపించ లేకపోయారు. కాళేశ్వరం, ధరణి, ఈ కార్ రేస్, పవర్ ప్లాంట్లు, విద్యుత్ ఒప్పందాలు తదితర అంశాలన్నీ ఇప్పుడు ప్రచార వస్తువుగా మారాయి. కేవలం బిఆరఎస్‌పై రాజకీయంగా పైచేయి సాధించేందుకు మాత్రమే విమర్శలు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా కాళేశ్వరం కూలేశ్వరం అంటూ చేసిన ఆరోపణల్లో ఇంచు కూడా ముందుకు కదలలేదు. లక్షకోట్లు పెట్టిన ప్రాజెక్ట్ పడావు పడ్డది. దానిని ఎలాగైనా వినియోగంలోకి తేవడం ద్వారా ప్రజాధనాన్ని కాపాడాలన్న ముందుచూపు లేకుండా పోయింది. ఎంతసేపు రాజకీయంగా విమర్శలు తప్ప ఈ ప్రభుత్వం గత బిఆరఎస్ చేసిన అవినీతిపై ఎలాంటి పురోగతి సాధించలేదు. రేవంత్ రెడ్డి దీనిని కేవలం రాజకీయంగా ఉపయోగించు కుని బిఆరఎస్‌ను భ్రష్టు పట్టించే యోచనలో ఉన్నారా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎందుకంటే కాళేశ్వరాన్ని పక్కన పెట్టి ఇప్పుడు మళ్లీ ప్రాణహిత అంటూ పల్లవి అందుకున్నారు. ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం, వినిగింలోకి ఎలా తేవడం అన్న ఆలోచన పక్కన పెట్టారు. అందుకే నిత్యం కాళేశ్వరం ప్రాజెక్టు వివాదం కొనసాగుతూనే ఉంది. రాజకీయ విమర్శలకు కాళేశ్వరం వేదికగా మారుతోంది. పరస్పర విమర్శలు తప్ప గోదావరి జలాలను ఎలా ఉపయోగించుకోవాలన్నది ఆలోచించడం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటి విడుదల వ్యవహారం కాంగ్రెస్, బీఆరఎస్‌ల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు, పరస్పర ప్రజెంటేషన్లకు కేంద్రంగా మారింది. ఎల్‌నినో ప్రభావంతో వానలు వెనక్కి పోయాయి. మరో వైపు కాళేశ్వరం నుంచి గోదావరి జలాలు తరలింపు అసాధ్యమని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేసినప్పటికీ మెడిగడ్డ వద్ద కొన్ని పిల్లర్లు కుంగడంతో ఇక అది పనికిరాదన్న రీతిలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మోటర్లు, కాలువలు అంతా వృధా అవుతున్నాయి. ఇదే విషయాన్ని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ప్రస్తావిస్తే.. ఆయనను బిఆరఎస్ ఏజెంట్‌గా అభివర్ణించి విమర్శలతో దాడి చేశారు. నిజానికి గత 2023 శాసనసభ ఎన్నికలలో బీఆరఎస్ ఓటమిలో కాళేశ్వరం, ధరణి అక్రమాలు ప్రధాన భూమిక పోషించాయి. అధికారంలోకి రావడానికి అనేకానేక హామీ లు, వాగ్దానాలు గుప్పించిన రేవంత్ సర్కార్ ఇప్పుడు గుడ్డెద్దు చేలో పడ్డదన్నట్లుగా సాగుతున్నారు. పదికాలాలపాటు పనికి వచ్చే పనులు చేయడం లేదు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎలాంటి విధానం అనుసరిం చాలన్న దానివి ద సరైన అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారు. కాళేశ్వరం పిల్లర్లను పునరుద్ధరించే ప్రయత్నాలు చేసి, నీటిని వినియోగంలోకి తీసుకుని వచ్చివుంటే, ఈయేడు మంచి ఫలితాలు వచ్చేవి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేది. కానీ కాళేశ్వరం ప్రాజెక్టను ఉపయోగించరాదన్న మొండి వైఖరితో రేవంత్ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఆ ప్రాజెక్టు భద్రత ప్రమాదంలో ఉందని నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటి చెప్పిందని, అందువల్ల అక్కడ నీటిని వినియోగంలోకి తసీఉకుని రావడం అసాధ్యమని చెబుతున్నారు. కాళేశ్వరం ఎటిఎంగా మారిందని గతంలో బిజెపి కూడా ఆరోపించింది. రేవంత్ రెడ్డి కూడా ఇదే ప ్రచారం చేశారు. పోనీ అలాగని ఇందులో జరిగిన అవినీతిని వెలికితీసి కెసిఆర్ తదితరులను దోషులుగా నిలబెట్టి ఉంటే రేవంత్ ఇమేజ్ పెరిగేది. కానీ ఆరోపణలతోనే రెండున్నరేళ్లుగా కాలయాపన చేస్తున్నారు. కాళేశ్వరం కమిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. జస్టిస్ పిసి ఘోష్ కమిటీ రిపోర్టుపై హైకోర్టు స్టే విధించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావులను అరెస్టు చేస్తారేమో అన్నంతగా ప్రచారం జరిగింది. అంతా తుస్సుమంది. ఇప్పుడు కమిషన్ రిపోర్టుకు కూడా పెద్ద విలువ లేకుండా పోయిందా అన్న అనుమానాలు వస్తున్నాయి. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు బారేజీలైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద నీరు నిల్వచేసి పంప్‌హౌస్‌ల ద్వారా నీటిని తోడి ఆయా ప్రాంతాలలో ఉన్న రిజర్వాయిర్‌లను నింపాలని బిఆరఎస్ డిమాండ్ చేస్తోంది. ఇందుకు రేవంత్ ససేమిరా అనడంతో చంద్రబాబు కోసం గోదావరి జలాలలను కిందికి జారవిడుస్తున్నారని బిఆరఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఒక వైపు వర్షాభావ పరిస్థితులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల వర్షాలు తక్కువగా ఉన్న ప్రాంతాలకు నీరు ఎలా ఇవ్వవచ్చా అన్నదానిపై ఆలోచన చేసి ఉండాల్సింది. కేసీఆర్ కట్టించినంత మాత్రాన ఆ ప్రాజెక్టు కెసిఆర్‌ది అయిపోదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇప్పుడు రాజకీయంగా రేవంత్‌ను ఏకిపారేయడంలో బిఆరెస్ మెల్లగా పైచేయి సాధిస్తోంది. మంత్రులు అవినీతిలో కూరుకుపోయారని కెటిఆర్, హరీష్ రావులు రోజూ విమర్శలు చేస్తున్నారు. కవి షన్లు లేనిదే మంత్రులు కాలు బయటపెట్టడం లేదని అంటున్నారు. ఈ ఎదురుదాడితో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఓ రకంగా ఆత్మరక్షణలో పడిపోయింది. సింగరేణి తదితర విషయాల్లో గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లు అయ్యింది. ఈ క్రమంలోనే వాదోపవాదాలు, విమర్శ, ప్రతి విమర్శలతో రాజకీయ వేడెక్కింది. అవినీతి అంటూ ఆరోపించిన రేవంత్ నిరూపించలేదు. దీనికి బదులుగా కేటీఆర్, హరీష్‌రావులే గట్టిగా బదులు ఇస్తున్నారు. దీనివల్ల కూడా రేవంత్ అసహనానికి గురి అవుతున్నారనిపిస్తోంది. ఒక వేళ నిజంగానే గోదావరి నీటిని లిఫ్ట్ చేయడంలో ఇబ్బంది ఉంటే, ఎన్‌డిఎస్ఎ నివేదికపై అఖిలపక్షం నిర్వహించి చర్చ చేయాలి. బారేజీల వద్దకు, పంప్ హౌస్‌ల వద్దకు రిటైర్డ్ ఇంజనీర్లను తీసుకునివెళ్లి ఇరిగేషన్ అధికారుల ద్వారా పరిస్థితిని వివరించాలి. కానీ ఇవేవీ చేయకపోవడంతో ఇప్పుడు కాళేశ్వరమే బిఆరఎస్‌కు ఆక్సిజన్ నింపుతోంది.

సంపాదకీయం

# పరీక్షలే కాదు.. ప్రజాస్వామ్యమే పరీక్షలో పడింది!

### వాంగ్‌చుక్‌ను వినని ప్రభుత్వం..

### విద్యార్థుల భవిష్యత్తును ఎలా కాపాడుతుంది?



**ఒక వ్యక్తి నిరాహార దీక్ష చేస్తున్నాడంటే అది కేవలం అతని వ్యక్తిగత నిర్ణయం కాదు. ప్రజాస్వామ్యంలో అందుబాటులో ఉన్న అన్ని మార్గాలు విఫలమైనప్పుడు, తన శరీరాన్నే నిరసన వేదికగా మార్చుకునే అత్యంత కఠినమైన పోరాట రూపం.**

నేడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సోనం వాంగ్‌చుక్ నిరాహార దీక్ష కూడా అలాంటి పోరాటమే. ఈ ఉద్యమాన్ని కేవలం ఒక వ్యక్తి ఆరోగ్య సమస్యగా చూడడం పొరపాటు. ఆయన లేవనెత్తుతున్న ప్రశ్నలు దేశ విద్యా వ్యవస్థకు సంబంధించినవి. సీబీఎస్‌ఈ పరీక్షల నిర్వహణలో చోటు చేసుకున్న లోపాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు, పరీక్షల విశ్వసనీయతపై ఏర్పడిన సందేహాలు, విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే నిర్లక్ష్యం——ఇవన్నీ ఆయన ఉద్యమానికి కేంద్రబిందువయ్యాయి. ఈ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని కూడా ఆయన డిమాండ్ చేస్తున్నారు.

అయితే రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి సమస్యకు రాజకీయాలకు అతీతంగా సమగ్ర స్పందన కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో వాంగ్‌చుక్ ఆరోగ్యం క్షీణించడం ఆందోళన కలిగిస్తోంది. వైద్యుల నివేదికల ప్రకారం ఆయన బరువు గణనీయంగా తగ్గింది. రక్తపరీక్షల్లో మార్పులు కనిపించాయి. కిడ్నీల పనితీరుపై ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరికలు వచ్చాయి. ఈ పరిస్థితిని గమనించిన హైకోర్టు కూడా ఆయన ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తూ అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించింది.

### ప్రభుత్వం ఉద్యమాన్ని వినాలా... ఉద్యమకారుడు కుప్పకూలే వరకు వేచి చూడాలా?

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ బాధ్యత కేవలం చట్టాన్ని అమలు చేయడం మాత్రమే కాదు. ప్రజల ఆందోళనలను వినడం, ఉద్యమాల వెనుక ఉన్న కారణాలను అర్థం చేసుకోవడం కూడా దాని బాధ్యతే.
వాంగ్‌చుక్ నిరాహార దీక్షను రాజకీయ ప్రత్యర్థి చర్యగా కాకుండా, దేశ విద్యా వ్యవస్థపై వచ్చిన తీవ్రమైన ప్రశ్నగా చూడాల్సిన అవసరం ఉంది. ఒక మేధావి ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తున్నప్పుడు ప్రభుత్వం చొరవ తీసుకుని వైద్య పరీక్షలు నిర్వహించడం, చర్చలకు ఆహ్వానించడం, ఆయన లేవనెత్తిన అంశాలపై పారదర్శక సమాధానం ఇవ్వడం ప్రజాస్వామ్య బాధ్యత.



### అన్నా హజారే ఉద్యమం.. నేటి పరిస్థితి

దేశ ప్రజలకు ఇప్పటికీ అన్నా హజారే అవినీతి వ్యతిరేక ఉద్యమం గుర్తుంది. ఆ ఉద్యమం దేశ రాజకీయాలను కుదిపేసింది. అవినీతి వ్యతిరేక నినాదం ప్రజల్లో అపారమైన స్పందన తెచ్చింది. ఆ ఉద్యమం ప్రభావంతోనే రాజకీయాల్లో పెద్ద మార్పులు చోటు చేసుకున్నాయని విశ్లేషకులు చెబుతుంటారు.
అవినీతి వ్యతిరేక పోరాటాన్ని ప్రధాన రాజకీయ అంశంగా మలుచుకుని ప్రజల మద్దతు పొందిన బీజేపీ, నేడు విద్యా వ్యవస్థలో పారదర్శకత కోరుతూ జరుగుతున్న ఉద్యమంపై అదే సున్నితత్వాన్ని ప్రదర్శిస్తున్నదా? అనే ప్రశ్న సహజంగానే తలెత్తుతోంది.
ప్రజల ఆగ్రహాన్ని అర్థం చేసుకుని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ప్రజల ఆందోళనను వినడానికి కూడా అంతే సిద్ధంగా ఉండాలి.

### విద్యను వ్యాపారంగా మార్చితే...

ప్రస్తుతం దేశంలో విద్య క్రమంగా కార్పొరేట్ వ్యాపార ప్రభావంలోకి వెళ్లిందనే విమర్శలు చాలా కాలంగా ఉన్నాయి. కోచింగ్ పరిశ్రమ, భారీ ఫీజులు, ర్యాంకుల పోటీ, పరీక్షల చుట్టూ తిరిగే ఆర్థిక ప్రయోజనాలు——ఇవి విద్యను హక్కు నుంచి మార్కెట్ వస్తువుగా మార్చేస్తున్నాయని అనేక విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు.

### ప్రశ్నాపత్రం లీక్ అయితే అత్యధికంగా నష్టపోయేది ఎవరు?

రోజూ కూలి చేసి పిల్లలను చదివించే తల్లిదండ్రులు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు.
గ్రామీణ, పేద కుటుంబాల పిల్లలు.
వారి ఏడాది శ్రమ ఒక్క క్షణంలో విలువ కోల్పోతుంది.

అందుకే వాంగ్‌చుక్ పోరాటం కేవలం ఒక పరీక్ష కోసం కాదు; విద్యలో సమానత్వం, పారదర్శకత, ప్రజా బాధ్యత కోసం.
ప్రతిపక్షాల సంఘీభావం... ప్రభుత్వానికి సందేశం
వాంగ్‌చుక్ ఆరోగ్యం విషమిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలు, విద్యార్థి సంఘాలు, సామాజిక సంస్థలు, విద్యావేత్తలు ఆయనకు మద్దతు ప్రకటిస్తున్నాయి. రాజకీయ భేదాలు ఉన్నా, ఆయన లేవనెత్తిన అంశాలపై చర్చ జరగాలని కోరుతున్నాయి.
ఇలాంటి సందర్భంలో ప్రభుత్వం కూడా రాజకీయ వాదనలకు అతీతంగా స్పందించి, విద్యా వ్యవస్థలోని లోపాలపై స్వతంత్ర విచారణ చేపట్టడం, బాధ్యులపై చర్యలు తీసుకోవడం, పరీక్షా విధానంలో సంస్కరణలు చేపట్టడం అవసరం.

## అంతర్మథనం

వార్త వెనుక వాస్తవం... (కొనసాగింపు)



✍ బిజిగిరి శ్రీనివాస్
సంపాదకులు – నినాదం

### మేధావుల స్వరాన్ని విస్మరించే సమాజం...

చరిత్ర చెబుతోంది——సమాజంలో ముందుగా ప్రమాదాన్ని గుర్తించేది చాలాసార్లు మేధావులే. వారు లేవనెత్తే ప్రశ్నలు వెంటనే అందరికీ అర్థం కాకపోవచ్చు. కానీ కాలమే వాటి ప్రాముఖ్యతను నిరూపిస్తుంది.
ప్రజాస్వామ్యంలో మేధావుల గొంతును వినకపోవడం అంటే విమర్శను అణచివేయడం మాత్రమే కాదు; భవిష్యత్తు సమస్యలను నిర్లక్ష్యం చేయడం కూడా.

విద్య అనేది మార్కెట్ సరుకు కాదు. అది సమాజ సంపద.
పరీక్ష అనేది పోటీ మాత్రమే కాదు; ప్రతి విద్యార్థి శ్రమకు ఇచ్చే గుర్తింపు.
ఆ శ్రమకు అన్యాయం జరిగితే అది వ్యక్తిగత నష్టం కాదు——సామాజిక అన్యాయం.
అందుకే ప్రజా విద్యను బలోపేతం చేయడం, పరీక్షా వ్యవస్థను పారదర్శకంగా ఉంచడం, కార్పొరేట్ ప్రయోజనాల కంటే విద్యార్థుల ప్రయోజనాలను ముందుంచడం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత.

సోనం వాంగ్‌చుక్ నిరాహార దీక్ష ఒక వ్యక్తి పోరాటం కాదు. అది దేశ విద్యా వ్యవస్థలో నమ్మకాన్ని పునరుద్ధరించాలనే పిలుపు.

ఆయన ఆరోగ్యం క్షీణిస్తున్న సమయంలో ప్రభుత్వం తక్షణమే వైద్య పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో ఆయన లేవనెత్తిన అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి. ఉద్యమాన్ని నిర్లక్ష్యం చేయడం సమస్యను పరిష్కరించదు; ప్రజల అనుమానాలను మాత్రమే పెంచుతుంది.

**ఒక మేధావి ప్రాణం కంటే పెద్దది ఏ ప్రభుత్వ ప్రతిష్ఠా కాదు.
ఒక విద్యార్థి భవిష్యత్తు కంటే గొప్పది ఏ రాజకీయమూ కాదు.
ప్రశ్నలు అడిగే గొంతులను వినడమే ప్రజాస్వామ్యం; వాటిని పట్టించుకోకపోవడం ప్రజాస్వామ్యానికే పరీక్ష.**

# నదీతీర నాగరికతకు అద్దం పడుతున్న కృష్ణ శిలలు

### ధర్మపురి ప్రాచీన వైభవాన్ని చాటుతున్న నూతన ఆవిష్కరణలు

**ధర్మపురి క్షేత్రంలో వెలుగుచూస్తున్న నరసింహ శిల్పకళా వైభవం... ధర్మపురి ఆధ్యాత్మిక వారసత్వానికి గోదావరి సజీవ సాక్ష్యం**

**గోదావరి గర్భంలో వెలుగుచూస్తున్న ధర్మపురి ప్రాచీన వైభవం: తరాల చరిత్రకు, నరసింహారాధనకు గోదావరి సజీవ సాక్ష్యం**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపంగా, నిరంతర ఆధ్యాత్మిక ప్రవాహానికి నిలయంగా భాసిల్లుతోంది జగిత్యాల జిల్లాలోని పుణ్యక్షేత్రం ధర్మపురి. దక్షిణ వాహినిగా ప్రవహించే పవిత్ర గోదావరి నదీ తీరాన వెలసిన ఈ పరమ పావన క్షేత్రం సనాతన హిందూ ధర్మంలోని వైష్ణవ, శైవ, శాక్త సాంప్రదాయాల త్రివేణీ సంగమంగా విరాజిల్లుతోంది. అనాది కాలం నుంచి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆరాధనకు పట్టుకొమ్మగా నిలిచిన ఈ చారిత్రక నగరం, తాజాగా గోదావరి నదీ గర్భం నుంచి వెలుగుచూసిన అపురూప శిల్ప సంపదతో దేశ వ్యాప్తంగా ఉన్న చరిత్ర పరిశోధకులు, పురావస్తు నిపుణులు మరియు భక్తుల దృష్టిని ఆకర్షించింది. ధర్మపురి పట్టణ పరిధిలోని గోదావరి నదిలో ఇటీవల సోమవారం నాడు సుమారు మూడు అడుగుల ఎత్తు కలిగిన అద్భుతమైన శ్రీనరసింహస్వామి రాతి విగ్రహం లభించడం స్థానికులను, చరిత్రకారులను ఆనందాశ్చర్యాలలో ముంచెత్తింది. శిల్పకళా వైభవానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన ఈ విగ్రహంలో స్వామివారికి కుడివైపున సకల శాస్త్ర పారంగతుడు వాయు సుతుడు హనుమంతుడు, ఎడమ వైపున శ్రీమహావిష్ణువు వాహనం,
పక్షిరాజైన గరుత్మంతుడు కొలువై ఉండగా, ఇరువైపులా వైకుంఠ ద్వారపాలకులైన జయ, విజయుల ప్రతిరూపాలు అత్యంత నైపుణ్యంతో చెక్కబడి ఉన్నాయి. ఈ అపురూప శిల్పాన్ని స్థానికులు , భక్తులు నది నుంచి సురక్షితంగా వెలికితీసి, సాంప్రదాయబద్ధంగా జలాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంఘటన కేవలం ఒక విగ్రహం దొరికిన సాధారణ ఉదంతం కాదు, ఇది శతాబ్దాల కాల గర్భంలో కలిసిపోయిన ధర్మపురి సాంస్కృతిక వైభవానికి, ఆధ్యాత్మిక వారసత్వానికి లభించిన సజీవ చారిత్రక ఆధారంగా నిలుస్తుంది.

ధర్మపురి క్షేత్ర పూర్వాపరాలను నిశితంగా పరిశీలిస్తే, గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఈ పరిసరాల నాగరికతకు ప్రాణధారగా నిలిచిన విషయం స్పష్టమవుతుంది. సుమారు 1,465 కిలోమీటర్ల పొడవునా ప్రవహిస్తూ, మూడు లక్షల చదరపు కిలోమీటర్లకు పైగా విస్తీర్ణంలో ఉన్న గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎన్నో సామ్రాజ్యాలు వర్ధిల్లాయి. ఈ క్రమంలోనే ధర్మపురి క్షేత్రం శాతవాహనులు, బాదామి మరియు కళ్యాణి చాళుక్యులు, రాష్ట్రకూటులు, కాకతీయులతో పాటు విజయనగర సామ్రాజ్య చక్రవర్తుల కాలంలో అత్యంత ప్రముఖ ఆధ్యాత్మిక, విద్యా కేంద్రంగా వికసించింది. చరిత్రకారుల పరిశోధనల ప్రకారం, ఈ ప్రాంతంలో వందల సంవత్సరాలకు పైగా నరసింహారాధన నిరంతరాయంగా, అవిచ్ఛిన్నంగా కొనసాగుతోంది. ఇక్కడి ఆలయాల నిర్మాణాలు, శిల్పాల శైలి, శాసనాలు, శతాబ్దాలుగా సాగుతున్న వైశాఖమాస బ్రహ్మోత్సవాలు, నరసింహ నవరాత్రులు, జయంతి వేడుకలు, వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు, మరియు ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి జరిగే గోదావరి పుష్కరాలు ఈ క్షేత్ర విశిష్టతను విశ్వవ్యాప్తం చేశాయి. ఒక్కో పుష్కరాల సమయంలో కేవలం ధర్మపురి ఘాట్ల వద్దే దాదాపు 20 నుండి 30 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకోవడం ఇక్కడి భక్తి ప్రపత్తులకు నిదర్శనం.

గోదావరి నదిలో తాజాగా లభించిన ఈ కృష్ణశిలా విగ్రహం శిల్పకళా రంగంలో అత్యంత అరుదైనదిగా నిపుణులు కొనియాడుతున్నారు. వైష్ణవ సాంప్రదాయంలో నరసింహస్వామి విగ్రహంతో పాటు ఒకే శిలపై హనుమంతుడు మరియు గరుత్మంతుడు ఇద్దరూ చెక్కబడి ఉండటం అత్యంత అరుదైన ప్రక్రియగా భావిస్తారు. సాధారణంగా గరుడుడు వైష్ణవ శిల్పాలలో అంతర్భాగంగా ఉంటే, హనుమంతుడు రామావతారానికి ప్రతీకగా ఉంటాడు. అయితే ఈ విగ్రహంలో హరిహరనాథ తత్వాన్ని స్మరిస్తూ, భక్తాంజలి ఘటిస్తున్న హనుమ, గరుడులను ఇరుపక్కలా మలిచి, వారి కింద భాగంలో శంఖు చక్రాలు చేతబూనిన జయవిజయులను ద్వార పాలకులుగా ప్రతిష్ఠించడం ఆనాటి శిల్పుల అసమాన మేధస్సుకు, సమన్వయ శైలికి మచ్చుతునక. ఈ శిల్పంలోని కనుముక్కు తీరు, శిరస్సుపై ఉన్న కిరీటధారణ, వక్షస్థలంలోని ఆభరణాల అమరిక, చేతుల భంగిమలు మధ్యయుగ కాలానికి చెందిన, ముఖ్యంగా చాళుక్య లేదా కాకతీయ కాలపు శిల్పకళా సంప్రదాయాన్ని (క్రీ.శ. 11–13 శతాబ్దాలు) పోలి ఉన్నాయి. అయినప్పటికీ, దీని ఖచ్చితమైన పురాతనత్వాన్ని తేల్చడానికి శాస్త్రీయ కార్బన్ డేటింగ్ మరియు పురావస్తు శాఖ వారి క్షేత్రస్థాయి పరిశీలనలు అత్యంత ఆవశ్యకం.

ధర్మపురి తీరంలో ఇటువంటి చారిత్రక విగ్రహాలు వెలుగు చూడటం ఇదే మొదటిసారి కాదు. గత చరిత్రను తిరగేస్తే, గోదావరి నది మరియు ఉసిరిక చెట్ల వాగు సంగమించే పవిత్ర త్రివేణి లాంటి ప్రాంతంలో కూడా గతంలో ఒక సుందర నరసింహస్వామి విగ్రహం లభించింది. అదేవిధంగా, గోదావరి నదిలో అంతర్భాగంగా ఉండి ఎల్లప్పుడూ నీటితో నిండి ఉండే బ్రహ్మగుండం పుష్కరిణి ప్రాంతంలో, ఒకసారి నీటిమట్టం పూర్తిగా అడుగంటినప్పుడు అత్యంత భీకరమైన, అరుదైన ఉగ్ర నరసింహస్వామి విగ్రహం బయటపడింది. హిరణ్య కశ్యపుడిని తన తొడలపై పడుకోబెట్టుకుని, వాడి వజ్ర నఖాలతో ఉదరాన్ని చీలుస్తున్న ఆ భీకర రూపం, రౌద్ర రసాన్ని శిల్పంలో ఎలా పండించవచ్చో చూపిన అద్భుత సృష్టి. భారతీయ శిల్ప శాస్త్రంలోనే అత్యంత శక్తివంతమైన రూపంగా పండితులు అభివర్ణించిన ఆ ఉగ్రనరసింహ విగ్రహాన్ని ప్రస్తుతం ధర్మపురిలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భద్రపరిచి, భక్తుల సందర్శనార్థం ఉంచారు.

వరుసగా జరుగుతున్న ఈ చారిత్రక ఆవిష్కరణలు గోదావరి నదీగర్భంలో ఇంకా ఎన్నో పురాతన ఆలయాల పునాదులు, శాసనాలు, విగ్రహాలు, పూజా ద్రవ్యాలు దాగి ఉన్నాయనే నమ్మకానికి గట్టి బలాన్ని చేకూరుస్తున్నాయి. చరిత్ర పుటలను నిశితంగా పరిశీలిస్తే, గతంలో సంభవించిన తీవ్రమైన వరదలు, ప్రకృతి వైపరీత్యాలు, నది తన ప్రవాహ మార్గాన్ని మార్చుకోవడం వంటి సహజ కారణాలతో పాటు, మధ్యయుగంలో దక్షిణ భారతదేశంపై జరిగిన ముస్లిం దండయాత్రలు, ముఖ్యంగా బహమనీ సుల్తానులు మరియు ఔరంగజేబు కాలంలో దేవాలయాలపై జరిగిన దాడులు ప్రధాన కారణాలుగా కనిపిస్తాయి. ఆయా కాలాల్లో పరమతస్థుల దండయాత్రల నుండి, విగ్రహాల ధ్వంసం నుండి తమ ఆరాధ్య దైవాలను కాపాడుకోవడానికి స్థానిక పూజారులు, రాజులు, పరమ భక్తులు గర్భగుడిలోని మూలవిరాట్లను రాత్రికి రాత్రే తరలించి సురక్షితంగా గోదావరి నది అడుగున లేదా బ్రహ్మగుండం నీటిలో దాచిపెట్టేవారని, లేదా బి విగ్రహాలను గోదావరి నదిలో ఉంచే సాంప్రదాయం పాటించారని
జన శ్రుతులు, చారిత్రక కథనాలు చెబుతున్నాయి. తరతరాలుగా ప్రచారంలో ఉన్న ఈ ఐతిహ్యాలకు, ఇప్పుడు వరుసగా లభిస్తున్న విగ్రహాలు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తూ చరిత్రను పునర్లిఖించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయి.

ప్రస్తుతం ధర్మపురి క్షేత్రంలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి (నవనారసింహ రూపాలలో ఒకటైన యోగ నరసింహ రూపం), ఉగ్ర నరసింహ స్వామి ఆలయాలతో పాటు దక్షిణామూర్తిగా ప్రసిద్ధి చెందిన శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం, బ్రహ్మదేవుని, యమధర్మరాజు ఆలయాలు భక్తులకు కల్పవల్లిగా నిలుస్తున్నాయి. ఇంతటి ఘనచరిత్ర కలిగిన ఈ పుణ్యస్థలిలో లభించే ప్రతి పురావస్తువును కేవలం భక్తి కోణంలోనే కాకుండా చారిత్రక ఆధారాలుగా చూడవలసి ఉంది. ఇందుకోసం భారత పురావస్తు సర్వే, తెలంగాణ రాష్ట్ర పురావస్తు శాఖ మరియు వివిధ విశ్వవిద్యాలయాల చరిత్ర పరిశోధక విభాగాలు సంయుక్తంగా ధర్మపురి పరివాహక ప్రాంతంలో ఒక సమగ్ర శాస్త్రీయ సర్వేను ప్రారంభించాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలైన సబ్-బాటమ్ ప్రొఫైలింగ్ (జలాంతర్గామి స్కానింగ్), గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ (GPR) టెక్నాలజీ, సోనార్ వ్యవస్థలను ఉపయోగించి నది అడుగు భాగాన్ని శోధిస్తే, కాలగర్భంలో కలిసిపోయిన ఎన్నో శతాబ్దాల నాటి కట్టడాలు, నాణేలు, తామ్ర శాసనాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

ఇలా నది నుంచి వెలికితీసిన పురాతన విగ్రహాల సంరక్షణ విషయంలో అత్యంత జాగ్రత్తలు వహించాల్సి ఉంది. సాధారణంగా భక్తులు భక్తి శ్రద్ధలతో వాటికి రసాయన రంగులు వేయడం లేదా సిమెంట్ అరుగులపై ప్రతిష్ఠించడం చేస్తుంటారు. కానీ శిల్పకళా విలువలు దెబ్బతినకుండా ఉండాలంటే, విగ్రహాలపై శతాబ్దాలుగా పేరుకుపోయిన కాల్షియం కార్బోనేట్ పొరలను, మట్టి గుర్తులను పురావస్తు రసాయన శాస్త్రవేత్తల పర్యవేక్షణలో మృదువైన రసాయనాలతో మాత్రమే శుభ్రం చేయాలి. విగ్రహం లభించిన గోదావరి తీర ప్రాంతాన్ని పురావస్తు సంరక్షిత ప్రాంతంగా ప్రకటించి, అక్కడ తవ్వకాలు జరపాలి. ధర్మపురి వైభవాన్ని భావితరాలకు సగర్వంగా చాటిచెప్పడానికి ఒక అంతర్జాతీయ స్థాయి పురావస్తు మ్యూజియం ఏర్పాటు చేయడం అత్యంత సమయోచితమైన చర్య అవుతుంది. ఇప్పటివరకు లభించిన విగ్రహాలు, పూర్వపు రాజులు ఇచ్చిన దానశాసనాల ప్రతిరూపాలు, ప్రాచీన తాళపత్ర గ్రంథాలను ఒకే చోట చేర్చి ప్రదర్శిస్తే, అది అటు ఆధ్యాత్మిక పర్యాటకాన్ని, ఇటు చారిత్రక పరిశోధనలను సమాంతరంగా ప్రోత్సహిస్తుంది. ఇది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను మెరుగు పరచడమే కాకుండా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊతాన్ని ఇస్తుంది.

గోదావరి గర్భం నుంచి ఉద్భవించిన ఈ నరసింహస్వామి విగ్రహం కేవలం ఒక రాతి శిల్పమో, నల్లరాతి నిర్మాణమో కాదు; అది తెలుగు నేల యొక్క అద్భుత శిల్పకళా చాతుర్యానికి, తరాల నాటి భక్తి సంస్కృతికి మరియు మన పూర్వీకుల నాగరికతకు అద్దం పట్టే అమూల్యమైన జాతీయ సంపద. ప్రతి శిల్పం వెనుక ఒక సామ్రాజ్యపు కథ ఉంటుంది, ఒక కళాకారుడి శ్వాస ఉంటుంది, ఒక యుగం నాటి సంస్కృతి దాగి ఉంటుంది. ఈ చారిత్రక వారసత్వాన్ని కాపాడుకోవడం, సంరక్షించి రాబోయే తరాలకు అందించడం కేవలం ప్రభుత్వ దేవాదాయ శాఖకో, పురావస్తు శాఖకో పరిమితమైన విధి కాదు; అది ప్రతి ఒక్క పౌరుడి, భక్తుడి ఉమ్మడి బాధ్యత. ధర్మపురి గోదావరి మాత తన గర్భంలో ఇంకా ఎన్నెన్నో చారిత్రక రహస్యాలను, నిగూఢ సత్యాలను దాచుకుందనే వాస్తవాన్ని ఈ నూతన ఆవిష్కరణ నిరూపించింది. ఆ రహస్యాలను శాస్త్రీయంగా ఛేదించి, వెలుగులోకి తెచ్చినప్పుడే భారతదేశ ఆధ్యాత్మిక, చారిత్రక పటంలో ధర్మపురి క్షేత్రం అత్యున్నత శిఖరాలపై విరాజిల్లడం ఖాయం.

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**



# ఈ వ్యాధులతో పురుషుల ఆరోగ్యానికి ముప్పు

**జాగ్రత్తలు పాటించాల్సిందే అంటున్న వైద్యులు..**

దేశంలో పురుషుల ఆరోగ్యానికి అతిపెద్ద ముప్పుగా గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులు కారణమవున్నాయి. మారుతున్న జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పొగాకు వినియోగం, శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిడి వంటి కారణాల వల్ల ఈ వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా వీటిని చాలావరకు నివారించవచ్చని సూచిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న మరణాల్లో సుమారు 74 శాతం అంటువ్యాధులు కాని వ్యాధుల కారణంగానే సంభవిస్తున్నాయి. వీటిలో గుండె సంబంధిత వ్యాధులే అత్యధికంగా ప్రాణాలు తీస్తున్నాయి. దేశంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. గుండె జబ్బులతోపాటు మధుమేహం, నివారించగలిగే అనేక రకాల క్యాన్సర్ కేసులు ఆందోళనకరంగా పెరుగుతున్నాయి.

## హైదరాబాద్‌లో ఘనంగా ముగిసిన
# అంతర్జాతీయ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్









**హైదరాబాద్ బ్యూరో,జూలై 18, (నినాదం) :** హుస్సేన్‌సాగర్‌లోని ఈఎంఈ సెయిలింగ్ అసోసియేషన్ (EMESA) వేదికగా నిర్వహించిన 1వ ఐఎల్‌సీఏ ఓపెన్ ఇండియా ఇంటర్నేషనల్ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్ మరియు వైఏఐ 40వ హైదరాబాద్ సెయిలింగ్ వీక్–2026 శనివారం ఘనంగా ముగిశాయి.ముగింపు కార్యక్రమానికి ఎంసీఎంఈ కమాండెంట్, కార్ప్స్ ఆఫ్ ఈఎంఈ కల్నల్ కమాండెంట్, ఈఎంఈఎస్ఏ కమోడోర్ లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్ష్నే (ఏ వి ఎస్ ఎం , వి ఎస్ ఎం )ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హుస్సేనస ాగరలో భారతదేశపు తొలి అంతర్జాతీయ ఐఎల్‌సీఏ ఓపెన్ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌ను విజయవంతంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. నాలుగు దశాబ్దాలుగా ఈఎంఈఎస్ఏ భారత సెయిలింగ్ క్రీడాభివృద్ధికి విశేష కృషి చేస్తూ ఒలింపియన్లు, అర్జున అవార్డు గ్రహీతలను తీర్చిదిద్దిందని తెలిపారు. సెయిలింగ్ క్రీడ క్రమశిక్షణ, సహనం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. పాల్గొనడమే నిజమైన విజయం అని, భవిష్యత్తులో ఈ టోర్నీకి మరింత అంతర్జాతీయ ఆదరణ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎంసీఎంఈ ఆధ్వర్యంలో, ఐఎల్‌సీఏ మరియు వైఏఐ సహకారంతో నిర్వహించిన ఈ ఛాంపియన్‌షిప్‌లో 19 మహిళలు సహా మొత్తం 124 మంది సెయిలర్లు, 19 సెయిలింగ్ క్లబ్‌లు, సంస్థలు, సైన్యం, నౌకాదళం, పౌర సెయిలింగ్ సంస్థలు మరియు విదేశీ క్రీడాకారులు పాల్గొన్నారు. ఐఎల్‌సీఏ–7, ఐఎల్‌సీఏ–6 (పురుషులు, మహిళలు), ఐఎల్‌సీఏ–4 (బాలురు, బాలికలు)విభాగాల్లో పోటీలు నిర్వహించగా, హైదరాబాద్‌ను దేశంలోని ప్రముఖ సెయిలింగ్ కేంద్రంగా మరోసారి నిలబెట్టాయి.

# వర్షాకాలంలో పిల్లలకు అంటువ్యాధుల ముప్పు

## ఆరోగ్యం పట్ల జాగ్రత్త.. ఈ సూచనలు పాటిస్తే సురక్షితం

***వర్షాకాలం పిల్లలకు ఎంతో ఇష్టమైన సీజన్ అయినప్పటికీ, ఇదే సమయంలో అనేక అంటువ్యాధుల ముప్పు కూడా పెరుగుతుంది. అధిక తేమ, నిల్వ నీరు, కలుషిత ఆహారం, కలుషిత తాగునీరు, ఎక్కువసేపు ఇంట్లో గడపడం వంటి కారణాల వల్ల వైరస్‌లు, బ్యాక్టీరియా, ఫంగస్‌లు, దోమలు వేగంగా వ్యాపిస్తాయి. ఫలితంగా వైరల్ జ్వరం, శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు, డయేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, కళ్ల కలక (కంజంక్టివైటిస్), చర్మ వ్యాధులతో బాధపడే చిన్నారుల సంఖ్య వర్షాకాలంలో పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పిల్లల్లో రోగనిరోధక శక్తి పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల వారు ఇలాంటి ఇన్‌ఫెక్షన్లకు త్వరగా గురవుతుంటారు. పాఠశాలలు, డే కేర్ కేంద్రాలు, ఆట వస్తువులు, బహిరంగ ప్రదేశాల ద్వారా సూక్ష్మక్రిములు సులభంగా వ్యాపిస్తాయి. అందువల్ల వ్యక్తిగత పరిశుభ్రత, సురక్షితమైన ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు, దోమల నియంత్రణ, వయస్సుకు తగిన టీకాలు వేయించుకోవడం ద్వారా చాలా వరకు వరాకాల వ్యాధులను నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.***

**తేమ, నీరు నిల్వ లేకుండా చూడాలి..**

వర్షాకాలంలో వాతావరణంలో తేమ అధికంగా ఉండటంతో వైరస్‌లు, బ్యాక్టీరియా ఎక్కువసేపు జీవించే అవకాశం ఉంటుంది. కుండీలు, టైర్లు, బకెట్లు, నిర్మాణ ప్రదేశాలు వంటి చోట్ల నిలిచిపోయే నీటిలో దోమలు వేగంగా పెరిగి డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులను వ్యాప్తి చేస్తాయి. భారీ వర్షాల కారణంగా తాగునీరు కలుషితం కావడంతో డయేరియా, గ్యాస్ట్రో ఎంటరైటిస్, టైఫాయిడ్, హెపటైటిస్–ఎ వంటి వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. తడి దుస్తులు, తడి చెప్పులు ఎక్కువసేపు ధరించడం వల్ల ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం కూడా అధికమవుతుంది. వర్షాకాలంలో పిల్లల్లో ఎక్కువగా కనిపించే వ్యాధుల్లో జలుబు, ఇన్‌ఫ్లుయెంజా వంటి శ్వాసకోశ వైరల్ ఇన్‌ఫెక్షన్లు ప్రధానమైనవి. జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడం, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. కలుషిత ఆహారం లేదా నీటి వల్ల డయేరియా, గ్యాస్ట్రో ఎంటరైటిస్, టైఫాయిడ్, హెపటైటిస్–ఎ వచ్చే ప్రమాదం ఉంటుంది. చిన్నారుల్లో డీహైడ్రేషన్ త్వరగా వచ్చే అవకాశం ఉండటంతో వెంటనే ద్రవాలు ఇవ్వడం అవసరం.

**దోమల నుంచి రక్షణ..**

డెంగ్యూ, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు కూడా ఈ కాలంలో ఎక్కువగా కనిపిస్తాయి. అధిక జ్వరం, తీవ్రమైన ఒళ్లునొప్పులు, తలనొప్పి, చర్మంపై దద్దుర్లు, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్నిసార్లు డెంగ్యూ తీవ్రరూపం దాల్చి ఆసుపత్రిలో చికిత్స అవసరమవుతుంది. తడి



దుస్తులు, తడి చెప్పులు ఎక్కువసేపు ధరించడం వల్ల ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు, అథ్లెట్స్ ఫుట్, చర్మ దద్దుర్లు, బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే పాఠశాలలకు వెళ్లే పిల్లల్లో కంజంక్టివైటిస్ కూడా సులభంగా వ్యాపిస్తుంది. వర్షాకాలంలో పిల్లలను ఆరోగ్యంగా ఉంచేందుకు తరచూ చేతులను సబ్బుతో కడుక్కునే అలవాటు చేయాలి. ముఖ్యంగా భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత, బయట ఆడుకుని వచ్చిన తర్వాత, దగ్గిన లేదా తుమ్మిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం ద్వారా డయేరియా, శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**తాగునీటి విషయంలో..**

పిల్లలకు ఎల్లప్పుడూ మరిగించి చల్లార్చిన లేదా ఫిల్టర్ చేసిన తాగునీరు మాత్రమే ఇవ్వాలి. నీటిని నిల్వ చేసే పాత్రలు శుభ్రంగా, మూతపెట్టి ఉంచాలి. డయేరియా వచ్చినప్పుడు డీహైడ్రేషన్ రాకుండా వెంటనే ఓఆర్ఎస్ (ORS) ద్రావణం ఇవ్వాలి. వర్షాకాలంలో బయట లభించే ఆహారం, మూతలేని వీధి ఆహారం, ముందుగా కోసి ఉంచిన పండ్లు, ఎక్కువసేపు నిల్వ చేసిన ఆహారాన్ని పిల్లలకు ఇవ్వకపోవడం మంచిది. ఇంట్లో తాజాగా వండిన ఆహారం, బాగా కడిగిన పండ్లు, కూరగాయలే సురక్షితమైన ఎంపిక. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రతి వారం కూలర్లు, బకెట్లు, పూల కుండీలు, టైర్లు, టెర్రస్‌లను శుభ్రం చేయాలి. పిల్లలకు పూర్తి చేతుల దుస్తులు వేయించడం, దోమతెరలు లేదా పిల్లలకు అనువైన దోమల నివారణ లోషన్లు ఉపయోగించడం ద్వారా డెంగ్యూ వంటి వ్యాధులను నివారించవచ్చు. వర్షంలో తడిసిన వెంటనే పిల్లల దుస్తులు, చెప్పులు మార్చాలి. ముఖ్యంగా కాళ్ల వేళ్ల మధ్య భాగాన్ని పూర్తిగా తుడిచి పొడిగా ఉంచాలి. వర్షపు నీరు లేదా వరద నీటిలో చెప్పులు లేకుండా నడవకుండా జాగ్రత్త పడాలి.

**ముందే చికిత్సను ప్రారంభిస్తే..**

ముఖ్యంగా డెంగ్యూ వంటి వ్యాధుల్లో ముందస్తుగా చికిత్స ప్రారంభిస్తే తీవ్రమైన సమస్యలను నివారించే అవకాశం ఉంటుంది. వర్షాకాలంలో కొన్ని సాధారణ జాగ్రత్తలు పాటించడం ద్వారా పిల్లలను చాలా వరకు వైరల్, దోమల ద్వారా వ్యాపించే, నీటి ద్వారా సంక్రమించే, ఫంగల్ ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షించవచ్చు. పరిశుభ్రత, సురక్షితమైన ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు, దోమల నియంత్రణ, సమతుల ఆహారం, అవసరమైనప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం వంటి అలవాట్లను కుటుంబంలో భాగం చేస్తే పిల్లలు ఆరోగ్యంగా, సురక్షితంగా వర్షాకాలాన్ని ఆస్వాదించగలుగుతారు.

**అన్ని టీకాలు తప్పనిసరి..**

పిల్లలకు వయస్సుకు అనుగుణంగా అన్ని టీకాలు తప్పనిసరిగా వేయించాలి. అవసరమైతే వైద్యుల సూచన మేరకు సీజనల్ ఫ్లూ వ్యాక్సిన్ కూడా వేయించుకోవచ్చు. ముఖ్యంగా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది. రోగనిరోధక శక్తిని మెరుగుపర్చేందుకు ఉసిరి, జామ, నారింజ వంటి విటమిన్–సీ అధికంగా ఉండే పండ్లు, గుడ్లు, పప్పులు, పాలు, తక్కువ కొవ్వు ఉన్న మాంసాహారం, ఆకుకూరలు, నట్స్, విత్తనాలు, తగినంత నీరు ఆహారంలో భాగం చేయాలి. శిశువులకు తల్లిపాలు ఇవ్వడం కొనసాగించాలని నిపుణులు సూచిస్తున్నారు. తల్లిపాలల్లో ఉండే యాంటీబాడీలు చిన్నారులను అనేక ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. పిల్లలకు 48 నుంచి 72 గంటలకు మించి జ్వరం కొనసాగినా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నిరంతర వాంతులు, తీవ్రమైన డయేరియా లేదా మలంలో రక్తం, మూత్రం తగ్గిపోవడం, డీహైడ్రేషన్ లక్షణాలు, అధిక నిద్రమత్తు, అయోమయం, జ్వరంతో పాటు దద్దుర్లు, చిగుళ్లు లేదా ముక్కు నుంచి రక్తస్రావం, తీవ్రమైన కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.





# తొలి త్రైమాసిక ఫలితాల ప్రకటన

## పీఎన్‌బీ ట్రిపుల్ ధమాకా.. అదరగొట్టిన యాక్సిస్, కోటక్

ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకులు యాక్సిస్, కోటక్ మహీంద్రా, ప్రభుత్వ రంగ బ్యాంక్ పంజాబ్ నేషనల్ బ్యాంకు ఈ ఏడాది తొలి త్రైమాసిక ఫలితాను ప్రకటించాయి. పీఎన్‌బీ మూడింతల నికర లాభాన్ని నమోదు చేయడం విశేషం. యాక్సిస్, కోటక్ బ్యాంక్‌ల ఫలితాలు కూడా సానుకూలంగా వచ్చాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ లాభం రూ.5,253 కోట్లు ప్రభుత్వ రంగానికి చెందిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ తొలి త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. ఏప్రిల్– జూన్ త్రైమాసికంలో నికర లాభం రూ.5,253 కోట్లుగా నమోదు చేసింది. గతేడాది నమోదైన రూ.1,675 కోట్లతో పోలిస్తే మూడింతలు పెరగడం గమనార్హం. మొత్తం ఆదాయం రూ.37,231 కోట్లకు చేరింది. నికర వడ్డీ ఆదాయం రూ.31,964 కోట్ల నుంచి రూ.32,897 కోట్లుగా నమోదైంది. యాక్సిస్ బ్యాంక్ లాభం రూ.7,632.31 కోట్లు ప్రముఖ ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంక్ ఈ ఏడాది తొలి త్రైమాసికంలో (ఏప్రిల్– జూన్) రూ. 7,632.31 కోట్ల ఏకీకృత నికరలాభాన్ని నమోదు చేసింది. గతేడాది నమోదైన





రూ. 6,243.72 కోట్లతో పోలిస్తే 22.23 శాతం అధికం. స్టాండలోన్ ప్రాతిపదికన చూస్తే 23 శాతం వృద్ధి చెంది రూ.7,114 కోట్లు నికర లాభాన్ని నమోదు చేసింది. నికర వడ్డీ ఆదాయం 8 శాతం పెరిగి రూ.14,646 కోట్లకు చేరింది. నికర వడ్డీ మార్జిన్ 3.80 నుంచి 3.46 శాతానికి పడిపోయింది. కార్పొరేట్ రుణాలు 38 శాతం, రిటైల్ లోన్స్ 8 శాతం మేర వృద్ధి చెందాయి. భౌగోళిక రాజకీయ పరిస్థితుల దృష్ట్యా గత త్రైమాసికంలో ఏర్పాటు చేసిన రూ. 2,001 కోట్ల అదనపు ఏకకాల నిధులను జూన్ త్రైమాసికంలో నిధుల ఉపసంహరణ లేకుండా కొనసాగిస్తున్నట్లు బ్యాంక్ తెలిపింది. కోటక్ మహీంద్రా.. ప్రైవేట్ రంగ బ్యాంక్ కోటక్ మహీంద్రా తొలి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. జూన్ త్రైమాసికంలో రూ.5,480.46 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదేకాలంలో నమోదైన 4,472.18 కోట్లతో పోలిస్తే 22.55 శాతం అధికం. స్టాండలోన్ ప్రాతిపదికన చూస్తే నికర లాభం రూ.3,281.68 కోట్ల నుంచి రూ.4,122.96 కోట్లకు చేరింది. నికర వడ్డీ ఆదాయం 9 శాతం పెరిగి రూ.7,928 కోట్లుగా నమోదు చేసింది. నికర వడ్డీ మార్జిన్ 4.65 నుంచి 4.53 శాతానికి పెరిగింది. బ్యాంక్ మొత్తం డిపాజిట్లు 14 శాతం పెరిగి రూ. 5.59 లక్షల కోట్లు కాగా, ప్రస్తుత కరెంట్ డిపాజిట్లు 15 శాతం వృద్ధి చెంది రూ.78,107 కోట్లకు పెరిగాయి.

# ఐపీవో బాటలో మేక్ మై ట్రిప్ ఇండియా





ట్రావెల్ బుకింగ్ ప్లాట్‌ఫాం మేక్‌మైట్రిప్ ఇండియా (ఎంఎంటీ ఇండియా) పబ్లిక్ ఇష్యూ సన్నాహాల్లో ఉంది. ఇందుకు సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి కాన్ఫిడెన్షియల్ ప్రాతిపదికన ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను సమర్పించింది. దీని ప్రకారం.. కంపెనీ మాతృ సంస్థ మేక్‌మైట్రిప్, దాని అనుబంధ సంస్థ ఐబిబో గ్రూప్ హోల్డింగ్స్ కొంత వాటాలను విక్రయించనున్నాయి. తద్వారా వచ్చిన నిధులు దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఉపయోగపడనున్నాయి. ఐపీవో అనంతరం కూడా మేక్‌మైట్రిప్‌కి ఎంఎంటీ ఇండియా అనుబంధ సంస్థగానే కొనసాగుతుంది.

# నామినీలకు యాంఫీ ఊరట

## సులువుగా మ్యూచువల్ ఫండ్ల బదిలీ

మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టినవారు మరణిస్తే, ఆయా యూనిట్లను నామినీలకు బదిలీ చేసే ప్రక్రియను భారతీయ మ్యూచువల్ ఫండ్ల సంఘం (యాంఫీ) మరింత సులభతరం చేసింది. దరఖాస్తుల్లో చిరునామా, పేరు, సంతకాల్లో చిన్నపాటి తేడాలున్నా యూనిట్ల బదిలీని నిలిపివేయకుండా నిబంధనలను సడలించింది. సవరించిన మార్గదర్శకాలు తక్షణమే అమల్లోకి వచ్చాయని ప్రకటించింది. మరణించిన ఖాతాదారుల నామినీలకు క్లెయిం నిధులు లేదా యూనిట్లను వేగంగా అందించడమే లక్ష్యంగా ఈ చర్య తీసుకుంది.

**చిరునామాలో తేడా ఉంటే**

కొత్త మార్గదర్శకాల ప్రకారం.. మరణించిన మదుపరి చిరునామాలో ఏవైనా తేడాలుంటే, సంబంధిత పత్రాల ఆధారంగా, ప్రస్తుతం అందుబాటులో ఉన్న తాజా చిరునామాను పరిగణనలోకి తీసుకోవాలని అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలకు (ఏఎంసీ) సూచించింది. పేరు, సంతకం వ్యవహారాల్లో చిన్న, పెద్ద తేడాలను పరిష్కరించేందుకు ఒకే విధమైన విధానాన్ని తీసుకొచ్చారు. దీనికోసం రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్లు (ఆర్‌టీఏ) అనుసరించే నిబంధనలను






ఏఎంసీలు పాటించొచ్చు. చిన్నపాటి తేడాల వల్ల నామినీలు, చట్టబద్ధమైన వారసులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో యాంఫీ ఈ నిర్ణయం తీసుకుంది. పరిశ్రమ వ్యాప్తంగా ఈ విధానం ఒకేలా అమలు కావడానికి సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది. మదుపరుల ప్రయోజనాలను రక్షించడమే కాకుండా, కష్టకాలంలో ఉన్న కుటుంబాలకు క్లెయిం ప్రక్రియను మరింత సులభతరం చేయడమే దీని ముఖ్య లక్ష్యమని పేర్కొంది.

డీమ్యాట్ ఫండ్లకూ ఎస్‌డబ్ల్యూపీ :సెబీ డీమ్యాట్ రూపంలో మ్యూచువల్ ఫండ్ల యూనిట్లున్న మదుపరుల కోసం మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ కీలక నిర్ణయం తీసుకుంది. పెట్టుబడులను క్రమానుగతంగా వెనక్కి తీసుకోవడం (ఎస్ డబ్ల్యూపీ), బదిలీ చేసుకోవడం (ఎస్‌టీపీ) సేవలను డీమ్యాట్ ఖాతాల్లోనూ పొందేందుకు అనుమతించింది. ప్రస్తుతం స్టేట్‌మెంట్ ఆఫ్ అకౌంట్ (ఎస్ఓఏ) రూపంలో ఏఎంసీలు, ఆర్‌టీఏ వద్ద ఉన్న యూనిట్లకే ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. డీమ్యాట్ ఖాతాల్లోని యూనిట్లకు ఈ సదుపాయం లేదు. కొత్త నిర్ణయంతో డీమ్యాట్ ఖాతాదారులకు ఈ కొరత తీరనుంది.

తొలి దశలో భాగంగా పెట్టుబడిదారులు నిర్ణీత వ్యవధిలో నిర్దిష్ట సంఖ్యలో ఫండ్ యూనిట్లను విత్‌డ్రా చేసుకునేందుకు లేదా అదే మ్యూచువల్ ఫండ్‌లోని మరో పథకానికి బదిలీ చేసుకునేందుకు వీలవుతుంది. దీనినే యూనిట్ ఆధారిత ఎస్‌డబ్ల్యూపీ, ఎస్‌టీపీ అంటారు.

రెండో దశలో అవసరమైన మొత్తాన్ని క్రమానుగతంగా వెనక్కి తీసుకోవడం/బదిలీ చేసుకునే అవకాశం లభిస్తుంది. తొలి దశను 2027 జనవరి 31 నాటికి అందుబాటులోకి తేవాలని సెబీ ఆదేశించింది. రెండో దశ సేవలను 2027 ఏప్రిల్ 30 నాటికి అమలు చేయాల్సి ఉంటుంది.





# అమెరికాలో టిక్‌టాక్‌కు గ్రీన్ సిగ్నల్..

భద్రతా పరమైన కారణాల వల్ల ఒకప్పుడు నిషేధానికి గురైన టిక్‌టాక్ యాప్‌ను ఫెడరల్ ఉద్యోగులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అమెరికా న్యాయ శాఖ తెలిపింది. అయితే ఈ అనుమతి ఆయా ప్రభుత్వ సంస్థల నిబంధనలకు లోబడి ఉంటుంది. టిక్‌టాక్ అనేది చైనాకు చెందిన యాప్ కావడంతో అమెరికా ప్రభుత్వం చాలా కాలంగా వినియోగదారుల డేటా భద్రతపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కారణంగానే 2022లో ప్రభుత్వ ఉద్యోగులు ఉపయోగించే ఫోన్లు.. కంప్యూటర్లలో టిక్‌టాక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడం జరిగింది. అయితే.. ఇప్పుడు పరిస్థితులు మారాయి. టిక్‌టాక్ అమెరికా కార్యకలాపాలు, వినియోగదారుల డేటా భద్రత విషయంలో కొత్త ఒప్పందం కుదిరింది. బైట్‌డాన్స్ అమెరికా వినియోగదారుల డేటా, యాప్ నిర్వహణపై నియంత్రణను టిక్‌టాక్ యూఎస్డీఎస్ అనే జాయింట్ వెంచర్‌కు అప్పగించింది. దీంతో అమెరికా న్యాయశాఖ ప్రస్తుతం ఉన్న టిక్‌టాక్ వెర్షన్ వల్ల పెద్దగా భద్రతా ప్రమాదం లేదని అభిప్రాయపడింది. కాబట్టి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అనుమతిచ్చింది. అమెరికాలో టిక్‌టాక్‌కు భారీ స్థాయిలో ఆదరణ ఉంది. దాదాపు 20 కోట్ల మంది అమెరికన్లు ఈ యాప్‌ను ఉపయోగిస్తున్నట్లు సమాచారం. అందుకే టిక్‌టాక్‌పై తీసుకునే ప్రతి నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని కలిగిస్తోంది. మొత్తం మీద టిక్‌టాక్ మళ్లీ వచ్చేసిందన్నమాట.



# బంగారం, వెండి ధరల్లో ఊగిసలాట

## కాస్త దిగొచ్చిన బంగారం.. పెరిగిన వెండి

బంగారం ధర కాస్త దిగొచ్చింది. అంతర్జాతీయ ధరలను అనుసరించి హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పుత్తడి ధర రూ.1,43,400కు చేరింది. పది గ్రాముల ధర ఒక్కరోజులో రూ.2,000 వరకు తగ్గింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,31,350గా ఉంది. అదే సమయంలో వెండి మాత్రం పెరిగింది. రూ.3 వేలకు పైగా పెరిగి, 2,25,000కి చేరింది. అంతర్జాతీయంగా ఔన్సు పసిడి ధర 4,019.05 డాలర్లకు చేరుకోగా.. వెండి 55.99 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అమెరికా–ఇరాన్ మధ్య యుద్ధ ఉద్రిక్తతలు తీవ్రమైన నేపథ్యంలో ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఇదే సమయంలో డాలర్ బలోపేతం కావడంతో, బాండ్ రాబడులు వృద్ధి చెందుతున్నాయి. ద్రవ్యోల్బణం అధికమవుతుందనే ఆందోళనలు చుట్టుముడుతున్నాయి. ఈ అంశాల కారణంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను దీర్ఘకాలం పాటు అధికంగానే ఉంచొచ్చనే సంకేతాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే బంగారం, వెండి ధరల్లో ఊగిసలాట కనిపిస్తోంది.

## దమ్మాయిగూడలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఘటనా స్థలంలోనే 13 ఏళ్ల బాలుడు మృతి

### కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**జవహర్ నగర్, జులై 18 (నినాదం):** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ పరిధిలోని శివనగర్లో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం... దమ్మాయిగూడ లోని శివనగర్ లో మహమ్మద్ సిరాజ్ దంపతులు ఇద్దరు పిల్లలతో టైలరింగ్ పని చేసుకుంటూ నివసిస్తున్నారు. ఈ మేరకు శనివారం ఉదయం సిరాజ్ చిన్న కుమారుడు సుఫియాన్ (13) స్థానిక ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నాడు. ఈ మేరకు శనివారం సుఫియాన్ ను స్కూల్లో దింపి రావడానికి పెద్ద కుమారుడు సైఫ్ సోదరున్ని స్కూటీపై దించి రావడానికి అని వెళు తుండగా మార్గ మధ్యలో లేబర్ అడ్డా వద్ద గుర్తుతెలియని ఇసుక లారీ అతివేగంగా నిర్లక్ష్యంగా స్కూటీని ఢీకొట్టడంతో సుఫియాన్ ఘటన స్థలంలోనే మృతి చెందాడు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. మృతుడు సెయింట్ ఆంథోనీ గ్రామర్ స్కూల్ విద్యార్థి. ప్రమాద సమయంలో సైఫ్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు సమాచారం అందుకున్న జవహర్ నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నాగారం సెర్నిటీ మోడల్ హైస్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా జగన్నాథ స్వామి రథయాత్ర




**కీసర, జూలై 18, (నినాదం):** ఘట్కేసర్ సర్కిల్, నాగారం డివిజన్ పరిధిలోని సెర్నిటీ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ నోముల వసంత్ జంగిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్రలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ పవిత్ర రథయాత్రలో సెర్నిటీ మోడల్ హైస్కూల్ యాజమాన్యం, తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి జగన్నాథ స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సుర్వి రాజుగౌడ్, చెన్నుపాటి సుబ్బారావు పాల్గొని రథయాత్రను విజయవంతం చేశారు. జగన్నాథ స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

## ఘనంగా అమరుల బంధుమిత్రుల సంఘం 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అల్వాల్, జులై 18( నినాదం):** అమరులబంధుమిత్రుల సంఘం 24వ ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా అల్వాల్ సుభాష్ నగర్ స్తూపందగ్గర ఘనంగా నిర్వహించుకున్నారు. అమరులజ్ఞాపకాలతో జీవిస్తాం,మీ ఆలోచనతో ముందుకు పోతాం అంటూ నినాదాలుచేశారు. ఈఏడాది చనిపోయిన మోదం బాలకృష్ణ, సత్యనారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి,హనుమంతు, భాగ్య, జోగారావులకు ఘనంగా నివాళులర్పించారు. అమరుల త్యాగాలను స్మరించుకుందాం. పేద ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చిన గొప్పవాళ్ళు అని కొనియాడారు. మనుషులు చనిపోయిన వాళ్ళ ఆలోచనలు ఆగిపోరని అన్నారు. విప్లవగీతాలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రుల సంఘం సభ్యులు నాయకులు పద్మ కుమారి, అంజమ్మ,, పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

### మంత్రి గడ్డం వెంకట స్వామి




**సిద్ధిపేట బ్యూరో, జులై 18(నినాదం):** జిల్లాలోని నారాయణరావుపేట మండల పరిధిలోగల జక్కాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన,డైనింగ్ హాల్ కం మీటింగ్ హాల్, కిషన్ షెడ్లను శనివారం రోజున రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వెంకటస్వామి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ విద్యను అందించుటకు ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడ్పాటున అందిస్తూ పాఠశాల డైనింగ్ హాల్, కిచెన్ ను నిర్మించిన దాత దొంతుల సుధాకర్ మరియు వారి కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ఊరిలోని ఇతర పెద్దలకు కూడా సమాజ సేవ చేయాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన ప్రదర్శనను చూస్తే ఈ పాఠశాల సంస్కృతి, విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల అంకితభావం, పాఠశాల సాధిస్తున్న ఫలితాలు అన్నీ అందులోనే కనిపిస్తున్నాయన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎంతో అంకితభావంతో పనిచేస్తూ అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారన్నారు. మౌలిక సదుపాయాల పరంగా కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, వాటన్నింటినీ అధిగమించి విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించడం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలనీ సూచించారు. గొప్ప లక్ష్యంతో ఇప్పటి నుంచే కష్టపడాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమ--- ఈ మూడు కలిసినప్పుడే ఏ లక్ష్యమైనా సాధించగలమన్నారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు 50 వేల మంది ఉపాధ్యాయులను నియమించిందన్నారు. విద్యార్థుల కోసం ఉదయం అల్పాహార పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు గణనీయంగా పెరిగిందన్నారు. అల్పాహార పథకం అమలుతో మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరి విద్యను అభ్యసించే అవకాశం లభిస్తుందన్నారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. యంగ్ ఇండియా పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తోందన్నారు. అలాగే ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు అందించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తోందన్నారు. వీటి ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, మెరుగైన ఉద్యోగ అవకాశాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థులందరూ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, నైపుణ్యాలను పెంపొందించుకొని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీఓ సదానందం, జిల్లా విద్యాధికారి, [illegible] రమేష్, గ్రామ సర్పంచ్ భానుచందర్, డైనింగ్ హాల్ దాత సుధాకర్, ఇతర ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దండు కదిలే... పటాన్చెరు గులాబీ దండు కదిలే..




### పటాన్చెరు గడ్డపై గులాబీ జెండా హోరు

### 2028లో ఎగిరేది గులాబీ జెండాయే..

### పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..

**పటాన్చెరు, జూలై 18 (నినాదం):** అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ యూత్ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. నేడు జాబ్ క్యాలెండర్ విడుదలచేయమంటే ఎండ్రిన్ తాగి చావాలంటూ వ్యాఖ్యలు చేస్తోందని.. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడంతో పాటు.. 2028 ఎన్నికల్లో తిరిగి గులాబీ జెండా ఎగరం ఖాయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఆధ్వర్యంలో హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియం వేదికగా ఏర్పాటు చేసిన యువ సంగ్రామ సదస్సుకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృతంలో 1200 వాహనాల్లో గులాబీ శ్రేణులు బయలుదేరి వెళ్లాయి. శనివారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన ర్యాలీని జిఎంఆర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పటాన్చెరు పురవీధుల గుండా ఓఆర్ఆర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని స్వయానా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ 2023 లో సరూర్ నగర్ స్టేడియం వేదికగా యూత్ డిక్లరేషన్ ప్రకటించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటనను నమ్మి యువత, నిరుద్యోగులు ఓటు వేసి అధికారం అప్పగించి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న.. జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఓటు కొట్టు.. జాబ్ పట్టు అని ప్రగల్బాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. నేడు ఉద్యోగాలు ఏవని ప్రశ్నిస్తున్న నిరుద్యోగులను ఎండ్రిన్ తాగి చావాలంటూ వ్యాఖ్యలు చేయడం ప్రభుత్వ దురాహంకారానికి అ-ర్థం పడుతుందని విమర్శించారు. జాబులు నింపడంలో విఫలమైనా రేవంత్ రెడ్డి. రాహుల్ గాంధీ కి సుట్ కేసులు పంపడంలో గోల్డ్ మెడల్ సాధిస్తున్నారని ఎద్దేవా చేశారు. అరచేతిలో స్వర్గం చూపించి అందలమెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి.. ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని.. 2028లో తిరిగి కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. యువత, విద్యార్థి, నిరుద్యోగులకు సువర్ణ యుగం రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువత, విద్యార్థి, మహిళ, కార్మిక విభాగాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజ హితాన్ని కోరేది సాహిత్యమే..



**అల్వాల్, జూలై 18 (నినాదం):** సమాజ శ్రేయస్సుకు ఎల్లవేళలా సమాజ హితాన్ని కోరేది సాహిత్యమేనని గురు సహస్రవదాని డా కడిమిళ్ళ వరప్రసాద్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యం తో అక్షర కౌముది సంస్థ ఆధ్వర్యంలో కళాకౌముదినల్లాన్ చక్రవర్తులసాహిత్ అవధాని స్వర్ణావదానం మొదటి రోజు కార్యక్రమం పద్మావతి ఫంక్షన్ హాల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు, అక్షర కౌముది సంస్థ చేస్తున్న సాహిత్య సేవలు ప్రశంసనీయం అని పలువురు సాహితీ వేత్తలు పేర్కొన్నారు. సమాజహితాన్ని కోరే కవులను రచయితల ను సాహిత్య అకాడమీ వారు ఎంతగానో ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ సాహిత్య సంస్థలకు అండగా నిలవడం అభినందనీయం అని సాహితీ వేత్తలు అన్నారు. అక్షర కౌముది సంస్థ అధ్యక్షులు తులసి విజయ లక్ష్మి వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ అక్షర కౌముది సంస్థ గత ఏడు సంవత్సరాల నుంచి సామాజిక సాంస్కృతిక సాహిత్య రంగాల్లో సేవలందిస్తూ ఎప్పటికప్పుడు విన్నూతమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజాభ్యుదయంలో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గురు సహస్రవదాని డా కడిమిళ్ళ వరప్రసాద్ సంచాలకత్వంలో అవధాన కార్యక్రమం ఆసాంతం సాహితీ ప్రియులను సాహితీ రసజ్ఞులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈకార్యక్రమంలో శతావధానులు డా జి ఎం రామ శర్మ, అవధాన విద్యా వికాస పరిషత్ వ్యవస్థాపకులు మారుమాముల దత్తాత్రేయ శర్మ,సంపాదకులు దర్శనం ఆధ్యాత్మిక వార్తా మాస పత్రిక మారుమాముల వెంకటరమణ శర్మ, దాసోజు పద్మావతి,డా సూర్యవర్ధిని, గాంధీ,సూర్య కుమారి, సాహితీ వేత్తలు కంది శంకరయ్య, వెలుదండ సత్యనారాయణ, పొత్తూరి సుబ్బారావు, దనికొండ రవి ప్రసాద్, ఎన్వీ రఘువీర్ ప్రతాప్ చిత్తోతోటి విజయ్ కుమార్, మాచవోలు శ్రీధర్, అన్నమరాజు ప్రభాకర్ ,జంధ్యాల సుబ్బలక్ష్మి, వేదాల గాయత్రి, కటకం వెంకట రామ శర్మ, ఆస్టకాల విద్యాచరణ్, ఉషారాణి,సంస్థ కోశాధికారి బచ్చుల మాధవి, సంయుక్త సహాయ కార్యదర్శి పోచం సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సమర్థవంతంగా సేవ చేయడమే సీపీ కనెక్ట్




### పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్

### ప్రజల ఆధారిత పోలీస్ బలగాన్ని నిర్మించడమే లక్ష్యం

### సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత

**సిద్ధిపేట బ్యూరో, జూలై 18 (నినాదం):** సమాజానికి సేవ చేస్తూ, ప్రాణాలను కాపాడుతూ తమ విధుల్లో అసాధారణమైన అంకితభావాన్ని ప్రదర్శించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని వ్యక్తిగతంగా అభినందించడమే సీపీ కనెక్ట్ కార్యక్రమము ఉద్దేశ్యం. నేరాల గుర్తింపు, ప్రాణాలను రక్షించడం, కమ్యూనిటీ పోలీసింగ్ ప్రజల భద్రతను నిర్ధారించడంలో అసాధారణ ప్రతిభ కనబరిచిన వారికి సీపీ వ్యక్తిగతంగా ప్రశంసా పత్రాలను అందజేస్తారు. ప్రతి నెలలోని ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల సిబ్బందికి తమ విధుల పట్ల మరింత బాధ్యతాయుతమైన భావం, ఉత్సాహం కలగడమే కాకుండా, ఇతరులకు కూడా ఇది ఒక ప్రేరణగా నిలుస్తుంది. ఈ చొరవలో భాగంగా శనివారం రోజున పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన 'సీపీ కనెక్ట్' కార్యక్రమంలో సీపీ రష్మి పెరుమాళ్ విధుల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన 10 మంది పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి, వారికి ప్రశంసా పత్రాలు ప్రత్యేక గిఫ్ట్ కిట్‌లను అందజేశారు. అనంతరం సీపీ వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేవలం అవార్డులు ఇవ్వడం మాత్రమే కాదు , సిబ్బంది చేసిన నిష్కపటమైన ప్రయత్నాలను అసాధారణ సేవలను కొనియాడటమని అన్నారు. పోలీస్ శాఖలో అభినందించే సంస్కృతిని ప్రోత్సహించడం వల్ల నాయకత్వానికి, బలగానికి మధ్య బంధం మరింత బలోపేతం అవుతుందన్నారు. ఇది ప్రతి ఒక్కరూ సమాజం కోసం మరింత బాధ్యతతో, ఒక అడుగు ముందుకు వేసి పనిచేయడానికి ప్రేరేపిస్తుందన్నారు. పోలీస్ బలగమే మన గర్వం -- మన సమాజమే మన బాధ్యత అని తెలిపారు. ప్రజలకు సమర్థవంతంగా సేవ చేయడానికి 'సీపీ కనెక్ట్' చొరవ ద్వారా మరింత బలమైన, సమైక్య మరియు స్పందించే బృందాన్ని నిర్మించడానికి పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని కమిషనర్ తెలిపారు. ప్రతి నిజాయితీ గల సేవ అభినందనకు అర్హమైనదేనని, సీపీ కనెక్ట్ ద్వారా ప్రజారోగ్య, ప్రజా రక్షణ సేవల్లో అత్యుత్తమ ప్రమాణాలకు కట్టుబడి ఉండేలా... ఉత్సాహభరితమైన, జవాబు దారీతనం కలిగిన మరియు ప్రజల ఆధారిత పోలీస్ బలగాన్ని నిర్మించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాయపోల్,చేర్యాల,గజ్వేల్,రాజగోపాల్ పేట, చిన్నకోడూరు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న మల్లేష్, ప్రశాంత్, వెంకటేష్, మహేష్,వెంకటేష్, సుధాకర్,ఆనంద్, రవిరాజు ,చంద్రమోహన్, స్వామి కానిస్టేబుళ్లు సీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కుశాల్కర్, అడిషనల్ డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్, ఇన్‌స్పెక్టర్ కిరణ్, పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ గౌడ్, ఆర్ఎస్ఐ సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సాగుపై జిల్లా టాస్క్ ఫోర్స్ దాడి

### 28 కిలోల గంజాయి స్వాధీనం : జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్, జూలై 18(నినాదం ):** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారంతో జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా పర్యవేక్షణలో, తాండూర్ పోలీస్ అధికారులతో కలిసి శనివారం నిర్వహించిన సంయుక్త దాడిలో ఆశ్రమంలో గంజాయి సాగు చేస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసి, 36 గంజాయి మొక్కలు, సుమారు 28 కిలోల బరువు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు యాలాల మండలం గోవిందరావు పేట గ్రామ శివారులోని సర్వే నెం. 410లో ఆశ్రమం నిర్వహిస్తున్న జై శ్రీరామ్ గిరి (43) అనే వ్యక్తి తనతో పాటు సాధ్వి సంగం గిరి (45) సహకారంతో రహస్యంగా గంజాయి మొక్కలు సాగు చేస్తూ వాటిని వినియోగిస్తున్నట్లు సమాచారం అందింది. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, పంచుల, పోలీసు బృందంతో కలిసి ప్రణాళికాబద్ధంగా దాడి నిర్వహించారు. పోలీసు బృందం సంఘటన స్థలానికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకుని పరిశీలించగా, ఆశ్రమ ప్రాంగణంలో అక్కడక్కడా పెంచిన 36 గంజాయి మొక్కలు గుర్తించారు. ఎక్సైజ్ అధికారుల ద్వారా అవి గంజాయి మొక్కలేనని నిర్ధారించగా, వాటి ఎత్తు సుమారు 2 నుండి 8 అడుగుల వరకు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం మొక్కలను వేర్లతో సహా తొలగించి స్వాధీనం చేసుకోగా, వాటి మొత్తం బరువు సుమారు 28 కిలోలుగా నమోదైంది. సంఘటన స్థలంలో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ నిర్వహించి, చట్టపరమైన నిబంధనల ప్రకారం పంచనామా రూపొందించారు. ప్రాథమిక విచారణలో ఏ1 జై శ్రీరామ్ గిరి, మహారాజ్, వయస్సు 43 సంవత్సరాలు, స్వస్థలం సరోయి గ్రామం, రాజస్థాన్ రాష్ట్రం, ప్రస్తుతం గోవిందరావు పేట గ్రామం, యాలాల మండలం, ఏ2 సాధ్వి సంగం గిరి, సురేష్, వయస్సు 45 సంవత్సరాలు, స్వస్థలం జల్గావ్ గ్రామం, బసర్ మండి మండలం, రాజస్థాన్ రాష్ట్రం, ప్రస్తుతం గోవిందరావు పేట గ్రామం, యాలాల మండలం, గత కొంతకాలంగా గంజాయి వినియోగిస్తున్నట్లు, సుమారు ఏడాది క్రితం గోవిందరావు పేటలో ఆశ్రమం ఏర్పాటు చేసుకుని గంజాయి సాగు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. విచారణలో భాగంగా సర్వే నెం. 410లోని భూమి పప్పులాల్ కుమావత్, కుమావత్ పేరుపై నమోదై ఉన్నట్లు రెవెన్యూ అధికారుల ద్వారా నిర్ధారించారు. భూ యజమాని పప్పులాల్ కుమావత్‌ను కూడా ఈ కేసులో నిందితుడిగా చేర్చి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ కేసులో ౹ా1: జై శ్రీరామ్ గిరి, ౹ా2 : సాధ్వి సంగం గిరి, ౹ా3 : పప్పులాల్ కుమావత్ (భూ యజమాని) పై ముగ్గురు నిందితులపై చీణూూాౘ్ కింద యాలాల్ ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. నిందితుల వద్ద నుండి 36 గంజాయి మొక్కలు (సుమారు 28 కిలోలు), ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ దాడిలో జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా, తాండూర్ ఇన్‌స్పెక్టర్ పరమేశ్వర్, సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, యాలాల ఎస్ఐ విట్టల్ రెడ్డి, యాలాల పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, పంచ సాక్షులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం




• ఎమ్మెల్యే కసిరెడ్డి

**ఆమనగల్లు, జూలై 18(నినాదం):** విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆకాంక్షించారు. ఆమనగల్లు పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం విద్యార్థినులకు యూనిఫామ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్కు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వశీ బడుల్లో ప్రతిష్టాత్మకంగా మార్పులు తీసుకువచ్చి నాణ్యమైన విద్య అందిస్తుందని, విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవడం ద్వారా కన్న తల్లిదండ్రులతోపాటు పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అందించే సౌకర్యాలను, వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పత్యా నాయక్,పిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్,ఎం ఈఓ పాండు, కమిషనర్ రాఘవేందర్ రెడ్డి,ఎఎంసి చైర్మన్ యాట గీత, నాయకులు శ్రీనివాస్ రెడ్డి,శివలింగం, గుర్రం కేశవులు, మానయ్య,జగన్, కృష్ణ నాయక్, అలీమ్, ఫరీద్, కుమార్ గౌడ్,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### అనుమతులు లేని పీవీఎన్

## పాఠశాలను సీజ్ చేయాలి :ఎబివిపి



**ఆమనగల్లు, జూలై 18(నినాదం):** కడ్తాల మండల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా, సరైన అనుమతులు లేకుండా నడుస్తున్న పీవీఎన్ పాఠశాలను మండల విద్యాధికారి నిర్మల సీజ్ చేశారు. ఏబీవీపీ నాయకులు చేసిన ఫిర్యాదు మేరకు స్పందించిన అధికారులు, పాఠశాల భవనంలో కనీస సౌకర్యాలు లేవని, అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన జరుగుతోందని గుర్తించారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు క్యామ శ్రీకాంత్, లండం మల్లేష్, విజయ్, నగర కార్యదర్శి పవన్ పాల్గొన్నారు.

## పర్యావరణ, విద్యావేత్త సోనమ్ వాంగ్ చుక్ కు అండగా నిలవండి

### డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్షావలి



**జవహర్ నగర్, జూలై 18 ( నినాదం):** గత 20 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న పర్యావరణ విద్యావేత్త సోనం వాంగ్ చుక్ కు అండగా నిలవాలని డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్షావలి పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత మూడువారాలుగా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద సిజేపి తో కలిసి నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు, టెక్నికల్, పేపర్ లీకేజీల పై కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ లడఖ్ కు చెందిన ప్రముఖ పర్యావరణ, విద్యావేత్త సోనమ్ వాంగ్ చుక్ చేపట్టిన నిరహార దీక్షలకు యావత్ దేశ ప్రజలు అండగా నిలబడాలని దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థి, యువత, వారి తల్లిదండ్రులకు షేక్షావలి పిలుపునిచ్చారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో దేశావ్యాప్తంగా ప్రముఖ వివిధ రంగాల శాస్త్రవేత్తలు తీవ్ర ఆందోళనలకు గురౌతున్న క్రమంలో వెంటనే కేంద్ర ప్రభుత్వం పరీక్షల అవకతవకలులో జరిగిన తప్పిదాలకు జవాబుదారి తనానికి విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు ఒప్పించేలా చేయాలని, లేదా ప్రధాని నరేంద్రమోడీ, అమిత్ షా ధ్వయం ధర్మేంద్ర ను మంత్రి పదవినుండి భర్తరఫ్ చేసి, సోనమ్ వాంగ్ చుక్ కు ఎలాంటి ప్రాణహాని జరుగకుండా చూడాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల మంచి భవిష్యత్ కొరకు విద్యావ్యవస్థలో పారదర్శకమైన జవాబుదారీతనాన్ని కోరుతున్న సోనమ్ వాంగ్ చుక్ డిమాండ్ న్యాయమైనది, ప్రజాస్వామిక మైనదని శనివారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతిఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

### మాజీ కౌన్సిలర్ సూర్యకిరణ్ దేవేందర్



**అల్వాల్, జూలై 18( నినాదం):** ప్రతి ఒక్కరూ బాధ్యతగాతమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూర్య కిరణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేవేందర్ పిలుపునిచ్చారు. శనివారం 193 డివిజన్ లోని బూత్ నంబర్ 351 లోని దినకర్ నగర్, వెస్ట్ వెంకటాపురం, నాగిరెడ్డి కాలనీలలో ఇంటింటి తిరిగి ఓటు హక్కుగురించి ప్రజలకు యువతకు అవగాహన కల్పించారు. అనంతరం వారు తన ఓటు ఫారంనునింపి సిబ్బందికి అందజేశారు.

## సర్ పక్రియ సాఫీగా సాగేలా సహాయ కేంద్రాలు పని చేయాలి

### ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి



**నాచారం, జూలై 18 ( నినాదం ):** సర్ ప్రక్రియ సాఫీగా వేగవంతంగా సాగేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ భవాని నగర్ లో ఏర్పాటు చేసిన సర్ సహాయ కేంద్రాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. నిజమైన ఓటర్లకు సర్ ప్రక్రియతో ఎలాంటి నష్టం లేకుండా చూడాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బీఎల్ఓతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కోఆర్డినేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, నెమలి అనిల్, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు జెమిలా బేగం, శక్తి సాయి నగర్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వి కిట్టు, మేడ్చల్ జిల్లా కార్యదర్శిలు దంతూరి రాజు గౌడ్, పర్వతాలు, బాలరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు బొంగోని ఉమేష్ గౌడ్, పీ.జీ సుదర్శన్, మక్తల బాలరాజ్, సురేష్, బెల్లం శ్రీను, కప్పర సాయిగౌడ్, జానీభాయ్, జానీ, కోయలకొండ రాజేష్, కంపెల్లి శివ, విజయ్ రెడ్డి, మనోహర్, టిల్లు, శ్రీనివాస్, నవీన్, శైలజ, లావణ్య, సునీత, ఇంతియాజ్, ఫిరోజ్, శ్రీను, వినేష్ సాయి, జయంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత తొలి ప్రైవేట్ కక్ష్య రాకెట్ విజయానికి అల్ఫోర్స్‌లో విజయోత్సవం

### సాంకేతిక ఆవిష్కరణలే దేశాభివృద్ధికి పునాది..

### విద్యార్థులు విజ్ఞాన శాస్త్రంపై పట్టు సాధించాలని నిర్వాహకుల పిలుపు

**కరీంనగర్, జులై18(నినాదం):** భారతదేశ తొలి ప్రైవేట్ కక్ష్య రాకెట్ విజయవంతమైన ప్రయోగాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ప్రత్యేక విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందితే దేశం పురోగతి సాధించడంతో పాటు ప్రజలకు అవసరమైన వనరులు మరింత అందుబాటులోకి వస్తాయని అన్నారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ అంతరిక్ష సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన దేశపు తొలి ప్రైవేట్ కక్ష్య రాకెట్, శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి విజయవంతంగా ప్రయోగించబడడం భారత అంతరిక్ష రంగంలో చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఈ ప్రయోగం ద్వారా వివిధ సంస్థలకు చెందిన ఉపగ్రహ సాంకేతిక పరికరాలను నిర్దేశిత కక్ష్యలోకి



ప్రవేశపెట్టడం దేశ సాంకేతిక సామర్థ్యానికి నిదర్శనమని తెలిపారు. ఈ విజయంతో కక్ష్యలోకి రాకెట్లను పంపగల సామర్థ్యం ఉన్న దేశాల సరసన భారత్ మరింత గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదించిందని పేర్కొన్నారు. స్వదేశీ సాంకేతికత, త్రిమితీయ ముద్రణ సాంకేతికతతో రూపొందించిన ఈ రాకెట్ భారత యువతకు స్ఫూర్తిదాయకమని, విద్యార్థులు విజ్ఞాన శాస్త్రంపై పట్టు సాధించి నూతన ఆవిష్కరణ లకు శ్రీకారం చుట్టాలని సూచించారు. అనంతరం విద్యార్థులు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ జయహో భారత్ నినాదాలతో దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను పరిశీలించిన సుడా చైర్మెన్

### బిఎల్‌ఏ విధిగా ఓటు సవరణ ప్రక్రియలో పాల్గొనాలి..నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్

### వావిలాల,సైదాబాద్ గ్రామాల్లో పర్యటించిన నేతలు..


**జమ్మికుంట జులై 18 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్ ప్రక్రియలో పార్టీ నియమించిన బిఎల్ఏ,కో ఆర్డినేటర్లు విధిగా పాల్గొని నిరంతరం సమీక్ష జరపాలని కరీంనగర్ సుడా చైర్మెన్, హుజు రాబాద్ సర్ ఇంచార్జి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు. శనివారం రోజున జమ్మికుంట మండల పరిధిలోని వావి లాల, సైదాబాద్ గ్రామాల్లో సర్ కార్యక్రమంపై క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లతో ముచ్చటించారు. ఓటు నమోదు చేసుకునే క్రమంలో ఏదైనా సమస్యలు ఏర్పడుతున్నాయా అని ప్రశ్నించారు. ఏదైన సమస్య ఉత్పన్నం అయినప్పుడు సంబంధిత బిఎల్ఏ లేదా బిఎల్ఓ అధికారులకు తెలియజేసి పరిష్కారం అయ్యే



విధంగా చూడాలని కోరారు. ఎన్నికల కమిషన్ పొడిగించిన సమయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఓటరును మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్,వైస్ చైర్మన్,మండల, పట్టణ అధ్యక్షులు,సర్ కో ఆర్డినేటర్లు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## బ్రిడ్జిపై ఎదురెదురుగా బస్సులు ఢీ

**మల్లాపూర్, జులై 18 (నినాదం):** ఓబులాపూర్ బ్రిడ్జి సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు బస్సులు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు ప్రయాణికులు గాయపడ్డారు. మల్లాపూర్ ఎస్సై అనిల్ తెలిపిన వివరాల ప్రకారం ఖానాపూర్‌కు చెందిన ఎం. డి. రహమత్ నడుపుతున్నTGRTC బస్సు (నం. TS 21 T 0589) తో మెట్‌పల్లి వైపు వెళ్తుండగా, ఓబులాపూర్ బ్రిడ్జి వద్ద ఎదురుగా ఖానాపూర్ వైపు వస్తున్న అపరాజ మురళి నడుపుతున్న బస్సు నం.. AP 15 Z 0101) అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఎదురుగా ఢీకొట్టినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో అపరాజ మురళి నడుపుతున్న బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయాణికులకు గాయాలయ్యాయని అన్నారు. అలాగే రహమత్ నడుపుతున్నబస్సు దెబ్బతిన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



### ట్రాఫిక్ పోలీసుల సేవా స్ఫూర్తికి ప్రజల ప్రశంసలు

## ప్రమాదకర గుంతలకు సొంత ఖర్చుతో చెక్..

### ట్రాఫిక్ పోలీసుల సేవా భావానికి హ్యాట్సాఫ్

**మెట్‌పల్లి, జూలై 18: ( నినాదం):** ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులు మరోసారి తమ సేవా భావాన్ని చాటుకున్నారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని లాల్‌బహదూర్ శాస్త్రి చౌరస్తాలో రోడ్డు దెబ్బతిని ప్రమాదకర గుంతలు ఏర్పడటంతో వాహనదారులు, పాదచారులు



తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు ఈ మార్గంలో చిన్నపాటి ప్రమాదాలు చోటుచేసుకునే పరిస్థితి నెలకొన్నా సమస్యకు పరిష్కారం లభించలేదు. ఈ విషయాన్ని గమనించిన మెట్‌పల్లి ట్రాఫిక్ పోలీసు సిబ్బంది మొహమ్మద్ అఖ్తర్, మొహమ్మద్ రజాక్ ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకుని ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడకుండా తమ సొంత ఖర్చులతో సిమెంట్, రాళ్లు తెప్పించి రోడ్డులోని గుంతలను పూడ్చించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. దీంతో ప్రమాదకరంగా మారిన రహదారి కొంత మేర సురక్షితంగా మారి వాహనదారులకు ఊరట లభించింది. విధి నిర్వహణతో పాటు సామాజిక బాధ్యతను చాటుతూ ప్రజా సమస్య పరిష్కారానికి స్వచ్ఛందంగా ముందుకొచ్చిన అఖ్తర్, రజాక్ సేవా కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు అభినందించారు.

## చెక్ బౌన్స్ కేసుల్లో రాజీయే ఉత్తమం...

### ప్రత్యేక లోక్ అదాలత్‌లో 15 కేసులకు పరిష్కారం

### జూనియర్ సివిల్ జడ్జి వి. మాధవి

**మెట్‌పల్లి,జూలై18(నినాదం)** చెక్‌బౌన్స్ కేసుల్లో సుదీర్ఘంగా న్యాయపోరాటం సాగించడం కన్నా పరస్పర రాజీ ద్వారా పరిష్కారం పొందడమే ఉత్తమ మార్గమని మెట్‌పల్లి జూనియర్ సివిల్ జడ్జి వి. మాధవి అన్నారు.



మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వ ర్యంలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చెక్ బౌన్స్ వంటి డాక్యుమెంటరీ సాక్ష్యాధారాలపై ఆధారపడే కేసుల్లో అనవసరంగా కంటెస్టింగ్‌కు వెళ్లకుండా ఇరు పక్షాలు రాజీ దిశగా ప్రయత్నించాలని ఆమె సూచించారు. రాజీ ద్వారా కేసులు పరిష్కరించుకుంటే విలువైన సమయంతో పాటు న్యాయపరమైన ఖర్చులు కూడా గణనీయంగా ఆదా అవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహిం చిన ప్రత్యేక లోక్ అదాలత్‌లో మొత్తం 15 పెండింగ్ చెక్ బౌన్స్ కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించినట్లు జడ్జి మాధవి వెల్లడించారు. లోక్ అదాలత్ విజయవంతానికి సహకరిం చిన పోలీసు శాఖ అధికారులు, న్యాయవాదులు, మీడియేషన్ బృందం సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, మీడియేషన్ కో–ఆర్డినేటర్లు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణుగోపాల్, పసునూరి శ్రీనివాస్, లోక్ అదాలత్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడీ సుధాకర్, న్యాయవాదులు దండబోయిన యాదగిరి, గడ్డం శంకర్‌రెడ్డి, పసునూరి సుదర్శన్, మామిడిపల్లి విజయలక్ష్మి, కటకం వేణుగోపాల్, రాంపల్లి జగన్, గురిజెల గోపి, బర్ల సంతోష్, తలారి రాజశేఖర్, కీర్తి దినేష్, కోల అశోక్, అందె సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..

### ఆదిత్య ఆసుపత్రి సేవలు అభినందనీయం..

### కోరపల్లి సర్పంచ్ కె మధుసూదన్




**జమ్మికుంట, జులై 18 (నినాదం):** గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, జమ్మికుంట ఆదిత్య అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో శనివారం కోరపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ భరత్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహిపాల్, డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కనీసం ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆధునిక జీవనశైలి కారణంగా పెరుగుతున్న మానసిక ఒత్తిడి గుండె జబ్బులు, క్యాన్సర్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి తీవ్రమైన వ్యాధులకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆసుపత్రులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. శిబిరంలో గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందికట్ల మధుసూదన్, ఉపసర్పంచ్ బక్కతట్ల రాజు, వార్డు సభ్యులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్ ఆసియా,ఆదిత్య––అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, పీఆర్‌వోలు రఫిక్, దుర్గాప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది అనిల్ రావు, మహేష్, శ్రావణ్, రంజిత్, పూజ, సుచిత్ర, శిల్ప, శృతి, రమేష్, సత్యనారాయణతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన 'త్రిశక్తి చీరల ప్రదర్శన'

### ప్రారంభోత్సవానికి హాజరైన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు

**కరీంనగర్, జూలై 18(నినాదం):** కరీంనగర్‌లోని భగత్‌నగర్ వారాహి ఫంక్షన్ హాల్‌లో జ్యోత్స్న ప్రియ, ప్రసన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'త్రిశక్తి చీరల ప్రదర్శన' శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,



నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు ప్రదర్శనను ప్రారంభించి చీరలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ––వేణు, 41వ డివిజన్ కార్పొరేటర్ నాంపల్లి రేణుక–శ్రీనివాస్, బీజేపీ నాయకులు పండుగ నాగరాజు, ఉపేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు

### గ్రామీణ విద్యార్థినుల కోసం ప్రత్యేక యూపీఎస్సీ శిక్షణ ప్రారంభం

### లక్ష్యం, క్రమశిక్షణ, నిరంతర సాధనే విజయ మంత్రం నిపుణులు: ఆల్ఫోర్స్ కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి

**కరీంనగర్, జూలై 18(నినాదం):** ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన అమిగోస్ ఐఎఎస్ అకాడమీ సహకారంతో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్‌పై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అమిగోస్ అకాడమిక్ డైరెక్టర్ మధుసూదన్, 1993 బ్యాచ్ అస్సాం––మేఘాలయ కేడర్‌కు చెందిన పదవీ విరమణ పొందిన ఐపీఎస్ అధికారి జి. హెచ్. పీ. రాజు, అమిగోస్ శిక్షకుడు వినీల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణ అందిస్తే అత్యున్నత స్థాయికి చేరుకోగలరని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని శిక్షణ, ఉద్యోగావకాశాల కార్యక్రమాలతో పాటు క్యాట్, మ్యాట్, జీమ్యాట్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందిస్తున్నామని, ఈ విద్యాసంవత్సరం నుంచి యూపీఎస్సీ కోచింగ్‌ను కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా తీర్చిదిద్దడమే ఆల్ఫోర్స్ లక్ష్యమని పేర్కొన్నారు. వినీల్ రెడ్డి మాట్లాడుతూ,



ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. భారత పరిపాలనా సేవ, భారత పోలీసు సేవ వంటి అఖిల భారత సేవలు ప్రజాసేవతో పాటు దేశాభివృద్ధికి కీలకమైన అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. మధుసూదన్ మాట్లాడుతూ, వైఫల్యాలను విజయానికి మెట్లుగా భావించి ప్రతి అపజయం నుంచి పాఠాలు నేర్చుకుంటూ పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. డిగ్రీ స్థాయి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధమైతే సివిల్ సర్వీసెస్‌లో విజయం సాధించడం సాధ్యమేనని అన్నారు. పదవీ విరమణ పొందిన ఐపీఎస్ అధికారి జి. హెచ్. పీ. రాజు మాట్లాడుతూ, సివిల్ సర్వీసెస్ పరీక్షా విధానం, పాఠ్యాంశాలు, ప్రిపరేషన్ వ్యూహం, సమకాలీన అంశాలు, ప్రతికూల మార్కుల విధానం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. నిజాయితీ, నిబద్ధత, విలువలతో కూడిన ప్రజాసేవే సివిల్ సర్వెంట్‌కు ప్రధాన లక్షణమని పేర్కొన్నారు. స్పష్టమైన లక్ష్యం, స్వీయ క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, నిరంతర సాధన, స్థిరమైన కృషి విజయానికి కీలకమని చెప్పారు. ఇతరులతో పోల్చుకోవడం కంటే తమతో తామే పోటీపడే స్వభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. వ్యక్తిత్వం కంటే మంచి నడవడిక, సమస్యల పరిష్కార నైపుణ్యం, రచనా సామర్థ్యం ఎంతో ముఖ్యమని, ముఖ్యంగా సివిల్ సర్వీసెస్ ప్రధాన పరీక్షల్లో సమాధానాలను సమర్థంగా రాయాలంటే నిరంతర రచనా సాధన అవసరమని వివరించారు. అనంతరం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు అతిథులు సమాధానాలు ఇచ్చారు. సివిల్ సర్వీసెస్‌ను కేవలం ఉద్యోగంగా కాకుండా దేశ నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యే ప్రజా సేవా అవకాశంగా భావించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉప ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థినుల్లో సివిల్ సర్వీసెస్ పట్ల అవగాహనతో పాటు నూతన ఉత్సాహం, ఆత్మవిశ్వాసాన్ని నింపింది.

## పట్టపగలే ఒంటరి మహిళపై దాడి

### భయాందోళనకు గురైన కనగర్తి గ్రామస్తులు..

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు

**జమ్మికుంట, జులై 18 (నినాదం)** ఇల్లందకుంట మండలం లోని కనగర్తి గ్రామానికి చెందిన రామిడి లక్ష్మి అనే మహిళా ఒంటరిగా ఇంట్లో వున్న సమయం



లో పాత కక్షలను దృష్టిలో ఉంచుకొని ఆమె మరిది రామిడి రాజిరెడ్డి శుక్రవారం మధ్యాహ్నం సమయం లో బాధితురాలు ఇంట్లో వున్న సమయం లో కిరాయి గుండాల తో దాడి చేశారు. ఆమె నివాసం ఉంటున్న మొదటి అంతస్తుకు పోయి అక్కడ వున్న సీసీ కెమెరా లను ధ్వంసం చేసి, ఇంటి తాళం పగలగొట్టి అక్రమంగా ఇంట్లోకి వచ్చిన శబ్దం రావడంతో కింద ఇంటిలో ఉన్న లక్ష్మీ పైకి వెళ్లి తాళం ఎందుకు పగుల కొట్టారు అని ప్రశ్నించగా అక్కడ వున్న రాజి రెడ్డి, అతని అనుచరులు ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, దూర్భాష లాడుతూ దాడి చేసి నీకుటుంబాని చంపేస్తామని బెదిరించారని బాధితురాలు తెలిపింది. గతంలో కూడా ఈ గుండాలు తమ ఇంటి వద్దకు వచ్చి తన కుటుంబ సభ్యులను బెదిరించారని,అప్పుడు కూడా సిసి కెమెరాలో రికార్డయిన వాటిని సమర్పిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశామని కానీ ఎందుకో పోలీసులు వారి పైన కేసు నమోదు చేయలేదని బాధితురాలు పేర్కొంది. రాజిరెడ్డి మరియు అతను తీసుకువచ్చిన గుండాలతో తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, తన కుటుంబానికి రక్షణ కల్పించాలని మీడియా ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు లక్ష్మి విజ్ఞప్తి చేసింది. మాఫియా తరహాలో ఒకేసారి ఇంటిపై దాడి చేసి వీరంగం సృష్టించడంతో గ్రామంలోని ప్రజలు భయాందోళన చెందారు. ఈ విషయంపై ఎస్ఐ క్రాంతికుమార్ను వివరణ కోరగా ఇరువర్గాలకు చెందినవారు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## అచీవర్స్‌లో మెహందీ మహోత్సవం

### విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతుల ప్రదానం



**కరీంనగర్, జూలై 18(నినాదం):** స్థానిక కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో శనివారం మెహందీ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, వారి మాతృమూర్తుల కోసం నిర్వహించిన మెహందీ పోటీల్లో తల్లులు ఉత్సాహంగా పాల్గొని విభిన్న నమూనాలతో తమ ప్రతిభను చాటుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. పల్లవి మాట్లాడుతూ, ఆషాఢ మాసంలో గోరింటాకు ధరించే ఆచారం వెనుక ఉన్న సాంప్రదాయ విశిష్టతను వివరించడంతో పాటు, గోరింటాకు వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలియజేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సి. హెచ్. వెంకటేశ్వర్లు గోరింటాకు ప్రాముఖ్యతను వివరించారు. తదనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన మాతృమూర్తులకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి. హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి. హెచ్. పల్లవి, విద్యార్థినులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలి

### డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్



**జమ్మికుంట, జులై 18 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట 13,14 వార్డులలో గత రెండు నెలల నుండి నుండి జరుగుతున్న సంఘటనలు (యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు) వార్డులలో చేతబడి, బాణామతి జరుగుతుందని కీడు సోకిందని వార్డ్ ప్రజలందరూ పట్టణం విడిచి జమ్మికుంట పట్టణ పొలిమేర లో ఉదయం నుండి రాత్రి వరకు ఉండడం పట్టణంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం శనివారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్ సారథ్యంలో ఆబాది జమ్మికుంట 13,14 వార్డులలో గడప గడపకు చేతబడి ,బాణామతి వంటి మూఢ నమ్మకాల పై అవగాహన కల్పించిన వైద్య బృందం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్ మాట్లాడుతూ చేతబడి,బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢనమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. మూఢనమ్మకం మనిషిని మూర్ఖంగా చేస్తుందని మనిషిని మనిషి లాగ ఉండనివ్వదని అందుకే ప్రజలందరూ మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రజలను చైతన్య పరచడం జరిగిందని పేర్కొన్నారు. వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది వార్డ్ కూడలి వద్ద వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రభుదాస్, మున్సిపల్ కౌన్సిలర్స్ ఎగిత సుజాత అశోక్, మైస శిరీష రవి, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ కార్తీక్, డాక్టర్ మహోన్నత పటేల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, సదానందం సూపర్వైజర్ సదానందం,ఏఎన్ఎం లు సరళ,మంజుల, రాధ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్,ఆశా కార్యకర్తలు,వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పొగ ముసుగులో విషపు వ్యాపారం..!

### నిషేధిత ఈ-సిగరెట్ల దందాపై పోలీసుల కొరడా

### ఇద్దరి అరెస్ట్.. రూ.27,500 విలువైన 11 సిగరెట్ బాక్సుల స్వాధీనం

**జగిత్యాల ప్రతినిధి, జూలై 18 (నినాదం ) :** యువతను లక్ష్యంగా చేసుకున్న విషపు వ్యాపారంపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ప్రభుత్వ నిషేధాన్ని బేఖాతరు చేస్తూ పట్టణంలో రహస్యంగా ఈ–సిగరెట్ల విక్రయాలు సాగిస్తున్న ముఠాపై జగిత్యాల పోలీసులు ఉక్కుపాదం మోపారు. యువత ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఈ అక్రమ వ్యాపారంపై పక్కా సమాచారంతో దాడి నిర్వహించిన పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు రూ. 27వేల 5 వందల విలువైన 11 ఈ–సిగరెట్ బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన పట్టణంలోని చింతకుంట చెరువు ప్రాంతంలో వెలుగుచూడడం కలకలం రేపింది. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, ఆయన ఆదేశాలపై జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి పర్యవేక్షణలో జిల్లా సీసీఎస్ పోలీస్ బృందం, జగిత్యాల టౌన్ ఎస్ఐ ఎం. సుప్రియ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం చింతకుంట చెరువు ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఇద్దరు పంచుల సమక్షంలో చేపట్టిన తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులు నిషేధిత ఈ–సిగరెట్లను విక్రయిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి



తీసుకున్నారు. పోలీసుల విచారణలో పట్టుబడిన వారు పురానిపేటకు చెందిన మహమ్మద్ అబ్దుల్ వహీద్ జమీల్,ఇస్లాంపూర్‌కు చెందిన మహమ్మద్ ఫహద్ గా తేలింది. వారి వద్ద లభించిన ఈ–సిగరెట్లను విక్రయిస్తున్నట్లు నిందితులు విచారణలో అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకుని, జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు. సాధారణ సిగరెట్లకు ప్రత్యామ్నాయంగా ప్రచారం చేస్తూ మార్కెట్లోకి వస్తున్న ఈ–సిగరెట్లు యువతను వ్యసనానికి గురిచేస్తున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సువాసనలు, రంగురంగుల డిజైన్లు, ఆధునిక రూపంతో విద్యార్థులు, యువతను ఆకర్షించేలా విక్రయిస్తున్న ఈ ఉత్పత్తుల్లో నికోటిన్‌తో పాటు ఆరోగ్యానికి హానికరమైన రసాయనాలు ఉండే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ కారణంగానే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ–సిగరెట్ల తయారీ, దిగుమతి, నిల్వ, రవాణా, విక్రయం, ప్రకటనలను నిషేధించింది. నిషేధిత ఈ–సిగరెట్ల కొనుగోలు, విక్రయం, నిల్వ లేదా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ పీ. కరుణాకర్ స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఎలాంటి సమాచారం వచ్చినా వెంటనే దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రజల సహకారం కోరిన పోలీసులు**

పట్టణంలో లేదా గ్రామీణ ప్రాంతాల్లో ఎవరైనా నిషేధిత ఈ–సిగరెట్లను విక్రయిస్తున్నట్లు తెలిసినా, నిల్వ చేస్తున్నా లేదా రహస్యంగా సరఫరా చేస్తున్నా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్–100కు సమాచారం అందించాలని టౌన్ ఇన్‌స్పెక్టర్ పీ. కరుణాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## నాగారంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..

### లబ్ధిదారులకు రూ.91 వేల ఆర్థిక సాయం



**హుస్నాబాద్ జులై 18 (నినాదం):** హుస్నాబాద్ మండలం నాగారం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సంగ కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్య చికిత్సలు, ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పెసరు రామ్నాథ్, ప్రశాంత్, కొలిపాక రామవ్వ, కోనేటి కిరణ్‌లకు మొత్తం రూ. 91 వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాబోయేది డబుల్ ఇంజన్ సర్కార్

### హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### ఇసుక కొరతతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

### బిజెపి కార్యవర్గ సమావేశంలో మహిళా మోర్చా నేత నిర్మలాదేవి

**జమ్మికుంట, జులై 18 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి సర్కార్ అని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు జి నిర్మల దేవి అన్నారు. శనివారం జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో జమ్మికుంట బిజెపి మండల అధ్యక్షుడు దొంతర వేన రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిజెపి మండల కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే గుణపాఠం చెబుతారని ఆమె జోష్యం చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఏర్పడిందని ప్రజల చూపు బిజెపి ప్రభుత్వం వైపు ఉందని రాబోయే ఎన్నికల్లో బండి సంజయ్ సారథ్యంలో ఎక్కువ స్థానాలు బిజెపి కైవసం చేసుకుంటుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. దేశానికి నరేంద్ర మోడీ



సేవలు అవసరమని ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఆమె పేర్కొన్నారు.

**మానేరు చెంత... ఇసుకకు చింత**

సముద్రాన్ని తలాపున పెట్టుకుని చాప దూపకు ఏడ్చినట్లు మానేరు పరివాహక ప్రాంతమైన జమ్మికుంట మండలంలోని పలు గ్రామాలు ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక దొరకక లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని నిర్మల దేవి అన్నారు. ఒకవైపు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తూనే సరైన సమయంలోపల ఇంటి నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేస్తూ ఇసుక దొరకకుండా చేయడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నేతలు అధికారులు స్పందించి ఇసుకకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని ఇసుక కొరత సృష్టించడం వల్ల రెండు వేల రూపాయలకు దొరికే ఒక ట్రాక్టర్ ట్రిప్పు ఇసుక బ్లాక్ మార్కెట్లో 8000 రూపాయలకు ఇసుకను కొనుక్కునే దుస్థితి ఏర్పడుతుందని ఆమె తెలిపారు.

**బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం**
**మండల అధ్యక్షుడు దొంతర వేన రమేష్ యాదవ్**

కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల తోపాటు వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం నిరంతరం కష్టపడి పని చేస్తామని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తామని బిజెపి మండల అధ్యక్షుడు రమేష్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు జి నిర్మలా దేవి మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్ యాదవ్ మాజీ మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు నాగంపేట సర్పంచ్ కీడు కుమార్ మాజీ ఎంపిటిసి గండ్రపల్లి రావుల సంపత్ జగ్గయ్య పల్లె సర్పంచి గట్టు వీరన్న హేమలత నాగంపేట ఉపసర్పంచ్ ఎంగల సుమలత లింగమూర్తి వార్డు సభ్యులు గాండ్ల రమా శ్రీనివాస్ శెట్టి హరీష్ బండారి శ్రీనివాస్ మల్లేశం మాజీ వార్డు సభ్యులు బిజెపి సీనియర్ నాయకులు భూత అధ్యక్షులు బిఎల్ఎ లు శక్తి కేంద్రం ఇన్చార్జులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రతి అర్హుడైన ఓటరును జాబితాలో

# చేర్చేలా బీఎల్‌వోలు పనిచేయాలి

**ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన**

**రాష్ట్ర ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ హరి చందన దాసరి**



**హనుమకొండ, జూలై 18,(నినాదం):** ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమం ప్రక్రియను క్షేత్రస్థాయిలో రాష్ట్ర ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, శక్తి శాఖ కార్యదర్శి హరి చందన దాసరి, శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి పరిశీలించారు. హనుమకొండ పట్టణంలోని బాలసముద్రం శ్రీనివాస్ కాలనీ, హంట ర్రోడ్డులోని దీన్ దయాళ్ నగర్ ప్రాంతాల్లో పర్యటించిన రాష్ట్ర ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, బూత్ స్థాయి అధికారుల (బీఎల్‌వోలు) నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. హెల్ప్‌డెస్క్‌ల వద్ద ప్రజలకు అందిస్తున్న సేవలు, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, నమోదు ప్రక్రియ, డిజిటలైజేషన్ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలతో నేరుగా మాట్లాడిన హరి చందన దాసరి, ఇంటింటి సర్వే నిర్వహణ విధానం, గైర్హాజరు, శాశ్వతంగా నివాసం మార్చుకున్న మరణించినతొలగింపునకు ప్రతిపాదించిన ఓటర్ల వివరాలను పరిశీలించి, వాటి నిర్ధారణకు అనుసరిస్తున్న విధానంపై ఆరా తీశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందించాలని, ప్రజలకు అవసరమైన వివరాలు తెలియజేస్తూ ఫారాలు సక్రమంగా నింపేలా సహకరించాలనిబీఎల్‌వోలకు సూచించారు. సేకరించిన ఫారాలను ఆలస్యం చేయకుండా వెంటనే డిజిటలైజేషన్ చేసి, ఎన్నికల సంఘం నిర్దేశించిన కాలపట్టిక ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ల వివరాల నమోదు, మార్పులు, తొలగింపుల విషయంలో పూర్తి పారదర్శకతపాటించాలని, ప్రతి నమోదును క్షేత్రస్థాయిలో ధ్రువీకరించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలనిసూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హెల్ప్‌డెస్క్‌ల ద్వారా అవసరమైన సహాయం అందించాలని, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికలపర్యవేక్షకులు జగత్ సింగ్, బూత్ స్థాయి అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అప్రమత్తత..

**చిదినేపల్లిలో అవగాహన సదస్సులు**

**వర్షాభావాన్ని ఎదుర్కొనే సాగు పద్ధతులపై వ్యవసాయ శాఖ సూచనలు**

**కాటారం, జూలై 18 (నినాదం):** దేశంలో ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులను అప్రమత్తం చేసేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చిదినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దంతేలపల్లి, బొప్పారం గ్రామాల్లో రైతుల అవగాహన సదస్సులు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుల్లో రైతులు పెద్ద సంఖ్యలో హాజరై అవగాహన పొందారు. జూలై 17న దంతేలపల్లి, జూలై 18న బొప్పారం గ్రామంలోని సదుగుపల్లి శ్రీనివాస కాలనీలో నిర్వహించిన సమావేశాల్లో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే సాగు విధానాలు, ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, నీటి యాజమాన్యం, పంటల సంరక్షణపై వ్యవసాయ అధికారులు రైతులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈఓ శ్రీకృష్ణ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశమున్నందున రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవడంతో పాటు వ్యవసాయ శాఖ జారీ చేసే సూచనలు, వాతావరణ హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి ప్రతికూల పరిస్థితుల్లోనూ రైతులు ఆత్మవిశ్వాసంతో వ్యవసాయ అధికారుల సూచనల మేరకు శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించాలని పిలుపునిచ్చారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వినియోగిస్తూ నీటి పొదుపుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సదస్సులో రైతులు పలు సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకోగా, ఇలాంటి అవగాహన కార్యక్రమాలను తరచూ నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## సోనం వాంగ్‌చుక్‌తో చర్చలు జరిపి దీక్ష విరమింపజేయాలి

**డీటీఎఫ్ డిమాండ్**

**భూపాలపల్లి బ్యూరో, జూలై 18(నినాదం):** దేశ రాజధాని ఢిల్లీలో నిరాహార దీక్ష కొనసాగిస్తున్న సామాజిక కార్యకర్త, శాస్త్రవేత్త సోనం వాంగ్‌చుక్‌తో కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్చలు జరిపి ఆయన దీక్షను విరమింపజేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అశోక్, ప్రధాన కార్యదర్శి ఏ. తిరుపతి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు పాలకులు జవాబుదారీగా ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వైఫల్యం కారణంగానే నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని, దీనివల్ల పలువురు అమాయక విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని వారు ఆరోపించారు. ఇటువంటి ఘటనలపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోనం వాంగ్‌చుక్ చాలా రోజులుగా నిరాహార దీక్ష కొనసాగిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. గతంలో లోక్‌పాల్ బిల్లు కోసం అన్నా హజారే చేపట్టిన నిరాహార దీక్ష సందర్భంగా అప్పటి కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. దేశానికి శాస్త్రవేత్తగా, పర్యావరణ పరిరక్షకుడిగా విశేష సేవలు అందించిన సోనం వాంగ్‌చుక్ ఆందోళనను కేంద్ర ప్రభుత్వం గౌరవించాలని, ఆయన న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి నిరాహార దీక్షను విరమింపజేయాలని డీటీఎఫ్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

## చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి స్పెషల్ లోక్ అదాలత్

**న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ**

**కక్షిదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలని**

**ప్రధాన న్యాయమూర్తి జీవన్ కుమార్ సూచన**



**భూపాలపల్లి బ్యూరో, జూలై 18 (నినాదం):** బ్యాంకులు, చిట్‌ఫండ్ సంస్థల లావాదేవీలకు సంబంధించిన చెక్ బౌన్స్ (ఎన్.ఐ. యాక్ట్) కేసులను త్వరితగతిన, పరస్పర అవగాహనతో పరిష్కరించేందుకు జిల్లాన్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్, ప్రధాన న్యాయమూర్తి జె. జీవన్ కుమార్ మాట్లాడుతూ, కోర్టు విచారణలకు ప్రత్యామ్నాయంగా లోక్ అదాలత్ ద్వారా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో కేసులను పరిష్కరించుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. బ్యాంకు మేనేజర్లు, చిట్‌ఫండ్ సంస్థల ప్రతినిధులు, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర రాజీతో పరిష్కరించుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అలాగే, నవంబర్ 21న మరోసారి స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ప్రకటిస్తూ, మరింత మంది బాధితులు, సంబంధిత పక్షాలు పాల్గొని ప్రయోజనం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, ప్రభుత్వ న్యాయవాది బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. సురేష్ కుమార్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఐ. శివకుమార్, న్యాయవాదులు కె. చిరంజీవి, కె. కవిత, సంగెమ్ రవీందర్, నేహాల్, డి. ప్రవీణ్, రవికుమార్, జి. ప్రియాంక, వి. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటర్ తన ఓటును కాపాడుకోవాలి



**పాలకీడు, జులై 18 (నినాదం):** ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి ఓటరు తమ ఓటు జాబితాలో ఉండేలా బాధ్యతగా వ్యవహరించాలని పాలకవీడు మండల కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ మీసాల ఉపేందర్ పిలుపునిచ్చారు. శనివారం హన్మయ్యగూడెం, నాగిరెడ్డిగూడెం బూత్‌లను పరిశీలించి మాట్లాడారు. మండలంలో 21,287 ఓట్లలో 17,360 ఓట్ల డిజిటలైజేషన్ పూర్తైందని తెలిపారు. మిగిలిన ఓటర్లు సకాలంలో ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేరిణి నాట్యం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక

**కాళోజీ కళాక్షేత్రాన్ని కళలకు**

**శాశ్వత వేదికగా తీర్చిదిద్దుతున్నాం**

**పేరిణి గురు-శిష్య పరంపర వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని**



**హనుమకొండ,జూలై18, (నినాదం ):** తెలంగాణ రాష్ట్ర తెలుగు భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో, నటరాజ కల కృష్ణ నృత్యజ్యోతి అకాడమీ వరంగల్ ఆధ్వర్యంలో గజ్జెల రంజిత్ కుమార్ నిర్వహించిన "పేరిణి నాట్య గురు-శిష్య పరంపర" వేడుకలు హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి నృత్యకళాకారులు చేసిన కళా ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేరిణి నాట్యం వంటి గొప్ప సాంప్రదాయ కళలను సంరక్షించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. పేరిణి నాట్యం కేవలం ఒక నృత్యరూపం మాత్రమే కాదని, యుద్ధానికి వెళ్లే వీరుల్లో ధైర్యం, ఉత్సాహం నింపే అపూర్వమైన వారసత్వ కళారూపమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం నిలిచిపోయిన కళాక్షేత్ర నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేసి, కొద్ది నెలల్లోనే అందుబాటులోకి తీసుకురావడం వల్ల నేడు ఇక్కడ వరుసగా సాంస్కృతికకార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇలాంటి వేదికల ద్వారా యువతకు మన మ సంస్కృతి,సంప్రదాయాలు చేరువవుతాయని అన్నారు. పేరిణి నాట్య గురు-శిష్య పరంపరను కొనసాగిస్తూ ఈ కళను సజీవంగా ఉంచుతున్న గురువులు, కళాకారులు, నిర్వాహకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగాఅభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు తెలంగాణ సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే వేదికలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నటరాజ కళ కృష్ణ,పద్మశ్రీ అవార్డ్ గ్రహీత ఉమా మహేశ్వరి,ధరావత్ రాజ్ కుమార్,విజయ రచన,పేరిణి నృత్య గురువులు,నాట్యకళాకారులు పాల్గొన్నారు.

### యూరియాకు ప్రత్యామ్నాయంగా

# జీవామృతాన్ని స్ప్రే చేసుకోవచ్చు

- మండల వ్యవసాయ అధికారిని పద్మజ



**మునుగోడు, జులై 18 (నినాదం):** మునుగోడు మండలం పలివెల గ్రామంలో శనివారం వరి నారుమడి మరియు పత్తి పంట క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ సందర్శించడం జరిగింది. అలాగే డీలర్ షాపులను కూడా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎల్నినో ప్రభావం వలన వచ్చే రెండు నెలల్లో వర్షాలు పడకపోవచ్చును కాబట్టి నీటి వసతి ఉన్నదాన్ని బట్టి నాట్లు వేసుకోవాలని సూచించారు. అలాగే యూరియా కు ప్రత్యామ్నాయంగా జీవామృతాన్ని స్ప్రే చేసుకోవచ్చు అని తెలియజేశారు. జీవామృతం తయారు చేసుకునే విధానాన్ని వివరించారు. 10 లీటర్లు పశువుల మూత్రము, 10 కిలోల పశువుల పేడ, రెండు కిలోలు బెల్లం, రెండు కిలోల పప్పుల పిండి సెనగ పిండి లేదా పెసరపిండి, ఒక పిడికెడు పుట్టమన్ను ఇవన్నీటిని 200 లీ. డ్రమ్ములో కలిపి ఉదయం, సాయంత్రం కలుపుతూ, గోనసంచితో కప్పి ఉంచాలి. వారం రోజుల తర్వాత దాన్ని తీసి వడ పోసుకొని ఒక ఎకరానికి వాడుకోవచ్చని తెలియజేశారు. రసాయనిక ఎరువులు కాకుండా జీవన ఎరువులను వాడడం వల్ల నేల సారం పెరగడమే కాకుండా, పంటలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ఆమె తెలియజేశారు.

సూక్ష్మపోషకాలను కూడా సేంద్రియ ఎరువుల వల్ల అందించడం కుదురుతుందని తెలియజేశారు. దీనివల్ల సూక్ష్మ పోషక లోపాలను అరికట్టవచ్చని తెలి యజేశారు. కేవలం నత్రజని భాస్వరం ఎరువులే కాకుండా పొటాషియం లభించే ఎరువులను కూడా పంట కాలంలో రెండు నుంచి మూడుసార్లు వాడుకోవడం వలన పంటలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలియజేశారు. ఎంత ఎరువులు కావాలో అంతే మోతాదులో వాడుకుంటూ అధిక వాడకాన్ని తగ్గిస్తూ భూమి మరియు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నిఖిల్ కుమార్ మరియు రైతులు అనగంటి కృష్ణ, గోసుకొండ మల్లేష్, బత్తుల శేఖర్, గోసుకొండ కృష్ణయ్య, మాదగొని లింగయ్య, కోరుప్రోలు రాములు, బసరాజు నరసింహ, కోరుప్రోలు వెంకన్న, కోరుప్రోలు శంకర్, కోరుప్రోలు స్వామి, పంతంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహాముత్తారం పీహెచ్‌సీలో 24 గంటల వైద్య సేవలు కల్పించాలి

**ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలు తప్పవు**

**టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్**



**మహాముత్తారం, జూలై 18 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అత్యవసర సమయంలో సరైన వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు రాత్రింబవళ్లు పొలాల్లో పనిచేస్తూ పాము, తేలు కాట్లకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, అలాంటి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వైద్యం అందకపోతే ప్రాణనష్టం సంభవించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది 24 గంటలూ విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు కూడా స్పందించడం లేదని విమర్శించారు. వైద్యం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వం విఫలమైతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని పీక కిరణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు రామగిరి రాజు పాల్గొన్నారు.

# విద్యార్థులను బెదిరించిన ఆర్‌సీవోను సస్పెండ్ చేయాలి

**ఆర్‌సీవోపై చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు**

**ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్య రామ్మూర్తి నాయక్**



**డోర్నకల్ /మరిపెడ జులై 18(నినాదం):** మహబూబాబాద్ జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ రీజినల్ కోఆర్డినేషన్ ఆఫీసర్ (ఆర్‌సీవో) రత్నకుమారిపై వెంటనే నిష్పాక్షిక విచారణ జరిపించి సస్పెండ్ చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ లంబాడ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య రామ్మూర్తి నాయక్ డిమాండ్ చేశారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలో ఎల్‌హెచ్‌పీఎస్ లంబాడ హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల పోగులపల్లి-కొత్తగూడ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన సందర్భంగా విద్యార్థులు తమకు తీవ్ర తాగునీటి సమస్య ఉందని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆర్‌సీవో రత్నకుమారిని వినతిపూర్వకంగా కోరినట్లు తెలిపారు. అయితే విద్యార్థుల సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత గల అధికారి వారిపై అహంకార ధోరణితో స్పందిస్తూ, "చెప్పుతో కొడతా'' అంటూ బెదిరించినట్లు ఆరోపించారు. తాగునీరు వంటి ప్రాథమిక అవసరంపై ప్రశ్నించిన విద్యార్థులను కించపరిచే విధంగా మాట్లాడటం అత్యంత దురదృష్టకరమని, ఇది విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసే చర్య అని అన్నారు. గతంలో కూడా పలు గురుకుల పాఠశాలల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ, సంబంధిత అధికారులపై కఠినచర్యలు తీసుకోకపోవడం వల్లే ఇటువంటి సంఘటనలు పునరావృతమవుతున్నాయని భూక్య రామ్మూర్తి నాయక్ పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఘటనపై నిష్పాక్షిక విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్‌సీవో రత్నకుమారిని వెంటనే సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఎల్‌హెచ్‌పీఎస్ లంబాడ హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్‌సీవో కార్యాలయం ముందు భారీ ధర్నాలు, ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బానోతు కుమార్ నాయక్, మోతీలాల్ నాయక్, మల్సూర్ నాయక్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**హనుమకొండ డీఎంహెచ్‌వో అప్పయ్య**



**హన్మకొండ,జూలై 18, (నినాదం):** ఆరోగ్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. హసన్పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని మునిపల్లి, ఎర్రగట్టు ప్రాంతంలో నిర్వహిస్తున్నటువంటి వ్యాధి నిరోధక టీకాల అవుట్ రీచ్ సెషన్ లను శనివారం ఆయన పరిశీలించారు. మునిపల్లి లో డూలిస్ట్ ప్రకారం ముగ్గురికి టీకాలు ఇవ్వవలసి ఉండగా ముగ్గురికి ఇచ్చినట్లు సిబ్బంది తెలియజేశారు. అలాగే ఎన్సిడి , టీబీ, మాతా శిశు సంక్షేమ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్సీడీ స్క్రీనింగ్ 95% పూర్తి చేయడం పట్ల ఆయన సిబ్బందిని అభినందించారు. అలాగే రిపోర్టులను ఆన్లైన్ పోర్టల్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భం -పోర్టల్‌లో ఎదురవుతున్నటువంటి సమస్యలను సిబ్బంది ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం ఆయన హసన్పర్తి ఉన్నత స్థాయి ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఆర్బిఎస్కే బృందాల ద్వారా నిర్వహిస్తున్న స్క్రీనింగ్ లో భాగంగా మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల నుండి వివిధ పరీక్షల నిమిత్తం కెరీర్ చేసినటువంటి విద్యార్థులతో హెచ్పీవీ వ్యాక్సినేషన్, రక్తహీనత గురించి ఆయన అవగాహన కల్పించారు. హసన్ పర్తి లో ఇన్ పేషెంట్ సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వైద్యాధికారులు సిబ్బందితో అప్పయ్య చర్చించారు. ఈ సీజన్లో జ్వరాలు,ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి ఇన్ పేషెంట్ సేవలు అవసరమైతే అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, వైద్య అధికారులు డాక్టర్ భార్గవ్ ,డాక్టర్ కృతిక ,డాక్టర్ సురేష్ సూపర్వైజర్లు, నర్సింగ్ ఆఫీసర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దామెర భీమనపల్లి గ్రామానికి తక్షణమే బస్ సౌకర్యం కల్పించాలి

**జిల్లా రీజినల్ మేనేజర్.. బస్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం**

**అందచేసిన విద్యార్థి నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు**



**మునుగోడు, జులై 18 (నినాదం) :** నల్గొండ జిల్లా, మునుగోడు నియోజక వర్గం. మర్రిగూడ మండలం, దామెర భీమనపల్లి గ్రామానికి ఎన్నో ఏళ్లుగా పాఠశాల ల మరియు కళాశాల ల సమయానికి బస్ సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యి విద్యకు దూరమవుతున్నారని విద్యార్థి నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు అన్నారు. ఈ సందర్భంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రం లో రీజినల్ మేనేజర్ మరియు బస్ డిపో మేనేజర్ లను కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయన సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నల్గొండ నుండి లెంకలపల్లి, కమ్మగూడ, దామెర భీమనపల్లి, మరియు వట్టిపల్లి గ్రామాల మీదుగా వందలాధి మంది విద్యార్థులు మర్రిగూడ మండల కేంద్రానికి మరియు మాల్ పట్టణానికి విద్యానభ్యసించుటకు వెళ్తున్నారని, కాని ఈ గ్రామాలకు బస్ సౌకర్యం లేకపోవడం బాధాకరమని, ఆయన అన్నారు. విద్యార్థులు వివిద వాహనాలలో ప్రయాణించి ప్రమాదాలకు గురి అయిన సందర్భాలు చాలా ఉన్నాయని గుర్తు చేశారు. తక్షణమే విద్యార్థులు మరియు ప్రయాణికుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, నల్గొండ నుండి దామెర భీమనపల్లి గ్రామానికి ఉదయం 8:30 చేరుకునే విధంగా అదేవిదంగా తిరిగి సాయంత్రం మండల కేంద్రం నుండి 4:30 కు బస్ ను నడపాలని ఆయన విన్నవించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ స్పందించి 10 రోజుల లో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యను పరిష్కరించక పోయిన యెడల విద్యార్థులతో మరియు గ్రామ ప్రజలతో, భారీ ఎత్తున ఉద్యమిస్తామని సిలివేరు విష్ణు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, మునుగాల నాగిరెడ్డి, గ్రామ ప్రజలు, విష్ణు యువ సైన్యం సభ్యులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర నిందితుడు భూష్మి శ్రీకాంత్ ముఠా గుట్టురట్టు

**40 చోరీ కేసుల ఛేదన -- రూ.53 లక్షల విలువైన**

**బంగారం, వెండి, లక్ష 50 వేల నగదు స్వాధీనం**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ ప్రతినిధి జులై 18 (నినాదం ):** రెండు తెలుగు రాష్ట్రాల్లో తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్‌గా మారిన మోస్ట్ వాంటెడ్ అంతర్‌రాష్ట్ర నేరస్థుడు భూష్మి శ్రీకాంత్ అలియాస్ అమ్మిరాజు ఏర్పాటు చేసిన చోరీ ముఠాలోని ఆరుగురు సభ్యులను అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. శనివారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అరెస్టైన నిందితుల నుంచి సుమారు రూ. 53 లక్షల విలువైన 260 గ్రాముల బంగారు ఆభరణాలు, 5 కిలోల వెండి ఆభరణాలు, రూ. 1.50 లక్షల నగదు, రెండు టీవీలు, రెండు సౌండ్ బార్లు, ఐదు ద్విచక్ర వాహనాలు, ఏడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం. జితేందర్ రెడ్డి, డి. చంద్రశేఖర్ రెడ్డి, మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్, మిర్యాలగూడ టౌన్--2 ఎస్సై ఆంజనేయులు, మాడ్గులపల్లి ఎస్సై సురేశ్ యాదవ్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టాయి. సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారంతో పిడుగురాళ్ల, అంజనీపురం, మండేపూడి ప్రాంతాల్లో ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. యువకులను నేరాల వైపు మళ్లించిన శ్రీకాంత్ విచారణలో భూష్మి శ్రీకాంత్ వైన్ షాపుల వద్ద పరిచయమైన యువకులను మద్యం, డబ్బుతో ఆకర్షించి, వారి వ్యక్తిగత సమస్యలను ఆసరాగా చేసుకుని నమ్మకం కల్పించి, అనంతరం చోరీల వైపు ప్రలోభపెట్టినట్లు తేలింది. తాళాలు పగులగొట్టడం, ఇళ్ల ఎంపిక, సీసీటీవీలను తప్పించుకోవడం, దొంగిలించిన బంగారం, వెండిని విక్రయించే విధానాలపై కూడా వారికి శిక్షణ ఇచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. 40 కేసుల్లో ప్రమేయం ఈ ముఠా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని మిర్యాలగూడ, నల్గొండ, వాడపల్లి, తిప్పర్తి, చండూర్, కనగల్, డిండి, నరసారావు పేట, బాపట్ల, పిడుగురాళ్ల, విజయవాడ తదితర ప్రాంతాల్లో మొత్తం 40 ఆస్తి నేరాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. 12 నేరస్థలాల్లో లభించిన వేలిముద్రలు నిందితుల వేలిముద్రలతో సరిపోలగా, సీసీటీవీ దృశ్యాలు కూడా కీలక ఆధారాలుగా నిలిచాయని పోలీసులు తెలిపారు. ఎంత తెలివిగా నేరాలకు పాల్పడినా చట్టం నుంచి తప్పించుకోలేరని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతమైన దర్యాప్తు, ప్రజల సహకారంతో ప్రతి నేరస్థుడిని చట్టం ముందు నిలబెడతామని ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. యువత తప్పుడు ప్రలోభాలకు లోనై నేరాల వైపు వెళ్లకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన పోలీసు అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించి నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రకటించారు.

# నల్లగొండ మర్రిగూడ బైపాస్ ఫ్లైఓవర్ ప్రారంభించాలని ధర్నా





- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సహా నాయకుల అరెస్ట్

**నల్లగొండ ప్రతినిధి జూలై 18 (నినాదం ):** నల్లగొండ జిల్లా మర్రిగూడ బైపాస్ వద్ద నిర్మాణం పూర్తయిన ఫ్లైఓవర్‌ను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ శనివారం చర్లపల్లి వద్ద నిర్వహించిన మెరుపు ధర్నాలో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సహా పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల మధ్య డీఎస్పీ ఆధ్వర్యంలో వారిని అదుపులోకి తీసుకుని, పలు పోలీస్ స్టేషన్లకు తరలించిన అనంతరం దేవరకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, శాంతియుతంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేస్తున్న తమను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆరోపించారు. నిర్మాణం పూర్తయిన ఫ్లైఓవర్‌ను రాజకీయ కారణాలతోనే ప్రారంభించడం లేదని, దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇటీవల జరిగిన ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. పానగల్ బైపాస్, మర్రిగూడ బైపాస్ ప్రాంతాల్లో ఫ్లైఓవర్ల నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేశామని, అయినప్పటికీ ప్రారంభోత్సవం ఆలస్యం కావడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులు వెంటనే ఫ్లైఓవర్‌ను ప్రారంభించి ప్రమాదాలను నివారించాలని ఆయన డిమాండ్ చేశారు. అరెస్టైన వారిలో నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, కార్పొరేటర్లు దొడ్డి రమేష్, దీప్లా నాయక్, గోపగోని స్వాతి రాజశేఖర్, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, పెండం ధనుంజయ్, మెండు చంద్రశేఖర్ రెడ్డి, అనిల్ నాయక్, చెనగోని నాగరాజు తదితరులు ఉన్నారు.

# బాసర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభం

**2,500 ఎకరాలకు సాగునీరు..**
**రైతులకు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**





**నిర్మల్ ప్రతినిధి, బాసర: జూలై 18 (నినాదం):** బాసర మండలంలోని స్వల్ప వర్షాలతో సాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న రైతులకు బాసర లిఫ్ట్ ఇరిగేషన్‌ను ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా బాసర పరిసర ప్రాంతాల్లో 2,500 ఎకరాలకు పైగా సాగుభూమికి నీరందుతుందని తెలిపారు. దీంతో రైతులు పంటల సాగును సకాలంలో చేపట్టే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

**బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ నిర్మాణ పనుల పరిశీలన:** బాసరలో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**బాసర పాఠశాలలో అదనపు తరగతి గదుల తనిఖీ:** బాసర మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్యే, అదనపు తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

# వరికి బదులు ఆరుతడి పంటలే మేలు

**వ్యవసాయ అధికారి రామకృష్ణ**



**కాగజ్ నగర్ జూలై: 18. (నినాదం) :** ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు వరికి బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేయాలని వ్యవసాయ అధికారి రామకృష్ణ పిలుపునిచ్చారు శనివారం నాగంపేట్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గజ్జి లింగయ్య ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ వారు రైతులతో ఒక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులు సంప్రదాయ వరి సాగును తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు. ఎలినీనో ప్రభావం కారణంగా రాబోయే రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను ఇచ్చే జొన్న, కంది, సజ్జలు, రాగులు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు వర్షాభావ పరిస్థితులను తట్టుకుని నిలబడే పంటల ద్వారానే రైతులకు ఆర్థిక భద్రత లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ గజ్జి లింగయ్య మాట్లాడుతూ, వ్యవసాయ అధికారులు సూచించిన సలహాలను పాటించి, రైతులందరూ ఆరుతడి పంటల వైపు అడుగులు వేయాలని కోరారు వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వరి సాగును తగ్గించేలా వ్యవసాయ శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దుర్గా భవాని, ఉప సర్పంచ్ పోషమల్లు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో.. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు





**ధర్మారం జులై 18 (నినాదం) :** పరిసరాల పరిరక్షణ పై ధర్మారంలో లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వ్యాసర చన పోటీలు నిర్వహించారు అనంతరం పోటీలో పాల్గొన్న మెరిట్ వచ్చిన విద్యార్థులకు బహుమతి ప్రధానం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతపండు నరసింగం ఆధ్వ ర్యంలో బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి చెట్లు నాటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మైక్రో క్యాబి నెట్ సభ్యులు ఎల్లారెడ్డి కామణి శ్రీనివాస్ జోన్ చైర్మన్ తలమకి రవీందర్ శెట్టి క్లబ్ కార్యదర్శి కట్ట రమేష్ కోశాధికారి కడారి కుమార్ ఎండి ముజాహిద్ మరియు హెచ్ఎం మల్లారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వరుణుడి కరుణ కోసం గ్రామదేవతలకు జలాభిషేకం

**బిందెలతో తరలివచ్చిన మహిళల ప్రత్యేక ప్రార్థనలు**



**సుల్తానాబాద్, జూలై 18 (నినాదం):** వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని కోరుతూ సుల్తానాబాద్‌లో శనివారం మహిళలు గ్రామదేవతలకు జలాభిషేకం నిర్వహిం చారు. బిందెలతో నీటిని తీసుకొచ్చిన మహిళలు పోచమ్మ, రేణుక ఎల్లమ్మ ఆలయాలకు చేరుకుని భక్తిశ్రద్ధలతో జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చే స్తూ వరుణుడు కరుణించి విస్తారంగా వర్షాలు కు రిపించాలని, పంటలు సమృద్ధిగా పండాలని ప్రా ర్థించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత మాట్లాడుతూ, వ ర్షాకాలం ప్రారంభమై దాదాపు రెండు నెలలు గడిచినా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతుల సం క్షేమం కోసం గ్రామదేవతలను వేడుకుంటూ ఈ కార్యక్ర మాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని భక్తిపూర్వకంగా ప్రార్థనలు చేశారు.

# విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి..

**ఇండియన్ పబ్లిక్ స్కూల్ లో మాక్ పోలింగ్**
**ఐపీఎస్ అధినేతలు మాటేటి కృష్ణప్రియ, సంజీవ్ కుమార్**

**సుల్తానాబాద్, జూలై 18 (నినాదం):** విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఓటు హ క్కుపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో సు ల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్ ఎన్నికలను నిజమైన ఎన్నికల తరహాలో నిర్వ హించారు. నామినేషన్లు, పరిశీలన, గుర్తుల కేటా యింపు, రహస్య ఓటింగ్, ఓట్ల లెక్కింపు వరకు ఎన్నికల సంఘం విధానాన్ని అను సరిస్తూ ప్రక్రియ చేపట్టారు. 18 నామినేషన్లలో ఇద్దరు ఉపసంహ రించుకోగా, ముగ్గురు తిరస్కరణకు గురై తుది పో టీలో 13 మంది అభ్యర్థులు నిలిచారు. విద్యార్థు లుఉత్సాహంగా ఓటుహక్కునువినియోగించారు. చిన్న వయస్సునుంచే ప్రజా స్వామ్య వ్యవస్థపై అ వగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్య క్ర మాలు దోహదపడతాయని పాఠశాల చైర్మన్ మా టేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ తెలిపా రు. ఉపాధ్యాయులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వ హించారు.





# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన ఎంపీ**



**మంచిర్యాల,జూలై 18 (నినాదం) :** ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని, ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరఫున మంజూరు చేసిన స్కూల్ బ్యాగులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి. చంద్రయ్య లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న 150 మంది విద్యార్థులకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరఫున స్కూల్ బ్యాగులను అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో 110 మంది విద్యార్థులకు అందించడం జరిగిందని, మిగిలిన వారికి పంపిణీ చేస్తామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు క్రింద కూర్చోకుండా విద్యార్థులకు సరిపడా బెంచీలు అందించేందుకు ట్రస్ట్ తరఫున చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరఫున నీటి సౌకర్యం కల్పించేందుకు బోర్ వెల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఎంచుకున్న రంగంలో రాణించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు.

# ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలి

**మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత: కలెక్టర్ భవేశ్ మిశ్రా.**





**నిర్మల్ ప్రతినిధి, జూలై 18 (నినాదం):** ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ నర్సాపూర్ (జి), భైంసా మండలాల్లో పర్యటించారు. నర్సాపూర్ (జి) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, కల్పిస్తున్న వసతులు, విద్యా బోధన, మొత్తం విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సంఖ్య, నేటి హాజరు, తదితర విషయాలను ఆరా తీశారు. రిజిస్టర్లను తనిఖీ చేశారు. రిజిస్టర్లన్నింటిని పకడ్బందీగా నమోదు చేయాలని చెప్పారు. ప్రతి రోజు విద్యార్థులు, ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా చూడాలన్నారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాల ప్రాంగణ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సామూహిక మరుగుదొడ్ల సముదాయాన్ని పరిశీలించారు. మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత భైంసా మండలంలోని గడ్డెన్న వాగు ప్రాజెక్టును కలెక్టర్ పరిశీలించారు. ప్రాజెక్టు వివరాలు, ప్రస్తుతం నిల్వ ఉన్న నీరు, తదితర వివరాలను అధికారులను అడిగారు. త్రాగు నీటి సరఫరా కు సంబంధించి అంశాలను సమీక్షించారు. భవిష్యత్ ప్రణాళికల ప్రకారం నీటి నిర్వహణ ఉండాలని తెలిపారు. అనంతరం భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయంలో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమాల్లో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఈఓ భోజన్న, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఆర్డబ్ల్యుఎస్, నీటిపారుదల శాఖల ఈఈలు సందీప్, అనిల్ తహసిల్దార్ లు శ్రీకాంత్, శశి భూషణ్, ఎంపీడీఓ పుష్పలత, ఎంపివో తిరుపతి రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# నూతన పీహెచ్‌సీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**చింతలమనేపల్లిలో 1.43కోట్లతో నూతన భవనం**
**రవీంద్రనగర్-2లో గ్రామపంచాయతీ భవన ప్రారంభం**



**చింతలమానేపల్లి, జూలై 18(నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండల కేంద్రంలో రూ. 1.43 కోట్ల అంచనా వ్యయంతో 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నిర్మించనున్న నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) భవనానికి శనివారం సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విటల్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. చింతలమానుపల్లి మండలం చుట్టు ప్రక్కన ఉన్న అన్ని గ్రామాలకు అందుబాటులో ఉంటుంది కావున ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి అందరికీ అన్నివేళలా సౌకర్యం ఉంటుంది, చుట్టు ప్రక్కన ఉన్న గ్రామాల ప్రజలు ఈ వైద్య సేవలు ఉపయోగించుకోవాలి ఈ సీజన్ లో వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు, రాబోయే రోజులలో చింతలమానిపల్లి మండలాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు, ఇప్పటికే చింతలమానపెల్లి లోని చుట్టు గ్రామాలకు డబుల్ రోడ్డు మంజూరు చేసామని అన్నారు, అదేవిధంగా చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లోని విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్మీడియట్ కళాశాలను కూడా మండల కేంద్రంలో ప్రారంభిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో ఇది రెండో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా అందుబాటులోకి రానుండటంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని తెలిపారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, పెండింగ్‌లో ఉన్న పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం రవీంద్రనగర్--2 గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ భవనం గ్రామ ప్రజలకు పరిపాలనా సేవలు మరింత సౌకర్యవంతంగా అందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఎమ్మార్వో ప్రకాష్, డిప్యూటీ తహసీల్దార్, పంచాయతీ కార్యదర్శి ఇస్తారి, సర్పంచులు మేకల పోషక్క, మాలాకర్ స్వప్న, సునీత, మేకల శంకర్, బాలు నాయక్, నాయకులుజిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, ఎల్ములే మల్లయ్య, సుశీల్ మండల్, పరేష్‌రాయ్, హర్షిత్, శంకర్ మండల్, శుభాంశు మండల్, కుమ్మరి శ్రీధర్, అశోక్ రెడ్డి, దుబ్బుల నానయ్య, దుబ్బుల వెంకన్న, కొంపరి బాలాజీ, పురుషోత్తం చారీ పూజారి కిష్టయ్య, చాప్లే సత్యనారాయణ, గోలేటి శంకర్, జగదీష్ తివారి, తుకారాం, చౌదరి నానయ్య, దుర్గం సుధాకర్, డొకె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్



**నిర్మల్ ప్రతినిధి, జూలై 18 (నినాదం):** నిర్మల్ జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గాజులపేట్, బుధవార్పేట్, బంగల్పేట్, పెంచికల్పేట్, గుల్జార్ మార్కెట్, బాగులవాడ, భాగ్యనగర్ కాలనీ సోన్ మండలం లోని గంజాల్, సోన్, కూచన్ పల్లి, నిర్మల్ రూరల్ మండలం లోని నీలాయిపేట్, వెంగ్వాపేట, సారంగాపూర్ మండలం లోని బోరిగాం, సారంగాపూర్, స్వర్ణ గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్వోలు), కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లతో సమావేశమయ్యారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. ఓటరు నమోదు సమయంలో ఎదురవుతున్న సమస్యలను బీఎల్వోలు, బీఎల్ఏలను అడిగి తెలుసుకున్నారు, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే దిశగా కాంగ్రెస్ పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. అర్హులైన వారంతా ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. నూటికి నూరు శాతం ఓటరు నమోదు చేసిన గ్రామాలలో బిఎల్ ఏ, బిఎల్ఓ లను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ గఫార్ చక్రవర్తి, సారంగాపూర్ ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హాది, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, మాజీ ఎంపీపీ రమేశ్ రెడ్డి, సాదా ఇమామ్, కౌన్సిలర్ లు పెండెం శ్రీనివాస్, నాందేడపు చిన్ను, జాకీర్, ఇమ్రాన్ ఉల్లా, ఎస్పీ రాజు, లక్ష్మణ్ హరీష్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గాజుల రవికుమార్, సోన్ మండల అధ్యక్షులు మొయినుద్దీన్, మధుకర్ రెడ్డి, వేణుగోపాల్, విలాస్, భూమా రెడ్డి ముత్యం రెడ్డి, జి శ్రీనివాస్ గౌడ్, భుజంగ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# విజ్జన్న ఆశీస్సులతో రైతు సేవే లక్ష్యం

**ఎమ్మెల్యేకు కనుకుల సొసైటీ చైర్మన్ చిలుక సతీష్‌బాబు కృతజ్ఞతలు**





**సుల్తానాబాద్, జూలై 18 (నినాదం):** సుల్తానాబాద్ మండలం కనుకుల సింగిల్ విండో చైర్మన్‌గా తనను నియమించిన సందర్భంగా చిలుకసతీష్‌బాబు పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు (విజ్జన్న)ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి అవకా శం కల్పించిన ఎమ్మెల్యే విజ్జన్నకు ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేస్తూ, రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తాన ని చిలుక సతీష్‌బాబు పేర్కొన్నారు. రైతులకు మె రుగైన సేవలుఅందించడంతో పాటుసహకార సం ఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చే స్తానని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే విజయ రమ ణారావు నూతన చైర్మన్‌కు అభినందనలు తెలియజేస్తూ, రైతుల విశ్వాసాన్ని నిలబెట్టేలా పారద ర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలని సూ చించారు. రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన ల క్ష్యమని, అందుకు సహకార సంఘాలు కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నా యకులు, సహకార సంఘ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిక్షల శాతం పెంపే లక్ష్యం..

**కోర్టు డ్యూటీ అధికారులకు సీపీ అంబర్ కిషోర్ ఝా కీలక దిశానిర్దేశం**
**కేసుల నిర్వహణలో వేగం.. సాక్షుల హాజరులో ప్రత్యేక శ్రద్ధ.. ప్రతిభ కనబర్చిన అధికారులకు ప్రోత్సాహకాలు**



**గోదావరిఖని, జులై 18 (నినాదం):** రామగుండం పోలీస్ కమిషన రేట్ పరిధిలో కోర్టు డ్యూటీ, కోర్టు లైజనింగ్ అధికారుల పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం సీపీ కార్యాలయంలో సమీక్ష సమా వేశం నిర్వహించారు. కోర్టు విధుల నిర్వహణ, కేసుల పురోగతి, శిక్షల శాతం పెంపు, సాక్షుల సమన్వయం, సాంకేతిక సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమీక్ష సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. కోర్టుకు సంబంధించిన ప్రతి ప్రక్రియను నిర్దేశిత గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. విధుల నిర్వహణలో ఎదురయ్యే పరిపాలనా, సాంకేతిక సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి శాఖ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. సమన్లు, నాన్-బెయిలబుల్ వారెంట్లు (ఎన్‌బీడబ్ల్యూలు), ఇతర కోర్టు వారెంట్ల అమలులో ఎలాంటి జాప్యం ఉండకూడదని ఆదేశించారు. ప్రతి కేసులో సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరుపరిచే బాధ్యతను అధికా రులు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సాక్షులకు కోర్టు విచారణపై ముందస్తు అవగాహన కల్పించి, వారు ధైర్యంగా, స్పష్టంగా వాంగ్మూలం ఇచ్చేలా అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. దర్యాప్తు అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే కేసుల్లో శిక్షల శాతం పెరుగుతుందని సీపీ పేర్కొన్నారు. నాణ్యమైన దర్యాప్తు, సమయపాలన, సమర్థవంతమైన కోర్టు నిర్వహణ ద్వారా నేరస్తులకు శిక్షలు పడేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహ రించాలని సూచించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన కోర్టు డ్యూటీ అధికారులను ప్రతి నెల గుర్తించి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. అలాగే బదిలీపై వెళ్లిన తర్వాత వారు దర్యాప్తు చేసిన కేసుల్లో శిక్షలు నమోదైనా, సంబంధిత అధికారుల సిఫారసుతో వారికి కూడా గుర్తింపు, ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో శిక్షల శాతాన్ని పెంచడం, ప్రతి కేసును సకాలంలో పూర్తి చేయడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్న సీపీ అంబర్ కిషోర్ ఝా.. ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన న్యాయ సేవలు అందించేందుకు ప్రతి అధికారి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు కేసుల్లో నిందితులకు శిక్షలు పడడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు డ్యూటీ సిబ్బందిని పోలీస్ కమిషనర్ శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, బాబురావు, ఎస్ఐ వినీతతో పాటు కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ సంక్షేమ పథకాల అమలులో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

**ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**
**గురుకులాలు,కేజీబీవీలు,మోడల్ పాఠశాలల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండరాదు**
**అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్**





**పెద్దపల్లి రూరల్,జూలై-18(నినాదం):** ఎస్సీ,ఎస్టీ వర్గాల సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ లికోయ శ్రీహర్ష,డీసీపీ రాంరెడ్డి,అదనపు కలెక్టర్లు బి. శ్రీరాములు,జె. అరుణ శ్రీ లతో కలిసి జిల్లా అధికారులతో ఎస్సీ,ఎస్టీ సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా ఎస్సీ,ఎస్టీ వర్గాలకు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వివరించారు. అలాగే గురుకులాలు, సంక్షేమ,గిరిజన రెసిడెన్షియల్ విద్యాసంస్థలు,కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు,మోడల్ పాఠశాలల నిర్వహణ,మౌలిక వసతులు,విద్యా ప్రమాణాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రితో మాట్లాడి ఎస్సీ,ఎస్టీ బాధితుల పరిహారానికి సంబంధించిన 50 శాతం నిధులను విడుదల చేయించినట్లు తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్,ఓవర్సీస్ విద్యా పథకం,ఎస్సీ,ఎస్టీ బాధితుల పరిహారం, గురుకుల విద్యా సంస్థలకు సంబంధించిన పెండింగ్ నిధులు ఎంత ఉన్నాయో పూర్తి వివరాలను వెంటనే కమిషన్‌కు సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరులో ముఖ్యమంత్రితో సమావేశం నిర్వహించనున్నందున, పెండింగ్‌లో ఉన్న అన్ని నిధుల విడుదల అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి,మిగిలిన నిధులన్నింటినీ విడుదల చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలోని గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీలు),మోడల్ పాఠశాలల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా లేకుండా పూర్తి విద్యార్థి సామర్థ్యంతో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల భర్తీలో ఎస్సీ,ఎస్టీలకు అమలులో ఉన్న రిజర్వేషన్లను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఉపాధి కల్పనలో ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లను తప్పనిసరిగా అమలు చేయాలని,ఉపాధి కల్పన కార్యాలయం,వారధి సొసైటీ ద్వారా ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేసే అన్ని ఉద్యోగాల్లో ఎస్సీ,ఎస్టీలకు అమలులో ఉన్న రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రిజర్వేషన్ విధానాన్ని పారదర్శకంగా అమలు చేసి,అర్హులైన ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు న్యాయం జరిగేలా అన్ని శాఖలు చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ అధికారులను ఆదేశించారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి,నిబంధనల ప్రకారం సత్వర విచారణ నిర్వహించి ఛార్జిషీట్ దాఖలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నిజమైన బాధితులకు చట్టబద్ధంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి,సంక్షేమ పథకాల అమలులో జాప్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలో ఎస్సీ,ఎస్టీ వర్గాల సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కమిషన్ సూచించిన మేరకు పెండింగ్ నిధులకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి నిర్ణీత సమయంలో కమిషన్‌కు సమర్పిస్తామని తెలిపారు. విద్య,ఉపాధి,సంక్షేమం,జీవనోపాధి, గురుకుల విద్యాసంస్థల బలోపేతం, ఎస్సీ,ఎస్టీ వర్గాల సమగ్ర అభివృద్ధికి జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు,కుస్రం నీలాదేవి,రాంబాబు నాయక్,కొంకటి లక్ష్మీనారాయణ,జిల్లా శంకర్, రేణికుంట ప్రవీణ్,ఆర్డీవోలు, బి. గంగయ్య, సురేష్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రవీందర్,ఏసిపి రమేష్ ,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాడీబిల్డర్ నుంచి భారత ప్రభుత్వ అశోక సత్కారం వరకు...

# కిరణ్ డెంబ్లా విజయగాథ

సెలబ్రిటీ ఫిట్‌నెస్ ట్రైనర్, ప్రముఖ డీజే, వ్యాపారవేత్త... బ్లడ్ క్లాట్‌ను జయించి అశోక సత్కారం అందుకున్న కిరణ్ డెంబ్లా జీవిత విశేషాలు, విజయ రహస్యాలు, మహిళలకు ఆమె సందేశం

– నినాదం బ్యూరో చీఫ్‌తో ప్రత్యేక ఇంటర్వ్యూలో

## మరణంతో పోరాడి... లక్షల మందికి ఆరోగ్య దీపంగా వెలుగుతున్న కిరణ్ డెంబ్లా

- ఫిట్‌నెస్ నా జీవితం... సేవే నా లక్ష్యం— కిరణ్ డెంబ్లా
- భారత ప్రభుత్వ అశోక సత్కారం అందుకోవడం జీవితంలో ఎంతో ప్రత్యేకం..
- ఈ గుర్తింపు నాకు వినయంతో పాటు, మరింత సేవా స్ఫూర్తి అందించనుంది

- సాధారణ గృహిణి నుంచి అసాధారణ మహిళగా... దేశానికి స్ఫూర్తిగా ఎదిగిన పేరు కిరణ్ డెంబ్లా
- "ఫిట్‌నెస్‌తో జీవితాన్ని గెలిచిన మహిళ... కిరణ్ డెంబ్లా ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూ"

సెలబ్రిటీ ఫిట్‌నెస్ ట్రైనర్, ప్రముఖ మహిళా డీజే, గాయని, బాడీబిల్డర్‌గా కిరణ్ డెంబ్లా దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు పొందారు. 37 ఏళ్ల వయసులో ఫిట్‌నెస్ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆమె, క్రమశిక్షణ, పట్టుదలతో వేలాది మందికి స్ఫూర్తిగా నిలిచారు. అనుష్క శెట్టి, తమన్నా భాటియా, తాప్సీ పన్ను, రామ్ చరణ్ తదితర సినీ ప్రముఖులకు ఫిట్‌నెస్ శిక్షణ అందించారు. మహిళల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పిస్తూ, ఫిట్‌నెస్‌ను జీవితంలో భాగంగా మార్చుకోవాలని ప్రోత్సహిస్తున్నారు. ఫిట్‌నెస్‌తో పాటు దేశంలోని ప్రముఖ మహిళా డీజేలలో ఒకరిగా కూడా కిరణ్ డెంబ్లా ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. పలు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై డీజేగా తన ప్రతిభను చాటుకున్నారు. మహిళా సాధికారత, ఆరోగ్యం, ఫిట్‌నెస్ రంగాల్లో ఆమె అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వంచే జులై 19న అశోక సత్కారం అందుకోనున్నారు. ఈ గౌరవం ఆమె సేవలకు మరో మైలురాయిగా నిలవనుంది.



**నినాదం: రక్తం గడ్డకట్టే సమస్య (బ్లడ్ క్లాట్)తో పోరాటం మీ జీవితాన్ని ఎలా మార్చింది?**

కిరణ్: ఆ సమస్య నా జీవితాన్ని దాదాపు తీసుకుపోయేదే. అప్పుడే జీవితం శాశ్వతం కాదని తెలుసుకున్నాను. అప్పటి నుంచి పరిపూర్ణత కోసం కాకుండా ఆరోగ్యం, ప్రశాంతత, కృతజ్ఞతతో జీవించడం ప్రారంభించాను. "రేపటి నుంచి" అని వాయిదా వేయకుండా ఈ రోజే పూర్తిగా జీవిస్తున్నాను. నా కథ ద్వారా అందరికీ చెప్పాలనుకునేది ఒక్కటే – ఆరోగ్యమే నిజమైన సంపద.

**నినాదం : ఫిట్‌నెస్ ట్రైనర్ నుంచి డీజే, ఆపై వ్యాపారవేత్తగా ఎలా మారారు?**

కిరణ్: ఫిట్‌నెస్ నా జీవితాన్ని కాపాడింది. కానీ మనుషులకు ఆరోగ్యంతో పాటు ఆనందం, ఉత్సాహం కూడా అవసరమని గ్రహించాను. అందుకే డీజేయింగ్ నేర్చుకున్నాను. మరింత మందికి ఉపయోగపడే కార్యక్రమాలు, ఉత్పత్తులు అందించాలనే ఉద్దేశంతో వ్యాపారంలోకి వచ్చాను. శరీరాన్ని తీర్చిదిద్దడం, సంగీతంతో ఉత్సాహపరచడం, బ్రాండ్లను నిర్మించడం – నా లక్ష్యం మాత్రం ఒక్కటే, ప్రజలు మరింత ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలి.

**నినాదం : నేటి యువత ఆరోగ్యం విషయంలో చేసే పెద్ద తప్పు ఏమిటి?**

కిరణ్: త్వరగా ఫలితాలు రావాలనే ఆత్రుత. క్రాష్ డైట్లు, 30 రోజుల ఛాలెంజ్‌లు, సోషల్ మీడియాలో కనిపించే ట్రెండ్స్‌ను అంధంగా అనుసరించడం. ఆరోగ్యం ఒక జీవితకాల ప్రయాణం. క్రమశిక్షణ, మంచి నిద్ర, మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యం.

**నినాదం: మహిళలు వ్యక్తిగత, వృత్తిపరమైన విజయాల్లో ఎదుర్కొనే ప్రధాన సవాళ్లు ఏమిటి?**

కిరణ్: సమయం, అపరాధ భావన, తమను తాము నిరూపించుకోవాల్సిన పరిస్థితి. కుటుంబం, ఉద్యోగం అన్నీ సమతుల్యం చేయాల్సి వస్తుంది. భద్రతా సమస్యలు, సరైన మద్దతు లేకపోవడం కూడా అడ్డంకులు. మహిళలు తమపై నమ్మకం పెంచుకోవాలి. సమాజం కూడా వారిని ప్రోత్సహించాలి.

**నినాదం: సోషల్ మీడియా ఫిట్‌నెస్ ట్రెండ్స్ యువతపై మంచి ప్రభావమా? చెడు ప్రభావమా?**

కిరణ్: రెండూ ఉన్నాయి. మంచి విషయం ఏమిటంటే ఎక్కువ మంది ఫిట్‌నెస్ వైపు వస్తున్నారు. కానీ తప్పుడు సమాచారం, అవాస్తవ శరీర ప్రమాణాలు, పోలికలు పెరిగాయి. సోషల్ మీడియాను ప్రేరణ కోసం ఉపయోగించాలి, పోల్చుకోవడానికి కాదు.

**నినాదం: మహిళా డీజేగా ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి?**

కిరణ్: మొదట్లో నన్ను సీరియస్‌గా తీసుకోలేదు. ఈ రంగం పురుషుల ఆధిపత్యంలో ఉంది. కానీ నిరంతరం నేర్చుకుంటూ, కష్టపడి పనిచేస్తూ నా ప్రతిభతోనే అందరి గౌరవాన్ని సంపాదించాను.

**నినాదం: తెలంగాణలో గత పదేళ్లలో ఫిట్‌నెస్ అవగాహన ఎలా మారింది?**

కిరణ్: చాలా మారింది. ఒకప్పుడు జిమ్ అంటే బాడీ బిల్డింగ్ అనుకునేవారు. ఇప్పుడు ఫిట్‌నెస్ అంటే ఆరోగ్యం, దీర్ఘాయుష్షు, మానసిక ప్రశాంతత అని అర్థం చేసుకుంటున్నారు. మహిళలు, కుటుంబాలు కూడా ఫిట్‌నెస్‌ను జీవితంలో భాగం చేసుకుంటున్నారు.

**నినాదం: విజయాన్ని సాధించాలనుకునే మహిళలకు మీ సలహా?**

కిరణ్: ముందుగా మీపై మీరు నమ్మకం పెట్టుకోండి. అనుమతి కోసం ఎదురు చూడకండి. భయం ఉన్నా మొదలుపెట్టండి. విజయాన్ని వెంబడించే క్రమంలో ఆరోగ్యాన్ని మాత్రం ఎప్పుడూ నిర్లక్ష్యం చేయొద్దు.

**నినాదం:మీ జీవితంలో అత్యంత కష్టమైన దశ ఏది? దాన్ని ఎలా అధిగమించారు?**

కిరణ్: బ్లడ్ క్లాట్‌తో పోరాటమే అత్యంత కష్టమైన దశ. మళ్లీ నడవగలనో లేదో తెలియని పరిస్థితి. నా కుటుంబం, నా లక్ష్యమే నాకు బలం ఇచ్చాయి. బతికి బయటపడితే లక్ష మంది కాదు, పది లక్షల మందిని ఆరోగ్యవంతులుగా చేయాలని నిర్ణయించుకున్నాను.

**నినాదం: యువతలో పెరుగుతున్న ఒత్తిడి, మానసిక ఆరోగ్య సమస్యలపై మీ అభిప్రాయం?**

కిరణ్: ఇది తీవ్రమైన సమస్య. సోషల్ మీడియా , కెరీర్ ఒత్తిడి యువతను ప్రభావితం చేస్తున్నాయి. మానసిక ఆరోగ్యం గురించి బహిరంగంగా మాట్లాడాలి. అవసరమైతే థెరపీ తీసుకోవడంలో తప్పు లేదు.

**నినాదం: ఫిట్‌నెస్, సంగీతం, వ్యాపారం – వీటిలో మీకు ఎక్కువ సంతృప్తి ఏది ఇస్తుంది?**

కిరణ్: ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం. ఫిట్‌నెస్ నాకు లక్ష్యాన్ని ఇచ్చింది. సంగీతం స్వేచ్ఛను ఇచ్చింది. వ్యాపారం మరింత మందికి చేరుకునే అవకాశం ఇచ్చింది. "మీ వల్ల నా జీవితం మారింది" అని ఎవరైనా చెప్పడం కంటే గొప్ప ఆనందం లేదు.

**నినాదం: మీ జీవితంలో నేర్చుకున్న గొప్ప పాఠం ఏమిటి?**

కిరణ్: ఏదీ శాశ్వతం కాదు. బాధైనా, విజయమైనా, అపజయమైనా. కాబట్టి విజయంలో వినయంగా, కష్టాల్లో ధైర్యంగా ఉండాలి. ముఖ్యంగా ఆరోగ్యంతో ఎప్పుడూ రాజీ పడకూడదు.

**నినాదం: మహిళల ఆరోగ్యం, సాధికారత కోసం ప్రభుత్వం, సమాజం**






**నినాదం : ఫిట్‌నెస్ అంటే కేవలం శారీరక ఆరోగ్యమేనా?**

**కిరణ్: కాదు. శారీరక, మానసిక ఆరోగ్యం రెండూ విడదీయరానివి. వ్యాయామం నాకు మానసిక బలాన్ని ఇచ్చింది. అది ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ఒత్తిడిని ఎదుర్కొనే శక్తిని పెంచుతుంది.**

**ఇంకా ఏం చేయాలి?**

కిరణ్: నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తేవాలి. మహిళలు వ్యాయామం చేసేందుకు సురక్షితమైన ప్రదేశాలు ఉండాలి. పాఠశాలల్లో పోషకాహారం, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి. పారిశ్రామికవేత్తలుగా ఎదిగే మహిళలకు మరింత ఆర్థిక సహాయం అందించాలి.

**నినాదం: రాబోయే రోజుల్లో కిరణ్ డెంబ్లా నుంచి ఎలాంటి కొత్త కార్యక్రమాలు ఆశించవచ్చు?**

కిరణ్: భారతీయ మహిళలు, ఉద్యోగినుల కోసం వాస్తవిక ఫిట్‌నెస్ ప్రోగ్రామ్‌లు తీసుకొస్తాను. కొత్త డీజే టూర్లు, సంగీత సహకారాలు ఉంటాయి. భారతదేశంలో తయారయ్యే వెల్‌నెస్ ఉత్పత్తులపై కూడా దృష్టి పెడతాను. నా లక్ష్యం మాత్రం ప్రజలు మరింత ఆరోగ్యంగా, సంతోషంగా, ఉత్సాహంగా జీవించాలి.

**నినాదం: ప్రభుత్వం నుంచి అశోక గౌరవ పురస్కారం అందుకోవడం ఎలా అనిపిస్తోంది?**

కిరణ్: ఇది నాకు ఎంతో భావోద్వేగమైన, వినయపూర్వకమైన క్షణం. ఒకప్పుడు నా ప్రాణాల కోసం చేసిన పోరాటం, ఈరోజు ప్రభుత్వ గుర్తింపుగా మారడం నిజంగా కలలా అనిపిస్తోంది. 'అశోక అనే పేరు ధైర్యానికి, నాయకత్వానికి ప్రతీక. ఆ పేరుతో కూడిన ఈ గౌరవం అందుకోవడం నాకు గర్వకారణం. ఇది కేవలం నా విజయమే కాదు... పడిపోయినా మళ్లీ లేచి నిలబడిన ప్రతి మహిళ విజయం. ఈ గౌరవం ఇకపై మరింత కష్టపడి సమాజానికి సేవ చేయాలనే బాధ్యతను నాకు గుర్తు చేస్తోంది.

ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంటే జీవితాన్ని కాపాడుకోవడమేనని తన జీవితంతో నిరూపించిన కిరణ్ డెంబ్లా... ఇకపై కూడా లక్షల మందిని ఆరోగ్యవంతమైన జీవనశైలి వైపు నడిపించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ఆమె పోరాటం, ఆమె విజయం, ఆమె సేవ... నిజంగా ఎందరికో స్ఫూర్తి. జీవితంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా పట్టుదల, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చని కిరణ్ డెంబ్లా నిరూపించారు. ఫిట్‌నెస్ ట్రైనర్‌గా మొదలైన ఆమె ప్రయాణం నేడు అశోక పురస్కారం అందుకునే వరకు చేరడం ఎందరికో ఆదర్శం . ఆమె కథ కేవలం విజయగాథ కాదు... ప్రతి మహిళలో దాగి ఉన్న శక్తికి నిదర్శనం.

**పడిపోయినా మళ్లీ లేచి నిలబడితే అసాధ్యం అనేది ఏదీ ఉండదని నిరూపించిన జీవితగాథ**





## ర్యాపిడ్ ఫైర్ – కిరణ్ డెంబ్లా

నినాదం : ఫిట్‌నెస్ లేదా మ్యూజిక్?
కిరణ్ : రెండూ.
నినాదం : జిమ్ లేదా డీజే కన్సోల్?
కిరణ్ : రెండూ.
నినాదం : ఉదయం వర్క్ అవుట్ లేదా లేట్ నైట్ పార్టీ?
కిరణ్ : ఉదయం వర్క్ అవుట్.
నినాదం : మీకు ఇష్టమైన ఆహారం?
కిరణ్ : సింధీ వంటకాలు.
నినాదం : మీ ఫేవరెట్ చాట్ మీల్?
కిరణ్ : దాల్-చావల్, ఆలూ గోబీ కూర.
నినాదం : మీకు అతిపెద్ద స్ఫూర్తి ఎవరు?
కిరణ్ : నేనే.
నినాదం : మీ ఆరోగ్య పోరాటం మీకు నేర్పిన అతిపెద్ద పాఠం ఏమిటి?
కిరణ్ : ఆరోగ్యమే అసలైన సంపద అని తెలుసుకున్నాను.
నినాదం : డీజేగా స్టేజ్‌పై ఉండటం ఇష్టమా? లేక జిమ్‌లో ట్రైనింగ్ ఇవ్వడమా
కిరణ్ : డీజేగా స్టేజ్‌పై ఉండటం.
నినాదం : ఒత్తిడిగా అనిపించినప్పుడు మీరు ముందుగా ఏం చేస్తారు?
కిరణ్ : ధ్యానం చేస్తాను.
నినాదం : మీకు అత్యంత ఇష్టమైన వర్క్ అవుట్ ఏది?
కిరణ్ : షోల్డర్ వర్క్ అవుట్.
నినాదం : మీ జీవితాన్ని పూర్తిగా మార్చిన ఒక నిర్ణయం?
కిరణ్ : వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడం.
నినాదం : మీ ఆల్‌టైమ్ ఫేవరెట్ పాట?
కిరణ్ : ఏక్ దూజే కేలియే సినిమాలోని సోలహ్ బరస్ కీ.
నినాదం : మీకు ఇష్టమైన ట్రావెల్ డెస్టినేషన్?
కిరణ్ : యూరప్, ఆస్ట్రేలియా.
నినాదం : వారం రోజుల పాటు సోషల్ మీడియాకు దూరంగా ఉండగలరా?
కిరణ్ : 100 శాతం.
నినాదం : ఒక రోజు పూర్తిగా ఖాళీగా దొరికితే ఎలా గడుపుతారు?
కిరణ్ : నా పిల్లలతో మొత్తం రోజు గడుపుతాను.
నినాదం : అవార్డు గెలవడం లేదా ఒకరి జీవితాన్ని మార్చడం... ఏది మీకు ఎక్కువ సంతోషాన్ని ఇస్తుంది?
కిరణ్ : ఒకరి జీవితాన్ని మార్చడం.
నినాదం: మీలో ఒక అలవాటు మార్చుకునే అవకాశం వస్తే ఏది మార్చుకుంటారు?
కిరణ్ : ఇంకా ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటాను.
నినాదం : ఇంకా నెరవేర్చుకోవాలనుకునే కల ఏదైనా ఉందా?
కిరణ్ : లేదు... నాకు కావాల్సినవన్నీ ఉన్నాయి.
నినాదం : మీ జీవితాన్ని ఒకే ఒక్క పదంలో చెప్పాలంటే?
కిరణ్ : స్ఫూర్తి.
నినాదం : కిరణ్ డెంబ్లాను ఒకే ఒక్క పదంలో నిర్వచించాలంటే?
కిరణ్ : నేను చేయగలను... చేసి తీరుతాను!" (ఐ కాన్ అండ్ ఐ విల్)



ఇంటర్వ్యూ
గుంపుల ఇందిరా ప్రియదర్శిని, బ్యూరోచీఫ్, నినాదం

Printed, Published & Owned by B. Srinivas, Printed at RAHNUMA-E-DECCAN PRESS, H.No.12-2-837/A/3, Asifnagar, Hyderabad., Telangana-500028
Published at 6-3-439, Kisannagar, Karimnagar-505001(TS) Editor: B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787